RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 21.01.2024 | సంపుటి : 10 సంచిక : 191 | పేజీలు : 12 వెల: రూ. 4/- | Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

36 నెలల్లో పర్యాటకప్రాంతంగా మూసీతీరం

సమూలంగా ప్రక్షాళన చేస్తాం

లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ బ్రిటీష్ ఎంపీలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- థేమ్స్ తరహాలో మూసీని తీర్చిదిద్దుతాం
- అభివృద్ధిలో ప్రపంచదేశాలతో పోటీపడతాం.. పొరుగురాష్ట్రాలతో కాదు
- పార్లమెంటు ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌ను వంద మీటర్లలోతులో బొందపెడతాం
- ప్రజాపాలను చూసి ఓర్వలేకపోతున్నారు
- భారాసపై మండిపడ్డ సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): రానున్న మూడు సంవత్సరాల్లో మూసీ నదిని సమూలంగా ప్రక్షాళన చేస్తామని, లండన్‌లోని థేమ్స్ తరహాలో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి భారతీయ మూలాలున్న బ్రిటిష్ పార్లమెంట్ మెంబర్లను కలుసుకున్నారు. చారిత్రాత్మకమైన వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'భారత్, బ్రిటన్ మధ్య బలమైన బంధాలలో ఒకటైన ప్రజాస్వామ్యం. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచడమే అత్యవసరం...'అన్నారు. వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ ను యునెస్కో 1016 సంవత్సరంలోనే ప్రపంచ మిగతా 2లో..

జమిలితో మోతే..

ప్రతి 15ఏళ్లకు రూ.10వేల కోట్ల ఖర్చు • ఈసీ అంచనా

దిల్లీ(జనంసాక్షి): లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు కేంద్రం కసరత్తు ముమ్మరం చేసిన విషయం తెలిసిందే. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం అభిప్రాయం తెలియజేసింది. జమిలి ఎన్నికలకు వెళ్తే.. ప్రతి 15 ఏళ్లకోసారి కొత్త ఈవీఎం లు కొనుగోలు చేయాల్సి వస్తుందని, అందుకు రూ.10వేల కోట్ల చొప్పున ఖర్చు అవుతుందని అంచనా వేసింది. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు కేంద్ర న్యాయ శాఖ.. ఎన్నికల సంఘానికి ప్రశ్నావళిని పంపింది. దానికి ఈసీ ఇటీవల సమాధానం తెలియజేసింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. ఎలక్ట్రా నిక్ ఓటింగ్ యంత్రాలు గరిష్ఠంగా 15ఏళ్లు పనిచేస్తాయి. జమిలి ఎన్నికలను నిర్వహిస్తే.. ఒక సెట్ యంత్రాలను వాటి జీవితకాలంలో మూడు సార్లు ఉపయోగించాల్సి ఉంటుంది. ఒకవేళ జమిలి ఎన్నికలకు వెళ్తే.. ప్రతి పోలింగ్ కేంద్రానికి రెండు సెట్ల ఈవీఎంలు కావాలి. ఒకటి లోక్‌సభ స్థానానికి, మరొకటి అసెంబ్లీ నియోజకవర్గానికి అవసరం. గత అనుభవాలను పరిశీలిస్తే.. సమస్యాత్మక యంత్రాల స్థానంలో కొత్తవాటిని భర్తీ చేసేందుకు కొన్ని కంట్రోల్ యూనిట్లు (సీయూ), బ్యాలెట్ యూనిట్లు (బీయూ), వీవీప్యాట్ మెషిన్లను అదనంగా రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. కనీసం ఒక ఈవీఎంకు మిగతా 2లో..

రాముడిపేరుతో సైబర్ నేరగాళ్ల పైసల వసూల్

అయోధ్య దర్శనం పేరిట ఫేక్ మెసేజ్‌లు.. అప్రమత్తమైన పోలీసులు

న్యూఢిల్లీ(జనంసాక్షి): రీఛార్జులు, కంపెనీ స్పెషల్ ఆఫర్లు అంటూ అమాయక ప్రజలకు వల వేసే సైబర్ నేరగాళ్లు ఇప్పుడు మరో కొత్త అవతారం ఎత్తారు. అయోధ్యలో విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం వేళ కొత్త మోసాలకు తెరతీస్తున్నారు. అయోధ్య దర్శనం, ప్రసాదం, ఫొటోలు అంటూ నకిలీ మిగతా 2లో..

నకిలీ పాస్‌పోర్టుల తయారీ ముఠా అరెస్టు

హైదరాబాద్(జనంసాక్షి): నకిలీ పాస్‌పోర్టులు తయారు చేస్తున్న 12 మంది సభ్యుల ముఠాను తెలంగాణ సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 15 సెల్‌ఫోన్లు, 5 ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, జగిత్యాల, కోరుట్లలో సోదాలు నిర్వహించారు. మిగతా 2లో..

పశ్చిమాసియాలో రాజుకున్న వేడి

ఇజ్రాయెల్ భీకర దాడిలో నలుగురు ఇరాన్ సైనిక సలహాదారులు మృతి

డమాస్కస్(జనంసాక్షి): ఇజ్రాయెల్- హమాస్‌ల పోరు వేళ.. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం మరింత వేడెక్కుతోంది. తాజాగా సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఓ భవనంపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్ కు చెందిన నలుగురు సలహాదారులు మృతి చెందారు. టెహ్రాన్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. దీని వెనుక టెల్‌అవీవ్ హస్తం ఉందని ఆరోపించింది. మృతుల వివరాలు వెల్లడించలేదు. సిరియాలో కుద్స్ ఫోర్స్ ఉన్నతాధికారి జనరల్ సాదేగ్ ఒమిద్జాదే, అతడి డిప్యూటీ హాజ్ గోలమ్‌లు చనిపోయినవారిలో ఉన్నట్లు మిగతా 2లో..

టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపు

రూ.1.12 కోట్ల వరకు బీమా వర్తింపు..

యూబీఐతో టీఎస్ఆర్టీసీ ఒప్పందం

ప్రాజెక్టులు అప్పగిస్తామని

ఎక్కడా చెప్పలేదు

మరోసారి స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్(జనంసాక్షి): కేఆర్ఎంబీ బోర్డుకి ప్రాజెక్టులు ఇస్తామని తామెక్కడా చెప్పలేదని మరోమారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల విషయంతో తప్పు చేసినట్లు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు. పదేళ్లలో కృష్ణా మిగతా 2లో..

ప్రజాభీష్టం మేరకే పాలన సాగుతోంది

- పౌరసరఫరాల శాఖను నిర్వీర్యం చేశారు
- నంది అవార్డుల ప్రదానంపై క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటాం
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రింగ్‌రోడ్డు
- ఎఫ్‌డిసి పరిధిలో ఉన్న భూములను సంరక్షణ చేయండి
- రోడ్లు భవనాల శాఖకు నిధులు
- వార్షిక బడ్జెట్ సన్నాహక సమావేశాల్లో డిప్యూటి సిఎం భట్టి,మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): పదేళ్ల భారాస పాలనలో పౌర సరఫరాల శాఖను నిర్వీర్యం చేశారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. అప్పులు, వడ్డీలతో ప్రజలపై భారం మోపారని ఆక్షేపించారు. వార్షిక బడ్జెట్ కసరత్తులో భాగంగా పౌర సరఫరాల శాఖ ప్రతిపాదనలపై ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. రైతుల నుంచి ప్రతి ధాన్యం గింజ కొనేలా పౌరసరఫరాల శాఖకు నిధులు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. ప్రజాభిప్రాయాలకు అణుగుణంగానే అభివృద్ధి సాగుతుందని స్పష్టం చేశారు. కృష్ణా నదిపై నిర్మించిన ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలన్న ప్రతిపాదనలేవీ తాము చేయలేదని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఏపీ సీఎం జగన్‌తో అంటకాగి, కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న చరిత్ర కేసీఆర్‌దేనని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుల పేరుతో రాష్ట్ర ఖజానాను భారాస లూటీ చేసిందని విమర్శించారు. ధనిక రాష్ట్రాన్ని భారాస చేతిలో పెడితే అప్పులపాలు చేశారని, అందుకే ప్రజలు ఆ పార్టీకి వీఆర్ఎస్ ఇచ్చారన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తే కఠినంగా శిక్షిస్తామన్నారు. గతంలో ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్, జగన్ మిగతా 2లో..

ఝార్ఖండ్ సీఎం ఇంటికి ఈడీ అధికారులు

రాంచీ(జనంసాక్షి): ఝార్ఖండ్ ముఖ్యమంత్రి, జేఎంఎం నేత హేమంత్ సోరెన్ మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. భూ కుంభకోణం కేసులో సీఎంను ప్రశ్నించేందుకు ఈడీ అధికారులు శనివారం ఆయన నివాసానికి వెళ్లారు. కాగా ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో ఈడీ అధికారులపై దాడి నేపథ్యంలో వీరు మిగతా 10లో..

ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి

రాష్ట్రంలో కరెంట్ బిల్లులు ఎవరూ కట్టవద్దు • సోనియా ఇంటికి బిల్లులు పంపండి: కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): బీఆర్ఎస్‌ను వందమీటర్ల లోపల బొంద పెడ్తానన్న సీఎం రేవంత్ రెడ్డిపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. తెలంగాణ తెచ్చినందుకా.. తెలంగాణను అభివృద్ధి చేసినందుకా లేక మిమ్మల్ని, మీ దొంగ హామీలను ప్రశ్నిస్తున్నందుకా అని నిలదీశారు. వందమీటర్ల లోపల బీఆర్ఎస్‌ను బొంద పెట్టే సంగతి తర్వాత చూసుకుందాం కానీ, వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీల సంగతేంటి రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల సన్నాహక సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. రేవంత్ రెడ్డి లాంటి అహంకార నాయకులను టీఆర్ఎస్ పార్టీ తన ప్రస్థానంలో చాలామందిని చూసిందని వెల్లడించారు. మఖలో పుట్టి పుబ్బలో పోయే పార్టీ అని మీలాంటోళ్లు చాలామంది నీలిగిన్రు. అయినా రెండున్నర దశాబ్దాల పాటు నిలబడి, నీలాంటి వాళ్లను మట్టికరిపించిందన్నారు. 'పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీలు కలిసిపోతాయన్నారు. రేవంత్.. కాంగ్రెస్ పార్టీలో ఏక్ నాథ్ షిండేగా మారుతాడు. రేవంత్ రక్తం అంత బీజేపీదే. ఇక్కడ చోటా మోదీగా రేవంత్ రెడ్డి మారిండు. గతంలో అదానీ గురించి అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ఈరోజు అదానీ కోసం వెంటపడుతున్నాడు. స్విట్జర్లాండ్‌లో రేవంత్ రెడ్డి అదానీతో అలైబలై చేసుకున్నాడు. మిగతా 2లో..

మయన్మార్ సరిహద్దు వద్ద కంచె వేస్తాం

కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటన

దిల్లీ(జనంసాక్షి): మయన్మార్‌లోకల్లోల పరిస్థితులు నెలకొనడంతో ఆ దేశ సైనికులు పలువురు మిజోరం సరిహద్దుల ద్వారా భారత్‌లోకి ప్రవేశించడం కలవరం సృష్టిస్తుంది. దీనిపై కేంద్రం స్పందించింది. దీన్ని అరికట్టేందుకు సరిహద్దు వద్ద కంచె వేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఇప్పటివరకు ఇరుదేశాల మిగతా 10లో..

25న జాతీయ ఓటరు దినోత్సవం

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో ఈనెల 25 వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం జరపడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులను, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారులను, జిల్లాల ఎన్నికల అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవాలకు -ఓటింగ్‌కు మించినదేదీ లేదు, నేను తప్పక ఓటేస్తాను అనే అంశాన్ని ఎంపిక చేశారు. కూకట్‌పల్లి జెన్‌టియు ఆడిటోరియంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈకార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరైతారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమాల్లో విద్యాసంస్థలు మొదలైనవాటిని మిగతా 10లో..

ఘోర రోడ్డు ప్రమాదాలు

గద్వాల, హైదరాబాద్‌లో ఘటనల్లో ఆరుగురు మృతి 2లో

36 నెలలో పర్యాటకప్రాంతంగా మూసీతీరం

వారసత్వ ప్రదేశంగా గుర్తిం చింది. ఈ చారిత్రక భవనంలో జరిగిన సమావే శంలో లేబర్ ఎంపీ వీరేంద్ర శర్మతో పాటు మ రో ఏడుగురు ఎంపీలు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, నేడు ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. హింస, ఉగ్రవాదం, ప్రజల హక్కుల హరణ, ప్రజాస్వామ్యంపై దాడి లాంటి సమస్యలను ప్రపంచం ఎదుర్కొంటోంది. కేవలం ప్రజాస్వామ్యం ద్వారా ప్రజలను శక్తిమంతులను చేయటమే అసలైన పరిష్కారం అని అన్నారు. ఇరు దేశాల మధ్య చారిత్రక సంబంధాలను ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. 'ఒకప్పుడు మీ దేశం మా దేశాన్ని పరిపాలించింది. మా కాంగ్రెస్ పార్టీనే మీకు వ్యతిరేకంగా పోరా డింది. అప్పుడు మహాత్మగాంధీ ఎంచుకున్న స త్యం, అహింస, న్యాయ పోరాటమే మీ దేశా నికైనా మా దేశానికైనా ఇప్పటికీ మార్గదర్శ కాలు...అన్నారు. ఇదే సందర్భంగా తన స్వీయ అనుభవాలను సీఎం పంచుకున్నారు. 'నాది గ్రామీణ ప్రాంతం.నేను సామాన్య రైతు బిడ్డను. కేవలం ప్రజా స్వామ్యం వల్లనే నేను ఈ స్థాయికి చేరుకున్నాను. నేనున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య భావనను నరనరాన జీర్ణించు కున్న పార్టీ. నాకు ఈ అవకాశం వచ్చినట్లే.. దేశంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందే అవకాశం ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేస్తేనే సాధ్యమవుతుందని అన్నారు.

బిఆర్ఎస్‌ను బొందపెట్టి తీరుతాం

వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను మరింతగా బొందపెట్టడం ఖాయమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా నెట్టే ఛాన్స్ లేదని లండన్ పర్యటనలో ఉన్నారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి గట్టి కౌంటర్ ఇచ్చారు. పులి బయటికొస్తుందని ఇటీవల వ్యాఖ్యలు చేసిన కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. పులి బయటికి వస్తే బోనులో వేసి చెట్టుకు వేళాడదీస్తామని రేవంత్ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం లండన్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే శు క్రవారం పలు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఆ తర్వాత అక్కడ ఉన్న తెలంగాణ వ్యక్తులు, కాంగ్రెస్ అభిమానులతో రేవంత్ భేటీ అయ్యారు. ఆ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ చుద్దామన్నా కూడా కనిపించదని వ్యాఖ్యానించారు. అంతేకాదు వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయానికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ గుర్తే ఉండదని రేవంత్ అన్నారు. కేసీఆర్‌ను పులితో పోల్చిన కేటీఆర్ వ్యాఖ్యల నేపథ్యంలో రేవంత్ రెడ్డి లండన్ వేదికగా స్పందించారు. ఒక్క ఎన్నిక విషయంలోనే బీఆర్ఎస్ నేతలు బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నేతలకు మాత్రం ఆహంకారం తగ్గలేదన్నారు. వారి గర్వం, అహంకారం తగ్గించే బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమిపాలైన తర్వాత వారికి భయం పట్టుకుని ఇలా మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు.

ప్రాజెక్టులు అప్పగిస్తామని ఎక్కడా చెప్పలేదు

రివర్ వాటర్ రాష్ట్రానికి ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. తెలంగాణకు గ్రావిటీ ద్వారా రావాల్సిన నీటిని బీఆర్ఎస్ డైవర్ట్ చేసిందన్నారు. కృష్ణా నీటిని ఏపీ తరలించుకుపోతే బీఆర్ఎస్ నోరు మెదపలేదన్నారు. 8 నుంచి 10 టీఎంసీల నీటిని ఏపీ తరలించుకు పోతే ఎందుకు స్పందించలేదన్నారు. కేవలం 2 టీఎంసీల నీటి కోసం ప్రభుత్వం ఇబ్బందులు పడిందన్నారు. ఫ్రీగా వచ్చే నీటిని గత సర్కార్ వినియోగించుకోలేక పోయిందన్నారు మంత్రి ఉత్తమ్. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసి లబ్దిపొందాలని చూస్తోందని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశాకే సీలేరు ప్రాజెక్టు పోయిందన్నారు. గజ్వేల్ కి ప్రధాని మోదీ వస్తే..కేసీఆర్ ఒక్క మాట మాట్లాడలేదన్నారు. సివిల్ సప్లై శాఖను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పుడు సివిల్ సప్లై అప్పులు 3 వేల కోట్లు ఉంటే..ఈ పదేళ్లలో బీఆర్ఎస్ 58 వేల కోట్లకు పైగా అప్పులు చేసిందని చెప్పారు ఉత్తమ్.

ప్రజాభీష్టం మేరకే పాలన సాగుతోంది

మాట్లాడుకున్న విషయాలు ప్రజలకు ఎందుకు చెప్పలేదని ఉత్తమ్ ప్రశ్నించారు.భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ఉండాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు అధికారులకు సూచించారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన 2024-25 వార్షిక బడ్జెట్ సన్నాహక సమావేశం లో వివిధ రోడ్లు, భవనాలు, రైల్వే బ్రిడ్జిలు, సినిమా పరిశ్రమకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల ప్రతిపాదనలపై ఆ శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. ఇష్టం వచ్చినట్టుగా కాకుండా క్రమ పద్ధతిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆమోదయోగ్యంగా ఉండే విధంగా అలైన్‌మెంట్ ఉండాలని సూచించారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భూసేకరణకు బ్జడెట్ లో నిధులు కేటాయించాలని, నల్గొండ, హైదరాబాద్ లో కలెక్టరేట్ల నిర్మాణాలు చేపట్టడం, రాష్ట్రంలో ఆర్వోబీలు, ఆర్ యూబీలు, వీయూబీ బ్రిడ్జ్ ల నిర్మాణానికి రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన నిధులు కేటాయించాలని అధికారులకు ఆదేశించారు. సినిమాటోగ్రఫీ అంశంపై జరిగిన చర్చలో సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కేటాయించిన భూములను కాపాడాలని అధికారులను ఆదేశించారు. సామాజిక బాధ్యతలో భాగంగా డ్రగ్స్ వంటి మహమ్మారి వ్యసనాల వ్యతిరేక ప్రచారంలో సినిమా సెలబ్రిటీలు పాల్గొనే విధంగా ఒప్పించే ప్రయత్నం చేయాలని తెలిపారు. నంది అవార్డు(ఔజీనిటతి ంలిజీసటబ) లపై క్యాబినెట్ లో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సినిమా టికెట్ల కంటే థియేటర్‌లో అమ్మే చిరుతిళ్లకు వందరేట్లు వసూళ్లకు పాల్పడుతున్నారని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. చిత్రపురి కాలనీలో ఎ÷-లాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగినట్టు ఆరోపణలున్నాయని వాటిపై తగిన సమయంలో నిర్ణయం తీసుకుందామని తెలిపారు.

రోడ్లు భవనాల శాఖకు నిధులు కేటాయిస్తాం

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లు 2024-25 వార్షిక బడ్జెట్ సన్నాహక సమావేశంలో వివిధ రోడ్లు, భవనాలు, రైల్వే బ్రిడ్జిలు, సినిమా పరిశ్రమకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల ప్రతిపాదనలపై ఆ శాఖల ఉన్నత అధికారులతో చర్చించారు. గత ప్రభుత్వం కేటాయింపులు పేపర్లలో చూపించి, చెల్లింపులు చేయని కారణంగా చిన్న కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారని. పదిసార్లు టెండర్లు పిలిచినా పనులు చేయడానికి ముందుకు రాని పరిస్థితి ఉందని రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి ఆర్థికమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం రాష్ట్రంలో ఉన్న పెండింగ్ రోడ్డు నిర్మాణాల గురించి మంత్రులు అడిగిన ప్రశ్నలకు అధికారులు పీపీటీ రూపంలో వివరించారు. ముఖ్యంగా రీజినల్ రింగ్ రోడ్డు కు సంబంధించి అలైన్‌మెంట్‌పై చర్చించారు. చలన చిత్ర పరిశ్రమ నటీ నటులకు అందజేసేటు వంటి నంది ఆవార్డ్స్ పై క్యాబినెట్ లో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. చిన్న నిర్మాతల సినిమాలను విడుదల చేయడానికి ఎదురవుతున్న ప్రతిబంధకాలను తొలగించాలన్నారు. ఫిలిం డెవలప్‌మెంట్ పరిధిలో ఫిలింనగర్‌లో ఉన్న భూములు ఆన్యాక్రాంతం కాకుండ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని,ఇక ఆన్ లైన్ టికెటింగ్ కోసం వేసిన కమిటీ నివేదిక వచ్చాక నిర్ణయం తీసుకుందామని ఆయన తెలిపారు. చిత్రపురి కాలనీలో ప్లాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగినట్టు ఆరోపణలున్నాయన్నారు

ఘోర రోడ్డు ప్రమాదాలు

ఆరుగురు మృతి.. పలువురికి గాయాలు

గద్వాల, హైదరాబాద్ పరిధిలో ఘటనలు

గద్వాల/హైదరాబాద్ (జనంసాక్షి)

గద్వాల్ జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించారు. జిల్లాలోని జమ్మిచేడు సమీపంలో వేగంగా దూసుకొచ్చిన ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయణిస్తున్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులను చికిత్స కోసం హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మరణించిన వారిని నరేష్(23), పవన్ కుమార్(28), ఆంజనేయులు (50)లుగా పోలీసులు గుర్తించారు.

హైదరాబాద్‌లో..

పహడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి మామిడిపల్లి ఆదోని ఏదో స్పేస్ 2 వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా ఇద్దరికి తీవ్రంగా గాయాలయ్యాయి. మృతుల్లో ఓ మహిళ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గాయాలైన వారిలో యువకుడు, ఓ మహిళకు ఉన్నారు. గోల్కొండ టోలిచౌకి మైలార్దేవ్‌పల్లి ప్రాంతానికి చెందిన రాజ్ మహమ్మ ద్, మహమ్మద్ అక్బర్, నజియా బేగం, నయమ్ముద్దిన్ , ముస్కాన్ మిరాజ్ స్నేహితులు కలిసి మారుతి బెలూనో కారు (టీఎస్ 23 ఎఫ్ఏ 2843)లో మైలార్‌దేవ్‌పల్లి మీదుగా మామిడిపల్లి ఏరోస్పేస్ 2 వైపు వెళుతున్నారు. అయితే, రాజ్ మహమ్మద్ కారు నడుపుతున్నాడు. కారు స్పీడులో ఉండగా.. అదుపుతప్పి పక్కనే ఉన్న డివైడర్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రాజ్ మహమ్మద్, మహమ్మద్ అక్బర్, నజియా బేగం సంఘటన స్థలంలో మృతి చెందారు. నయముద్దీన్ ముస్కాన్ మిరాజ్‌లకు తీవ్రంగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను మైలార్దేవ్‌పల్లిలోని ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించారు.

నకిలీ పాస్‌పోర్టుల తయారీ ముఠా అరెస్టు

విదేశీయులకు పాస్‌పోర్టులు వచ్చేలా ఈ ముఠా నకిలీ ఆధార్ కార్డు, ఓటరు కార్డు, ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్లు తయారు చేస్తోంది. వాటి ఆధారంగా పాస్‌పోర్టు స్లాట్‌లు బుక్ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వందల మంది విదేశీయులకు నిందితులు పాస్‌పోర్టులు అందించినట్లు సీఐడీ అధికారులు చెబుతున్నారు. ప్రధాన నిందితుడు అబ్దుల్ సత్తార్ ఉస్మాన్ అల్ జవహరితోపాటు మరో 11 మందిని సీఐడీ బృందం అరెస్టు చేసింది.

ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి

అదానీ-రేవంత్ రెడ్డి ఒప్పందాల అసలు లొగుట్టు బయటపెట్టాలి. రాహుల్ గాంధీ ఏమో అదానీ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే.. ఈ రోజు రేవంత్ రెడ్డి అదానీ కోసం అర్రులు చేస్తున్నాడు. డబుల్ ఇంజన్ అంటే అదానీ, ప్రధాని అని వ్యాఖ్యానించిన రేవంత్.. ఇప్పుడు ట్రిపుల్ ఇంజన్‌గా మారిండు. ఈ జనవరి నెల కరెంటు బిల్లులు ప్రజలు ఎవరూ కట్టవద్దు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతి హామీని నెరవేర్చే దాకా బిల్లులు కట్టొద్దు. స్వయంగా ముఖ్యమంత్రి.. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పినట్లుగానే ఉచిత విద్యుత్ కోసం డిమాండ్ చేయాలి. కరెంటు బిల్లులు అడిగితే అధికారులకు ముఖ్యమంత్రి మాటలను చూపించాలి. సోనియా గాంధీ బిల్లు కడుతుందని ముఖ్యమంత్రి ఎన్నికల అప్పుడు చెప్పిండు. కరెంటు బిల్లు ప్రతులను సోనియా గాంధీ ఇంటికి,10 జన్‌పథ్‌కు పంపించాలి. హైదరాబాద్ నగరంలో ఉన్న ప్రతి ఒక్క మీటర్‌కి గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందించాలి. గృహ జ్యోతి కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలి.. ఇందులో కిరాయి ఇండ్లలో ఉండే వాళ్లకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలి. మహాలక్ష్మి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క మహిళకు రూ.2500 వెంటనే ఇవ్వాలి. ఇచ్చిన హామీలను తప్పించుకోవడానికి కాంగ్రెస్ చూస్తే వదిలిపెట్టే పరిస్థితి లేదు. బీజేపీతో బీఆర్ఎస్‌కు ఏరోజు పొత్తు లేదు.. భవిష్యత్తులోనూ ఉండదు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌కు గత ఐదేండ్లలో ఏం చేసిండో చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రపంచంలోనే అతిపెద్ది లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కడితే, కిషన్ రెడ్డి సీతాఫల్ మండి రైల్వే స్టేషన్‌లో లిఫ్ట్‌లను జాతికి అకింతం చేశారు. ఇదే అయన చేసిన అతిపెద్ద పని. బీఆర్ఎస్ కేసీఆర్ ఆధ్వర్యంలో 36 ఫ్లై ఓవర్లు కడితే.. ఉప్పల్, అంబర్‌పేట ఫ్లై ఓవర్లు సంవత్సరాలైనా కట్టలేక చేతులెత్తెశారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీని అడ్డుకున్నది ముమ్మాటికి బీఆర్ఎస్ పార్టీనే. బీఆర్ఎస్ వల్లే బీజేపీ సీనియర్ నాయకులు హైదరాబాద్‌లోని పలు నియోజకవర్గాల్లో పోటీకి వెనుకంజ వేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కేవలం ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమే అని గుర్తుంచుకోవాలి. ఓడినా గెలిచినా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజాపక్షమే. కేవలం 50 రోజుల కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల నుంచి మొదలుకొని అనేకమంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. రైతన్నలకు రైతుబంధు అందడం లేదు. మహిళలకు వాగ్దానం చేసిన రూ.2500 రావడం లేదు. ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నది. కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదు 420 హామీలు అని ప్రజలు గుర్తుంచుకోవాలి. వివిధ డిక్లరేషన్ల పేరుతో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేసేదాకా వెంటాడుతాం' అని కేటీఆర్ అన్నారు.

పశ్చిమాసియాలో రాజుకున్న వేడి

ఓ వార్తాసంస్థ తెలిపింది .ఇరాన్ మద్దతుగల సంస్థల అధికారులు సమావేశమైన సందర్భంలో ఈ దాడి జరిగినట్లు 'సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్' తెలిపింది. ఐదుగురు ఇరానీయన్లు, ఒక సిరియన్ మృతి చెందినట్లు చెప్పింది. ఇరాన్‌వాసుల్లో ముగ్గురు కమాండర్లు ఉన్నారని వెల్లడించింది. మరో నలుగురు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు పేర్కొంది. వెనిజులా, దక్షిణాఫ్రికా రాయబార కార్యాలయాలకు సమీపంలో ఈ దాడి జరిగినట్లు సిరియా స్టేట్ టీవీ తెలిపింది. ఇజ్రాయెల్ క్షిపణులు నాలుగు అంతస్తుల భవనాన్ని మొత్తం ధ్వంసం చేశాయని ఓ అధికారి వెల్లడించారు. నెతన్యాహు ప్రభుత్వం ఈ ఘటనపై ఇంకా స్పందించలేదు.హమాస్‌కు, ఇతర ఉగ్రవాద సంస్థలకు టెహ్రాన్ ఆర్థిక, సైనిక సాయం చేస్తోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే గతేడాది డిసెంబరులో డమాస్కస్ శివారులోని జైనాబియా జిల్లాలో జరిపిన వైమానిక దాడిలో ఇరాన్ సైనిక సలహాదారు, బ్రిగేడియర్ సయ్యద్ రజీ మౌసావీ మృతి చెందారు.

జమిలితో మోతే..

ఒక బీయూ, సీయూ, వీవీప్యాట్ అవసరం.జమిలి ఎన్నికలకు వెళ్తే కనిష్ఠంగా 46,75,100 బ్యాలెట్ యూనిట్లు , 33,63,300 కంట్రోల్ యూనిట్లు, 36,62,600 వీవీప్యాట్ యంత్రాలు కావాలి.2023 ప్రారంభం నాటికి ఈవీఎం ధరను పరిశీలిస్తే.. ఒక్కో బ్యాలెట్ యూనిట్ ధర రూ.7900, కంట్రోల్ యూనిట్ ధర రూ.9,800, వీవీప్యాట్ ధర రూ.16వేలుగా ఉంది. ఈ లెక్కన, జమిలి ఎన్నికలకు వెళ్తే ప్రతి 15ఏళ్లకోసారి కొత్త ఈవీఎంలను కొనాలి. వాటికి రూ.10వేల కోట్ల చొప్పున ఖర్చవుతుంది. ఇక, ఒకేసారి ఎన్నికలను నిర్వహించాలంటే అదనపు పోలింగ్, భద్రతా సిబ్బంది, ఈవీఎంల స్టోరేజీ సదుపాయాలు, మరిన్ని వాహనాలు అవసరమవుతాయని ఈసీ పేర్కొంది. కొత్త యంత్రాల తయారీ, రవాణా, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుంటే 2029 నుంచే జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యమవుతుందని అభిప్రాయపడింది. అంతేగాక, ఇందుకోసం రాజ్యాంగంలోని ఐదు అధికరణాలను సవరించాల్సిన అవసరముందని పేర్కొంది.ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్రం కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఈ కమిటీ సన్నాహాలు ప్రారంభించింది. ఇందుకోసం ఇటీవల ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించింది.

రాముడిపేరుతో సైబర్ నేరగాళ్ల పైసల వసూల్

మెసేజులు పంపిస్తూ బురిడీ కొట్టిస్తున్నారు. ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా భక్తుల నమ్మకాలు, విశ్వాసాలను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. రామ మందిరానికి డొనేషన్ల పేరిట క్యూఆర్ కోడ్‌లు పంపిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలా గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలను పట్టించుకోవద్దని, ధ్రువీకరించుకోకుండా ఎవరికీ సొమ్ములు పంపొద్దని సూచిస్తున్నారు.సైబర్ నేరగాళ్లు 'అయోధ్య ప్రసాదం' అంటూ మరోతరహా మోసాలకూ పాల్పడుతున్నారు. అయోధ్య ప్రసాదం డెలివరీ పేరిట తమకు తోచిన నంబర్లకు సైబర్ నేరగాళ్లు సందేశాలు పంపుతున్నారు. చిరునామా వివరాల పేరిట మోసపూరిత లింకులు క్లిక్ చేయించి ఫోన్లను తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారు. ఫోన్ ఒకసారి వారి చేతిలోకి వెళితే కొన్ని క్షణాల్లోనే నగదు మాయం చేస్తున్నారని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఫోన్ రీఛార్జి పేరిట ఇదే తరహా మోసాలు జరుగుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు.ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు హెచ్చరిస్తున్నారు. కొవిడ్ సమయంలోనూ ఈ విధంగానే జరిగింది

తెలంగాణ ప్రభుత్వము
వనపర్తి జిల్లా రాజపత్రం
అసాధారణం
ప్రాధికారంచే ప్రచురించబడినది

నెం.50/2023 వనపర్తి సోమవారం తేది:29-12-2023

నెం.జి/700/2023 తేది: 29-12-2023

(భూస్వాధీనత, పునరావాసం మరియు పున:స్థాపన చట్టం 2013లో సక్రమ పరిహారం మరియు సారదర్శకత హక్కు)

ఫారం VII

(చట్టం 30/2013 యొక్క సెక్షన్ 19(1) మరియు రూల్స్ 19 యొక్క సబ్ రూల్(1) చూడుము)

తెలంగాణ ప్రభుత్వానికి / మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద 5ఆర్ మైనర్ పసుపుల బ్రాంచ్ కాలువ, మైనర్ డి-3 పసుపుల బ్రాంచ్ కాలువ వరకు భూమి మరియు PJP LMC D-35 నుండి కి.మీ. 0.000 నుండి కి.మీ. 0.134 ఎకరములు 19-00 గుంటలు వనపర్తి జిల్లాలో పాన్‌గల్ మండలంలో గల శాఖాపూర్ గ్రామం, దొండాయిపల్లి గ్రామము మరియు మంగళంపల్లి గ్రామము హెచ్/ఒ పాన్గల్, గోపాలోపేట్ మండలంలో గల మున్నూర్ గ్రామము, వనపర్తి మండలంలో గల అప్పాయిపల్లి గ్రామము మరియు చిన్నంబవి మండలంలో గల పెద్దమరూరు, పెద్దదగడ గ్రామము పరిమితిలో అవసర నిమిత్తం సేకరించనైనది. భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు సారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 19(1) అనుసరించి ఇట్టి రూఢి ప్రకటన జారీ చేయనైనది.

పైన పేర్కొన్న ప్రాజెక్టు కోసం వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలంలో గల శాఖాపూర్, దొండాయిపల్లి మరియు మంగళంపల్లి గ్రామము హెచ్/ఒ పాన్గల్, గోపాల్‌పేట్ మండలంలో గల మున్నూర్ గ్రామము, వనపర్తి మండలంలో గల అప్పాయిపల్లి గ్రామము మరియు చిన్నంబవి మండలంలో గల పెద్దమరూరు, పెద్దదగడ గ్రామములో ఎ.19-00 గుం. భూమిని భూసేకరణ కొరకు ప్రతిపాదించబడినట్లు తెలియజేయబడింది. దీని వివరాల ఈ క్రింది విధంగా ఉన్నాయి:

షెడ్యూల్

క్ర.సం.	సర్వే నెం.	పట్టా వర్గీకరణం	భూ వర్గీకరణం	భూ సేకరణ క్రింద తీసుకోబడిన విస్తీర్ణం	పట్టాదారు పేరు/అనుభవదారు పేరు	సరిహద్దులు ఉ	ద	తూ	ప
1	2	3	4	5	6	7	8	9	10
బి2/97/2022 5ఆర్ మైనర్ పసుపుల బ్రాంచ్ కాలువ శాఖాపూర్ గ్రామము పానగల్ మండలం									
1	93	పట్టా	మెట్ట	0-09	కె.కుర్మయ్య తండ్రి సాయన్న				
2	93	పట్టా	మెట్ట	0-09	కె.రామచంద్రయ్య తండ్రి బాలయ్య				
3	93	పట్టా	మెట్ట	0-09	జయన్న తండ్రి ఎలగోడ్డు బాలయ్య	91/1	87	మైలారం	88
4	93	పట్టా	తరి	0-02	రోడ్				
5	93	పట్టా	తరి	0-05	ఎ.నాగరాజు తండ్రి కృష్ణయ్య				
6	93	పట్టా	మెట్ట	0-05	ఎ.బాలాస్వామి తండ్రి కుర్మయ్య				
7	93	పట్టా	మెట్ట	0-05	ఎ.సుధాకర్ తండ్రి కృష్ణయ్య				
8	93	పట్టా	మెట్ట	0-07 1/2	ఎ.రవికుమార్ తండ్రి ఎ.బుచ్చన్న				
9	93	పట్టా	మెట్ట	0-07 1/2	ఎ.శ్రీకాంత్ తండ్రి బుచ్చన్న				
10	93	పట్టా	మెట్ట	0-15	ఎ.రాములు తండ్రి చిన్న బాలయ్య	91/1	87	మైలారం	88
11	93	పట్టా	మెట్ట	0-19	ముంత ప్రవీణ్‌కుమార్ తండ్రి పార్వతయ్య				
12	93	పట్టా	మెట్ట	0-19	జలకంటి బుడ్డయ్య తండ్రి పెద్ద కిష్టయ్య				
13	173	పట్టా	మెట్ట	0-11	అదెం జంపయ్య తండ్రి రామచంద్రయ్య	176	172	163	174
14	132	పట్టా	మెట్ట	0-00 3/4	ఆకనమోని భీమయ్య తండ్రి బాలయ్య	205	205	205	131
15	132	పట్టా	మెట్ట	0-00 3/4	ఆకనమోని వెంకట్రాముడు తండ్రి అర్జునయ్య	205	205	205	131
16	132	పట్టా	మెట్ట	0-00 1/2	రాములు తండ్రి పెద్ద బాలయ్య	205	205	205	131
17	49	పట్టా	మెట్ట	0-05	యాదయ్య తండ్రి మన్యం లక్ష్మయ్య	93	93	93	50
			మొత్తం	3-10					
సి/147/2007 మైనర్-3 ఆఫ్ డి-3 ఆఫ్ పసుపుల బ్రాంచ్ కెనాల్, దొండాయిపల్లి గ్రామము పాన్‌గల్									
18	119	పట్టా	మెట్ట	0-01	కుమ్మరి ఆంజనేయులు తండ్రి చిన్నయ్య	118	చద	పూర్	126 116
19	116	పట్టా	మెట్ట	0-09	చంద్రయ్య తండ్రి రాములు	115			119 113
20	116	పట్టా	మెట్ట	0-08	బక్కయ్య తండ్రి ఎల్లయ్య				
			మొత్తం	0-18					
బి/173/2022 పసుపుల బ్రాంచ్ కెనాల్, మంగళంపల్లి గ్రామము హెచ్/ఒ పాన్‌గల్									
21	18	పట్టా	మెట్ట	0-13	వడ్డె బాలయ్య తండ్రి నాగయ్య				
22	24	పట్టా	మెట్ట	0-04	ఉత్తయ్య తండ్రి సాయన్న				
23	124	పట్టా	మెట్ట	0-05	పి.బాలమ్మ భర్త మన్న				
24	90	పట్టా	మెట్ట	0-32	హెచ్.బాలాస్వామి తండ్రి నాగన్న				
25	90	పట్టా	మెట్ట	0-32	రాములు తండ్రి నాగన్న				
26	187	పట్టా	మెట్ట	0-15	జి.వెంకటరెడ్డి తండ్రి బారయ్య				
27	177	పట్టా	మెట్ట	0-20	బి.ఆనందం తండ్రి బిచ్చన్న				
28	177	పట్టా	మెట్ట	5-17	ప్రభుత్వ భూమి				
29	176	పట్టా	మెట్ట	3-02	పి.పార్వతమ్మ భర్త కృష్ణయ్య				
30	176	పట్టా	మెట్ట	0-20	గ్ర

సమాజ నిర్మాణంలో జర్నలిజం పాత్ర కీలకం

● కేయూ ప్రొఫెసర్ ప్రిన్సిపల్ సురేష్ లాల్

వరంగల్ ఈస్ట్, జనవరి 20 (జనం సాక్షి) : సమాజ నిర్మాణంలో జర్నలిజం పాత్ర కీలకమని కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్ లాల్ అన్నారు.కాకతీయ యూనివర్సిటీలో జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ కోర్స్ 2023-25 విద్యా సంవత్సరంలో చదువుతున్న ప్రథమ సంవత్సర విద్యా ర్థులకు స్వాగతం సమావేశం సీనియర్ విద్యార్థులు నిర్వహించారు. జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ సభ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా యునివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ సురేష్ లాల్ హాజరయ్యి మాట్లాడుతూ జర్నలిజం మొ దటి సంవత్సరం విద్యార్థులు తమ రెండు సంవత్సరా ల అనంతరం ఉద్యోగ అవకాశాలు బయటకు వెళ్లి జీవితంలో స్థిరపడడంతో పాటు సమాజంలోని అనేక రుగ్మతలు సమస్యలపై దృష్టి సారించి,వాటిని పరిష్క రించేందుకు ప్రభుత్వంకు సలహాలు ఇచ్చే విధంగా ఉం డాలన్నారు. జర్నలిజం విద్యార్థులు తమ విద్యాభ్యా సం అనంతరం సమాజం కార్య క్షేత్రంగా చేసుకొని పనిచేయాలని సూచించారు. జర్నలిజం విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సమాజంలో చోటు చేసుకునే అనేక పరిణామాలను చూసి స్పందించి మీడియాలో రాయడం ద్వారా సమాజం అణగారిన వర్గాలకు బాస టగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. దేశంలో ఉ స్మానియా విశ్వవిద్యాలయం తర్వాత కాకతీయ విశ్వ విద్యాలయం కు ఎంతో ఉద్యమ చరిత్ర తో పాటు సా మాజిక బాధ్యత ఉందని అన్నారు కాకతీయ విశ్వవి ద్యాలయం కు ఉన్నత చదువుల కోసం వచ్చే విద్యార్థు లకు అధ్యాపకులకు ఆత్మీయ బంధం ఏర్పడుతుందని అన్నారు. జర్నలిజం విద్యార్థులల్లో సృజనాత్మకత శక్తి వృత్తి లో ప్రజల పక్షాన నిలిచి పోరాడే ధైర్యం ఉండా లన్నారు. దీనికి తోడు వారి కి వృత్తి పరమైన పరిజ్ఞా నం నూతన సాంకేతిక పరిజ్ఞానం ను అలవర్చు కోవ డంతోపాటు ఇంగ్లీష్ స్కిల్స్ ను మెరుగుపరచుకో వాల ని సూచించారు. శివకేర్ రాసిన యుకేవిన్ లాంటి మరె న్నో మంచి పుస్తకాలు చదవాలని విద్యార్తులకు సూ చించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జర్నలిజం విభాగ అధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ ఐటీ రంగం లో ఉన్న వారికి ఉద్యోగాలు రాకపోయినా జర్నలిజం విద్యార్థులకు ఉద్యోగ అవకా శాలు మెండుగా ఉన్నాయని అన్నారు తమ పూర్వ విద్యార్థుల ప్రింట్ ఎలక్ట్రానిక్, తో పాటు సోషల్ మీడి యా సినిమా నిర్మాణ రంగంలో అడ్వర్టైజ్మెంట్ ప్రజా సంబంధాల శాఖలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగ ఫ్యాక ల్టీ కంచర్ల నరసింహారాములు, దడబోయిన శ్రీకాంత్ యాదవ్ , పి పద్మ, పెరుమల్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ శంకర్, ఈర్ల సురేందర్, మోటే చిరంజీవి, సీనియర్ విద్యార్థులు సురేష్ నాయక్,మానస, శివాజీ, సంతోష్, హరీశ్, మల్లేష్, శివలీల,స్నేహ, కళ్యాణి ప్రథమ సం వత్సర విద్యార్థులు అన్నపూర్ణ, ప్రభాకర్, రాణి మౌనిక , లిల్లీ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ డి-1పట్టాలపై సమగ్ర న్యాయ విచారణ చేపట్టాలి

● నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వరెడ్డి

నిర్మల్ బ్యూరో, జనవరి20 (జనంసాక్షి) : నిర్మల్ నియోజకవర్గంలో ప్రభుత్వ ,అసైన్డ్ భూములను అక్రమంగా డి1పట్టాలు చేసుకొని ప్లాట్లు గా మార్చి కోట్లు గడించిన వారిపై సమగ్ర న్యాయ విచారణ చేపట్టాలని నిర్మల్ శాసన సభ్యులు యేలేటి మహేశ్వరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మామడ, మండలంలోని సాంగ్వి,నిర్మల్ మండలంలోని రత్నాపూర్ కాండ్లి, వెంకటాపూర్, దిలావార్‌పూర్ మండలం లోని లోలం గ్రామాల్లో ప్రభుత్వ, అసైన్డ్ భూములను మాజీమంత్రి అల్లోల సోదరులు, బంధువులు, ప్రస్తుత ఎంపిపి ,బిఆరెస్ నాయకులు అక్రమంగా డి 1పట్టాలు పొంది కోట్లాది రూపాయలను సంపాదించారని ,అక్రమంగా పట్టాలు పొందిన భూములన్నిటిపై న్యాయ విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో పేడోడికి ఇంటి స్థలం ఇద్దామంటే గజం భూమి లేకుండా కబ్జాలు చేశారన్నారు. నాణ్యమైన భూములను కబ్జాలు చేసి కలెక్టర్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి,మెడికల్ కాలేజ్, చెరువులు, గుట్టలపై నిర్మాణం చేశారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించని ఎడల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి అక్రమాలకు గురైన భూములన్నింటిపై కమిటీ వేయించి అక్రమార్కులనుంది విముక్తి కలిగిస్తానని అన్నారు. ఈసమావేశంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, రమేష్,సత్యం చంద్రకాంత్,తక్కల రమణారెడ్డి,భూపాల్రెడ్డి,భూపతి రెడ్డి,జమాల్,కొండాజి శ్రావణ్ ఓడిసెల అర్జున్, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ కళాకారులకు కేటీఆర్ అభినందనలు

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : టీ షర్టుల పైన జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) చేర్యాల్ పెయింటింగ్ ని వేసిన తెలంగాణ కళాకారులు రాకేష్, వినయ్‌లకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఇలాంటి వినూత్నమైన పద్ధతుల వలన సాంప్రదాయ కళలకు మరింత డిమాండ్ వస్తుందని కేటీఆర్ అన్నారు. వీటికి మరింత ఆన్లైన్ మార్కెటింగ్, బ్రాండింగ్ అవసరం ఉన్నదని ఆయన అన్నారు. జియోగ్రాఫికల్ ఇండికేషన్ పొందిన చేర్యాల పెయింటింగ్ వంటి ఉత్పత్తులకు ప్రచారం వలన కళాకారులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. ఈరోజు రాకేష్ వినయ్ లు రూపొందించిన టీ షర్టులను తెలంగాణ భవన్ లో కేటీఆర్ ఆవిష్కరించారు.

మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో అక్రమ షెడ్డు కూల్చివేత

శేరిలింగంపల్లి, జనవరి 20 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధి అయ్యప్ప సొసైటీలో ప్రధాన రహదారిపై అక్రమంగా వెలిసిన ఓ భారీ షెడ్డును శనివారం జిహెచ్ఎంసి అధికారులు కూల్చివేశారు. ఈ మధ్యకాలంలో ఎక్కడపడితే అక్కడ, ఎలా పడితే అలా ప్రధాన రహదారుల వెంట, జనసంచారం లేని ప్రదేశాలలో కొందరు అక్రమార్కులు అక్రమ నిర్మాణాలను చేపట్టి వాటిని వాణిజ్యపరంగా వినియోగించుకోవడం రివాజుగా మారిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో అక్రమ షెడ్డు గూర్చి సమాచారం అందుకున్న చందానగర్ డిప్యూటీ సర్కిల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్(ఏసిపి) రాజ్ కుమార్ నేతృత్వంలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది షెడ్డు వద్దకు చేరుకొని జెసిబి ల సహాయంతో సదరి షెడ్యూల్ కూల్చివేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలకు పాల్పడే వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, తప్పకుండా వారిపై కఠిన చర్యలు తీసుకొని అవసరమైతే చట్టప్రకారం తగిన చర్యలు కూడా తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

22న విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలి

నిర్మల్ బ్యూరో, జనవరి20 (జనంసాక్షి) : ఈనెల22న విద్యాసంస్థలకు,కళాశాలలకు సెలవు ప్రకటించాలని కోరుతూ శనివారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ఠ ,కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని దేశవ్యాప్తంగా అన్నిగ్రామాల్లో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు,నిర్వహిస్తున్న దృష్ట్యా విద్యార్థులు ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనేలా విద్యాసంస్థలకు,కళాశాలలకు సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, కొండాజీ శ్రావణ్,అల్లం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపు

● రూ.1.12 కోట్ల వరకు బీమా వర్తింపు..

● యూబీఐతో టీఎస్ఆర్టీసీ ఒప్పందం

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : తమ ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపుపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యూబీఐ)తో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఒక ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం.. రూ.40 లక్షల నుంచి రూ. ఒక కోటికి ప్రమాద బీమా పెరిగింది. హైదరాబాద్ లోని బస్ భవన్ లో శనివారం ప్రమాద బీమా పెంపుపై టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్, యూబీఐ సీజీఎం అండ్ జోనల్ హెడ్ భాస్కర్ రావులు ఈ మేరకు ఒప్పందం చేసుకున్నారు. రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బందికి ఈ ప్రమాద బీమా వర్తించనుంది. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్(యూఎస్ఎస్ఏ) కింద రూ.కోటి ప్రమాద బీమాను అందించనున్నారు. రూపే కార్డు ద్వారా మరో రూ.12 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే మొత్తంగా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను యూబీఐ సహకారంతో బాధిత కుటుంబాలకు సంస్థ అందించనుంది. ఫిబ్రవరి 1 వ తేది నుంచి ఈ ప్రమాద బీమా అమల్లోకి వస్తుంది. ఈ సందర్భంగా సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ గారు మాట్లాడుతూ.. ఎలాంటి ప్రీమియం చెల్లింపు లేకుండా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను పెంచడం శుభపరిణామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బంది కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రమాద బీమాను పెంచాలని కోరగానే అంగీకరించిన యూబీఐ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రమాద బీమా పెంపు అంశాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారని, ఇది సిబ్బందికి ఎంతో మేలు చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారని చెప్పారు. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ కింద రోడ్డు ప్రమాదాల్లో మరణించిన 12 మంది సిబ్బంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.40 లక్షల చొప్పున అందజేశామని తెలిపారు. గతంలో శాలరీ స్లాబులతో ప్రమాద బీమా ఇచ్చేవారని, ఈ కొత్త ఒప్పందంలో శాలరీ స్లాబులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క సిబ్బందికి రూ.ఒక కోటి ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. రూపే కార్డు ఉంటే మరో రూ.12 లక్షల బీమా అందుతుందని వివరించారు.

సిబ్బంది, ఉద్యోగుల శాలరీ అకౌంట్స్‌ను రెండేళ్ల క్రితం యూబీఐకి టీఎస్ఆర్టీసీ యాజమాన్యం మార్చిందని, ఈ ఖాతా ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఉందని చెప్పారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయే కుటుంబ సభ్యులకు సంస్థ అండగా నిలుస్తోందని, వారు ఆత్మ స్థైర్యం, ధైర్యం కోల్పోకుండా ఉండేందుకు బాధిత కుటుంబానికి ఈ ఉచిత ప్రమాద బీమా ఆసరాగా నిలుస్తుందన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు గుర్తు చేశారు. యూబీఐ ఉచిత ప్రమాద బీమాపై సిబ్బందికి అవగాహన కల్పించాలని, యూఎస్ఎస్ఏ ఖాతాలో ఉందో.. లేదో చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రూపే సెలక్ట్ కార్డును తీసుకుని, దానితో లావాదేవీలు చేసుకోవాలని, అప్పుడే రూ.12 లక్షల ప్రమాద బీమాను పొందగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఈడీలు ఎస్.కృష్ణకాంత్, పీవీ మునిశేఖర్, వినోద్ కుమార్, వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ అడ్వజర్ విజయ పుష్ప, సీపీఎం ఉషాదేవి, యూబీఐ జనరల్ మేనేజర్ కృష్ణన్, డిప్యూటీ జోనల్ హెడ్ లు రవి కుమార్, అర్వింద్ కుమార్, సికింద్రాబాద్ రీజినల్ హెడ్ అరుణ్ కుమార్ తో పాటు టీఎస్ఆర్టీసీ హెచ్ వోడీలు పాల్గొన్నారు.

దేశంలోని మూడు విప్లవ పార్టీల విలీనం

● ఆల్ ఇండియా విప్లవ పార్టీగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆవిర్భావం

● భారత విప్లవోద్యమంలో ఉత్తేజకరమైన మలుపు అంటున్న విప్లవ శ్రేణులు

హైదరాబాద్ జనవరి 20 (జనంసాక్షి) : భారత దేశంలోని 14 రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న మూడు సిపిఐ ఎంఎల్ పార్టీ లు ఒక్కటిగా విలీనం అయ్యాయి. ఈ విలీన పార్టీల్లో తెలంగాణ రాష్ట్రంలోని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా తో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఉన్న పిసిసి - సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ - ఆర్ ఐ ఈ మూడు విప్లవ పార్టీలు విలీనం అయ్యాయి. మూడు పార్టీల విలీన ప్రకటనను దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో ఆయా పార్టీల నాయకులు శనివారం వెల్లడించారు. ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు హైదరాబాద్ లోని తమ పార్టీ కార్యాలయం మార్క్స్ భవన్ లో వెల్లడించారు. దీంతో ఆల్ ఇండియా విప్లవ పార్టీగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆవిర్భవించింది. భారత విప్లవోద్యమంలో ఇది ఒక ఉత్తేజకరమైన మలుపు అని పలువురు విప్లవ శ్రేణులు పేర్కొంటున్నారు. ఇదో మంచి శుభ పరిణామం అని కూడా అంటున్నారు. మూడు విప్లవ పార్టీలు ఒక్కటైన సందర్భాన్ని పురస్కరించుకుని మార్చి నెల 3,4,5 తేదీలలో ఖమ్మంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ, అనంతరం ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పోటు రంగారావు తో పాటు సిపిఐ ఎంఎల్ - ఆర్ ఐ రాష్ట్ర కార్యదర్శి సదానందం, ప్రజాపంథా రాష్ట్ర నాయకులు కేజీ రాంచందర్, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, కె రమ, రాయల చంద్రశేఖర్, వనమాల కృష్ణ, కెచ్చెల రంగారెడ్డి, చంద్ర అరుణ, ఎస్ ఎల్ పద్మ, చిన్న చంద్రన్న, ఎం హన్మేష్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బందికి ప్రత్యేక వైద్య శిబిరం

● ఆరోగ్యమే మహా భాగ్యం... ఎఫ్డీఓ జోగేందర్

ములుగు ప్రతినిధి, జనవరి20 (జనంసాక్షి): లయన్స్ క్లబ్ ములుగు, లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ వివేకానందపురం సంయుక్త ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఆసుపత్రి వారి సహకారంతో ములుగు జిల్లా అటవీ శాఖాధికారి రాహుల్ కిషన్ జాదవ్ అభ్యర్థన మేరకు జిల్లా జిల్లా అటవీ శాఖ సిబ్బందికి ప్రత్యేక వైద్య శిబిరంఆసుపత్రిలో జిల్లా అటవీ శాఖ సిబ్బందికి ప్రత్యేక వైద్య శిబిరం ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ములుగు డివిజన్ అటవీ అధికారి రాహుల్ జాదవ్ మాట్లాడుతూ రాత్రి,పగలు అడవులలో తిరుగుతూ వాటిని సంరక్షించే సిబ్బందికి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవటం చాలా ముఖ్యమని,అందుకే ఎవరికైనా ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే తెలిస్తే జాగ్రత్త పడతారనే ఉద్దేశ్యంతో లయన్స్ క్లబ్ పింగిలి నాగరాజుని సంప్రదించగా ములుగు క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ పూజారి రఘు మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ వెంటనే స్పందించి వైద్య పరీక్ష శిబిరం నిర్వహణకు ముందుకు వచ్చారని,వారికి తమ శాఖ తరఫున ధన్యవాదాలు తెలిపారు. సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో టీ-హబ్ ద్వారా అటవీ సిబ్బందికి వివిధ రక్త పరీక్షలు, బీపీ, షుగర్, కంటి మరియు దంత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆసుపత్రి రక్త నిధికి రక్త దానం చేసిన అటవీ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.శనివారం రోజున వైద్య శిబిరం ద్వారా ములుగు డివిజన్ పరిధిలోని 90మంది అటవీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించగా లయన్స్ క్లబ్ వారు ఉచితంగా మందుల పంపిణీ చేశారు.

రక్త దానం చేసిన అటవీ సిబ్బంది....

రక్త నిధిలో కొరత దృష్ట్యా రక్త దానం చేయమని సూపరింటెండెంట్ అభ్యర్థన మేరకు స్పందించిన డివిజన్ అటవీ అధికారి జోగేందర్ స్వయంగా రక్త దానం చేసి స్ఫూర్తి నింపగా అటవీ సిబ్బంది 13 మంది రక్త దానం తమ సహృదయాన్ని చాటుకున్నారు.కార్యక్రమంలో వివేకానందపురం క్లబ్ డైరెక్టర్ పింగిలి నాగరాజు,ములుగు క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ పూజారి రఘు,సెక్రెటరీ చుంచు రమేష్, కోశాధికారి కొండి సాంబశివ, సానికొమ్ము రవీందర్ రెడ్డి,ఉదయ్,బలరాం రెడ్డి, సుబ్బారెడ్డి, ఆసుపత్రి వైద్యులు ప్రవీణ్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి,సుజిత్ కుమార్,సతీష్,భరత్ మరియు సంబంధిత శాఖల పీజీ వైద్య విద్యార్థులు,పారా మెడికల్ సిబ్బంది మరియు ములుగు డివిజన్ అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు మరో ముందడుగు

● నగరం నడిబొడ్డున అతివలకోసం అధునాతన నైపుణ్య శిక్షణ కేంద్రం

● ఆదివారం ఉదయం ప్రారంభించనున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

● సాలార్‌జంగ్ మ్యూజియంలో ఆధునిక వసతులతో కొత్త బ్లాక్‌ల నిర్మాణం

● ఆదివారం సాయంత్రం ప్రారంభించనున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : మహిళలను 'నారీశక్తి'గా గుర్తించి.. దేశాభివృద్ధిలో వారిని భాగస్వామ్యం చేసేందుకు.. వారికి మహిళలకు సంపూర్ణమైన చేయూతను అందిస్తూ వారి సాధికారతకోసం కృషిచేస్తున్న ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం.. నగర యువతులకు నైపుణ్యాభివృద్ధి అందించే దిశగా మరో అడుగు ముందుకేసింది. ఇందులో భాగంగా, నగరం నడిబొడ్డున నల్లకుంట శివం రోడ్డులో ఉన్న అడ్వాన్స్ ట్రయినింగ్ ఇనిస్టిట్యూట్‌లో మహిళలకు నైపుణ్య శిక్షణనిచ్చి.. మహిళాభివృద్ధి నుంచి మహిళల నేతృత్వంలో అభివృద్ధి జరిగేందుకు బాటలు వేసేలా అత్యాధునిక నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటుచేసింది. ఈ కేంద్రానికి సంబంధించిన భవన నిర్మాణం కూడా పూర్తయింది. కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడిచే ఈ నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం (21-1-24) ఉదయం 11గంటలకు ప్రారంభం కానుంది. ఈ కేంద్రం ద్వారా.. ఐటీఐ పాస్ అయిన వారికి ఇన్‌స్ట్రక్టర్ ట్రైనింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, ఫ్యాషన్ టెక్నాలజీ, కాస్మెటాలజీ, ఆర్కిటెక్చురల్ డ్రాట్స్‌మన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ-స్మార్ట్ అగ్రికల్చర్) వంటి కోర్సులతోపాటుగా.. మార్కెట్లో డిమాండ్ ఉన్న.. ప్రొఫెషనల్ బ్యూటీ థెరపీ, కట్టింగ్, టైలరింగ్, స్టిచింగ్, అటోక్యాడ్, 3 డీ రెవిట్ వంటి కోర్సుల్లో శిక్షణ అందించనున్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మహిళలను సశక్తీకరణ చేసే లక్ష్యంతో.. ద్వారా ప్రపంచ మార్కెట్ ప్రమాణాలకు అనుగుణంగా మన మహిళలను సిద్ధం చేసే ఉద్దేశంతో ఈ కోర్సులను డిజైన్ చేశారు.

ఆధునిక గ్యాలరీలతో.. సాలార్‌జంగ్ మ్యూజియం

చారిత్రక సాలార్‌జంగ్ మ్యూజియాన్ని మరింత ఆధునీకరించే లక్ష్యంతో.. ఈ మ్యూజియంలో కేంద్రప్రభుత్వ నిధులతో కొత్తగా నిర్మించిన రెండు అధునాతన బ్లాక్‌లను కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆదివారం (21-1-24) సాయంత్రం 4 గంటలకు ప్రారంభించనున్నారు.కొత్తగా ఏర్పాటు చేసిన రెండు బ్లాకుల్లో మొదటిది వెస్టర్న్ బ్లాక్ కాగా.. రెండోది సెంట్రల్ బ్లాక్. రెండో అంతస్తులో ఏర్పాటుచేసిన వెస్టర్న్ బ్లాక్‌లో.. ల్యాంప్స్, శాండిలియర్స్, యురోపియన్ బ్రాంజ్, యురోపియన్ మార్బల్ సంబంధిత పెయింటింగ్స్, కళాకృతుల వస్తువుల ప్రదర్శన ఉంటుంది. సెంట్రల్ బ్లాక్‌లో బిద్రివేర్, ఇండియన్ స్టోన్ స్కల్ప్చర్ (భారతీయ రాతి కళాకృతులు) ప్రదర్శన ఉంటుంది.

సూడాన్ సద్దుమనిగేదెప్పుడు?

15 ఏప్రిల్ 2023న ప్రత్యర్థి మిలిటరీలు – సుడానీస్ ఆర్మ్డ్ ఫోర్సెస్, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య యుద్ధం చెలరేగినప్పటి నుండి సూడాన్‌లో ఆరు మిలియన్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. 19 డిసెంబర్ 2023 నాటికి, కనీసం 12,000 మంది మరణించారు మరియు 33,000 మంది గాయపడ్డారు. 29 డిసెంబర్ 2023 నాటికి, 5.8 మిలియన్లకు పైగా అంతర్గతంగా స్థానభ్రంశం చెందారు మరియు 2023 మసలిత్ ఊచకోతలలో భాగంగా డార్ఫర్‌లో చాలా మంది పౌరులు మరణించారు. ఇంకా 1.7 మిలియన్ల మంది పౌరులు దక్షిణ సూడాన్, చాడ్, ఇథియోపియా, ఈజిప్ట్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ మరియు లిబియాలో సరిహద్దుల్లో ఆశ్రయం పొందారు. ఐక్యరాజ్యసమితి వార్తాకథనాల ప్రకారం వారి దుస్థితికి తక్షణ ప్రపంచ దృష్టి మరియు తక్షణ కాల్పుల విరమణ అవసరం. ఆహారం, నీరు, మందులు మరియు ఇంధనం వంటి ప్రాథమిక వస్తువుల కొరత అత్యంత తీవ్రంగా మారిందని ఐక్యరాజ్యసమితి నివేదించింది. ప్రజలు తమ జీవితాలను గౌరవప్రదంగా పునర్నిర్మించుకోవడానికి వీలుగా సూడాన్‌లో కాల్పుల విరమణ తక్షణమే అవసరం. ఇటువంటి విధ్వంసకర సంఘర్షణతో బాధపడుతున్న లక్షలాది మంది ప్రజల బాధలను మనం తిప్పికొట్టకూడదని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐ.ఓ.యం) డైరెక్టర్ జనరల్ తెలిపారు. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ అనేది మైగ్రేషన్ రంగంలో పనిచేస్తున్న ప్రధాన ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ. ఈ సంస్థ అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు శరణార్థులు వలస కార్మికులతో సహా వలసదారుల కోసం కార్యాచరణ సహాయ కార్యక్రమాలను అమలు చేస్తుంది. ఇప్పుడు గతంలో కంటే, ప్రాణాలను రక్షించే మానవతా సహాయాన్ని అందించడం కొనసాగించడానికి రికవరీ మరియు దీర్ఘకాలిక పరిష్కారాల వైపు వెళ్లడానికి మాకు అన్ని రకాల మద్దతు అవసరమని తెలిపారు.

అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు, శరణార్థులు, తిరిగి వచ్చినవారు మరియు మూడవ-దేశ పౌరులతో సహా సంఘర్షణ కారణంగా ప్రభావితమైన 1.2 మిలియన్ల మందికి మద్దతుగా ఐ ఒ యం 2024లో 307 యు.యస్ మిలియన్ల కోసం విజ్ఞప్తిని ప్రారంభించింది. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ ఇప్పటివరకు సుడాన్ మరియు పొరుగు దేశాలలో ఒక మిలియన్ మందికి పైగా వ్యక్తులకు, నగదు సహాయంతో, సురక్షితమైన రవాణాను సులభతరం చేసింది – కీలకమైన ఆరోగ్యం, రక్షణ, నీరు, పారిశుధ్యం మరియు పరిశుభ్రత మద్దతును కూడా అందిస్తుంది. సూడాన్‌ను పర్యవేక్షించడానికి. యు యన్ హైకమిషనర్ నియమించిన మానవ హక్కుల నిపుణుడు నౌయిసర్ హింసను తక్షణమే ముగించాలని మరియు పౌర పాలనకు మారాలని పిలుపునిచ్చారు. సుడానీస్ ఆర్మ్డ్ ఫోర్సెస్ మరియు పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య పోరాటం దేశవ్యాప్తంగా వ్యాపిస్తున్నందున, మానవ హక్కులు మరియు అంతర్జాతీయ మానవతా చట్టాల ఉల్లంఘనలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. హింసను అంతం చేయడానికి మరియు తుపాకుల నిశ్శబ్దం చేయడానికి ఇరుపక్షాల నాయకులు మరింత రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించడం చాలా కీలకం అని సూడానీస్ పౌర సమాజ ప్రతినిధులతో రెగ్యులర్ సమావేశాలలో మానవ బాధల యొక్క భయంకరమైన నివేదికలను తెలియ జేస్తున్నాయని ఇందులో రెండు పక్షాల ఏకపక్ష నిర్బంధ కేసులతో సహా సంఘర్షణకు సంబంధించిన వందలాది అనుమానాస్పదమైన బలవంతపు అదృశ్యాలు జరిగాయని అన్నారాయన. నౌయిసర్ జాతిపరంగా ప్రేరేపించబడిన హింస మరియు ద్వేషపూరిత ప్రసంగాలు, ముఖ్యంగా డార్ఫర్ ప్రాంతంలో, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మరియు అనుబంధ అరబ్ మిలీషియా ఆఫ్రికన్ మసాలిత్ కమ్యూనిటీని లక్ష్యంగా చేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల నిర్బంధానికి సంబంధించిన నివేదికలు మరియు పౌరులను పాపులర్ రెసిస్టెన్స్ గ్రూపులుగా పిలవబడే వాటిలోకి సమీకరించడం కూడా చాలా ఆందోళన కలిగిస్తుంది. మొత్తం మీద 25 మిలియన్లకు పైగా పౌరులకు 14 మిలియన్లకు పైగా పిల్లలతో సహా మానవతా సహాయం మరియు రక్షణ అవసరం. మహిళలు మరియు బాలికలపై లైంగిక హింసకు సంబంధించిన తీవ్ర ఆందోళనకరమైన ఖాతాలు కూడా ఉన్నాయి, వాటిలో ఎక్కువ భాగం ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ సభ్యులు మరియు వారి అనుబంధ మిలీషియాచే నేరారోపణ చేయబడుతున్నాయి. సుడాన్ అత్యంత సారవంతమైన భూమి. ఆహారం అయిపోతోంది మరియు లక్షలాది మంది తీవ్రమైన ఆకలిని ఎదుర్కొంటున్నారు. అయితే అపారమైన అవసరం ఉన్నప్పటికీ కొనసాగుతున్న శత్రుత్వాలు నిరంతర అభద్రత మానవతావాద కార్మికులపై దాడులు మరియు బ్యూరోక్రాటిక్ అడ్డంకుల కారణంగా సహాయం అందించడం చాలా సవాలుగా ఉందని నౌయిసర్ చెప్పారు. సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి కనీసం 45 మంది సహాయక కార్మికులు చంపబడ్డారు లేదా నిర్బంధించబడ్డారు. దాదాపు అందరూ సూడానీస్ జాతీయులు. ఇంధన కొరత మానవతా సిబ్బంది సరఫరాల కదలికను ప్రభావితం చేస్తూనే ఉంది. కోల్డ్ చైన్ స్టోరేజీని నిర్వహించడం, నీటి పంపుల ను అమలు చేయడం వంటి కార్యక లాపాలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తి ని కూడా ప్రభావితం చేస్తుంది. ఇది కొనసాగ కూడదు. పౌరులను రక్షించే ప్రాథమిక బాధ్యత కలిగిన సుడాన్ ప్రభుత్వం, అవసరమైన వారందరికీ తగినంత సహాయం అందేలా మరియు సంఘర్ష ణతో ప్రభావితమైన జనాభాకు మానవ తావాద చర్యలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

జనక మోహన రావు దుంగ
యం.యస్సీ , బి.యడ్
అధ్యాపకుడు,ఆమదాలవలస
8247045230

దేశాన్ని దివాళా తీయించారు!

దేశం ను పీఎం నరేంద్ర మోడీ తన తానాషాహీ పాలన ద్వారా దివాళా తీశారు. అబద్ధాలు, శుష్క వాగ్దానా ల తో మొత్తం మనుషుల్లో కులం, మతం పేరిట విభజనలు చేసి ఓట్ల కోసం ఇప్పుడు రామ మందిరం ను వాడుకుంటున్నారు. ప్రజల మనోభావాలతో ఆటాడుతున్నారు.ప్రతీ ఎన్నికల్లో జనం మనోభావాలను ప్రభావితం చేసే అంశం ను ముందుకు తెచ్చి పబ్బం రాజకీయ గడుపుకునే పరిస్థితి ఉన్నది. ఈ రోజు దేశాన్ని పెట్టుబడి దారుల చేతుల్లో తాకట్టు పెట్టే పరిస్థితి ఉందంటే అతిషయోక్తి కాదు.భారతదేశం లో 2010 సంవత్సరం లో 1,072 మంది కార్పొరేట్ ల మోనో పోలి ఉండగా ప్రస్తుతం కేవలం 5 గురి మోనోపోలి అయిపోయింది. అంబానీ,అదాని తర్వాత,టాటా మరో ఇద్దరు ఈ మోనో పోలి జాబితాలో ఉన్నారు.అయితే అదాని, అంబానిలు మొదటి వన్,టూ లో ఉన్నారు.మొత్తం సంపాదన వీరికే షిఫ్ట్ అవుతున్నది.కొద్ది మంది వ్యాపార ప్లేయర్స్ ఉన్నారు.అంతర్జాతీయంగా కూడ వ్యాపారం లో దేశం నుంచి వీళ్ళే 4,5 స్థానాల్లో ఉన్నారు.

అధికారం,ఎన్నికలు వెనక అధికార,విపక్షాలు బిజీ కాగా,దేశం ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది.80 కోట్ల మందికి 5 కేజీ ల బియ్యం లేదా గోధుమలు ఇవ్వడం తప్ప ప్రభుత్వం ఆకలి సమస్యను శాశ్వతంగా తీర్చే ప్లాన్ ఏది పెట్టుకున్నట్లు కనిపించడం లేదు.ప్రభుత్వ ఖాళీల భర్తీ లేదు.కొత్త ఉద్యోగాలు లేవు.అందుకు ప్రణాళిక లేనే లేదు.అసలు నిరుద్యోగ సమస్యను తీర్చడం కోసం ఆలోచనే లేదు.మంజూరు అయిన పోస్టుల భర్తీ లేదు.మరో రెండు లక్షల కోట్లు ఉచిత రేషన్ కు కేటాయించారు.ఇలా తాత్కాలిక ఏర్పాట్లు ఎంతకాలం? అడిగే వారు లేరు,ప్రశ్నించే వారికీ సమాధానం లేదు.దేశంలో మధ్యతరగతి కుటుంబాల,దారిద్ర్య రేఖ పైన గల వారు,అప్పర్ మిడిల్ క్లాస్,సామాన్యుల పరిస్థితి గందరగోళం గా ఉంది.ప్రస్తుతం 72 శాతం మంది పరేషాన్ లో ఉన్నారు.ఎమర్జెన్సీ ప్లానింగ్ ఎకనామీ లేనేలేదు.80 కోట్ల మంది సర్కార్ మీదనే,వెల్ఫేర్ స్కీం ల మీదనే ఆధార పడి బతికే పరిస్థితికి కేంద్రం పాలన తీసుకుని వచ్చింది.జీవితం గౌరవంగా కొనసాగే పరిస్థితి లేదు.కార్పొరేట్ సెక్టార్ లో 6 లక్షల మందికి పైగా బిలియనైర్ లు ఉన్నారు.డీస్ఇన్వెస్ట్మెంట్ తో కేంద్రం 4 లక్షల కోట్లు సంపాదించింది. ఆర్బిఐ నోట్లు ప్రింట్ చేస్తున్నది.మిడిల్ క్లాస్ లో 6 కోట్ల కుటుంబాలు ఉండగా 1.25 కోట్ల మంది బర్బాద్ అయిపోయారు.2 కోట్ల మంది హయ్యర్ ఎడ్యుకేషన్ పూర్తి చేసి ఉపాధి లేక ఆగం అవుతున్నారు. బ్యాంక్ లలో 50 మంది దాక టాప్ డిఫాల్టర్లు 92,570 కోట్ల రూపాయలు ఋణం తీసుకున్న పరిస్థితి ఉన్నది.370 మంది 3.5 లక్షల కోట్లు ఋణం తీసుకున్నారు. ఋణం తీసుకుని కట్టలేని పరిస్థితుల్లో 8,900 మంది ఉండగా 2024 లోనే వీరి సంఖ్య 22,000 వేలకు పెరిగి ఎన్పిఎ 18 లక్షల కోట్ల రూపాయలకు పెరిగే అంచనా ను ఆర్బిఐ వేస్తున్నది.విదేశీ ఋణం,ఆర్బిఐ సమస్యలు ఉండనే ఉన్నాయి.రేపు మళ్ళీ గతంలో మాదిరి కరోనా సమస్య లాంటివి వస్తే,పాలకుల వద్ద కనీసం ఎదురుకునే ప్లాన్ లేదు.దేశం ఆర్థిక పరిస్థితిని అదుపులో పెట్టే,ఆ భారం మోయడం ప్రస్తుతం అధికారం లో ఉన్న ప్రభుత్వం కు చాలా ఇబ్బంధికరం అయిపోతుంది.20వేల కోట్లు విలువ ఉన్న కంపెనీ లను 2,000 కోట్లకు అమ్ముకున్న పరిస్థితులు మళ్ళీ వస్తాయి.దేశం తప్పుడు ఎకానమీ పాలసీ కారణంగా లక్షల కోట్ల రూపాయలు వరకు కంపెనీలు మునిగిన పరిస్థితి ఉంది.ఇన్ ఫ్లేషన్ పెరిగి అంటే ధరలు పెరిగి పరిస్థితి అద్వాన్నాం అయిపోతుంది.దేశంలో కన్స్యూమర్ మాయం అవుతున్నాడు.సంపాదన లేదు,అందుకు మార్గం లేదు.స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పూర్తిగా దెబ్బ తింటున్నాయి.35 వేలకు పైగా చిన్నా,పెద్ద పరిశ్రమలు మూత పడ్డాయి.లక్షలాది మంది ఉపాధి కోల్పోయారు.ఎకనామీ ని బ్యాలెన్స్ చేయాల్సిన సిస్టం ను రాజకీయ అవసరాలు,మితి మీరిన జోక్యాలు కొలాప్స్ చేసి పడేసాయి.అంతర్జాతీయ మార్కెట్ లో 15 నుంచి 20 కోట్ల మంది వినియోగదారులు కష్టాలు ఎదురుకుంటున్నారు.పారిశ్రామిక ఉత్పత్తి తగ్గింది.దిగుమతులు పెరిగాయి కారణంగా భారతదేశం 8 లక్షల కోట్ల రూపాయల వరకు సంపాదన కోల్పోయింది.జీవితం ను నడిపించే ప్లానింగ్ ప్రభుత్వం వద్ద లేదు.8 నుంచి 9ఏండ్ల లో కార్పొరేట్ల సంపాదన,ఆస్తులు,రాజకీయ నేతల,ఎమ్మెల్యే ల,ఎంపి ల,మంత్రుల,అధికార పార్టీ ల ఆస్తులు భారీగా పెరిగాయి. వారి జీతాలు పెంచుకున్నారు.టూరిజం,హెూటల్స్,సిమెంట్,స్టీల్ ఇలా 8 కోర్ సెక్టర్స్ గ్రోత్ దారుణంగా పడిపోయింది.పబ్లిక్ ఇంటరెస్ట్ లేదు.సామాన్యుడు పూర్తిగా దివాలా తీసాడు.దేశానికీ ఎక్కడ కూడ మంచి రోజులు లేవు.వాస్తవ పరిస్థితులను బుద్ధి జీవులు గమనించాలి.ఓపెన్ గా రావాలి.దేశం సంస్కృతిక,ఆర్థిక పరిస్థితి తో పాటు రాజ్యాంగం ఇచ్చిన జీవించే హక్కు కూడ మాయం అవుతున్న పరిస్థితి ఉంది.ప్రకృతి ఇచ్చిన సంపద కూడ మనకు దక్కడం లేదు.ఆకలి,ఉపాధి లేమికి కారణము తెలిసిన తర్వాత కూడ నోరు తెరవకుంటే,గొంతు ఎత్తకుంటే మనం బతికి ఉండి కూడ చచ్చిన దానికింద లెక్కే! విపక్షాలు,పౌర హక్కుల,పర్యావరణ పరిరక్షణ సంఘాలు,ఆర్థిక,సామాజిక వేత్తలు అందరూ కదలాల్సిన సమయం ఆసన్నం అయింది.ఈ రోజు కాకుంటే మరెన్నటికీ సాధ్యం కాదు!కొత్త సర్కార్ రావడం,పాత సర్కార్ పోవడం ద్వారా పరిష్కారం లభించదు! ముందు జన చైతన్యం,జాగృతం కావాలి! అందుకు నేల మీది నిజాన్ని తెలుసుకోవాలి!తెలుసుకోవడం,అర్థమ్ చేసుకోవడం ముఖ్యం!ఇంకెంత కాలం మనం ఈ మందిర్, మస్జీద్, చర్చ్, హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి అంటూ రాజకీయాలు చేసే వారి స్వార్థపరమైన శక్తులను ఉచ్చులో కొట్టకపోతాం!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

50 ఏండ్ల తర్వాత కలుస్తున్నారు!

మనిషి సంతోషం గా ఉండాలి, అంటే ఏం చేయాలి, అనే ఒకే ఒక లైన్ కోసం ప్రపంచంలో అతి పెద్ద యూనివరిసిటీ గా ఉన్న హార్వార్డ్ యూనివర్సిటీ 75 ఏండ్ల పాటు సర్వే చేసింది. ఆ సర్వే లో తేలింది ఏమిటంటే, మనిషి సంతోషంగా ఉండడానికి బెస్ట్ రిలేషన్ షిప్ ఒక్కటే కారణం గా తేలింది. అందుకే బెస్ట్ రిలేషన్ అవసరం, దానికి రక్త సంబంధీకులే కావాలని ఏమీ లేదు! దోస్తులు కూడ కావచ్చు! మీ స్నేహితులు, హితులు కావచ్చు! అందుకే ఈ పూర్వ విద్యార్థుల మీటింగ్ ఏర్పాటు చేసుకున్నాము. శేష జీవితం అనేది ఏమీ లేదు! బతికి ఉన్నంత కాలం సంతోషం గా ఉండడమే జీవితం!మేమంతా చాలా ఎక్సయిటింగ్ గా ఉన్నాము. మా టెన్త్ బ్యాచ్ అంతా 50 ఏండ్ల తర్వాత కలుస్తున్నాము. ఏదో పది ఇరవై మంది తప్ప మేము ఈ మధ్యకాలం లో కలుసుకోలేదు. ఆ అవకాశం రాలేదు. ఇప్పుడు ఆ అవకాశం ఈ నెల 21 న ఆదివారం వచ్చింది. ఇది ఒక చారిత్రక దృశ్యం కానున్నది. ఇందుకోసము కృషి చేసిన మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు!మా బ్యాచ్ లోని జగన్,డి. నర్సయ్య,రహ్మతుల్లా,హమీద్, రాజన్న,లాంటి పలువురు మిత్రుల చొరవతో కలుస్తున్నాము. మా బెల్లంపల్లి సిఎస్ఐ స్కూల్ ఆవరణ లోనే అందరం కలుస్తున్నాము. గెట్ టుగెదర్ ఏర్పాటు చేసుకున్నాం. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కలిసి ఉంటాము. హ్యాపీ హ్యాపీ గా ఉంది. ఎవరెవరు ఎట్ల ఉన్నారు!ఏమీ చేస్తున్నారు, ఇలా అన్నీ విషయాలు మాట్లాడుకుంటాము. దాదాపు మా బ్యాచ్ అంతా ఉద్యోగాల నుంచి రిటైర్డ్ అయిపోయినాము. అయినా యాక్టివ్ గానే 80 శాతం మంది ఉన్నారు. కొందరు రాజకీయాల్లో, ప్రజా జీవితం లో, సేవా కార్యక్రమాల్లో, వ్యాపారాల్లో ఉంటూ అభి హమ్ జిందా హై! అంటూ కనిపిస్తున్నారు.. ఏదో ఒక వ్యాపకం లో ఉన్నారు.కొందరు ఊపిరి విడిచారు.సంతోషం, దుఃఖం, కష్టం, నష్టం అన్నింటిని చవి చూసిన, చూస్తున్న వారు ఉన్నారు. జీవితం అనేది సులభతరం కాదు, సులభతరం చేసుకోవాల్సిన ఉంటుంది.అలా జీవితం ను కొనసాగించాలని చాలా మంది భావిస్తారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంటేనే, అదొక ఆనందం, ఒకరిని, ఒకరం కౌగిలించుకొని సంతోషంగా, ఆనంద భాష్పాలు వదిలే క్షణం!ఈ ప్రపంచం లో అంతకన్నా సంతోషకరం అయిన, బాల్యపు రోజులు (బడి లో చదువుకునే) గుర్తుకు వచ్చే విలువైన క్షణాల కు మించి ఏముంటాయి?సిఎస్ఐ స్కూల్ లో అప్పటి టీచర్లు, సార్లు, హెడ్ మాస్టర్,అప్పటి మాకు కథలు చెప్పిన స్కూల్ వాచ్ మెన్, కం అటెండర్ రామన్న, ఇలా అందరూ గుర్తుకు వస్తున్నారు. మందమర్రి నుంచి నేను రాజన్న, బానయ్య, యాదిరెడ్డి, ఇలా పలువురం సైకిల్ల మీద మందమర్రి నుంచి వస్తూ సోమగూడెం వద్ద, దాని డౌన్ లో చొప్పరి పల్లి దగ్గర అల్లనేరేడి పండ్లు తెంపుకుని, రాలినవి,ఏరుకుంటూ తినడం,ఆకస్మికంగా స్కూల్ కు హాలిడే ఇస్తే, వాగు ఇసుకలో కూర్చుని తెచ్చుకున్న టిఫిన్స్ నుంచి భోజనం పంచుని తినడం గుర్తుంది. స్కూల్ దగ్గర సి క్లాస్ లలో చింతకాయల చెట్ల నుంచి చింతకాయలు రాళ్లతో రాల గొడుతున్నపుడు, ఇంటి యజమానులు మా వెంట పడినపుడు, పరుగులు తీసి, పక్కని పార్కులో (ఇప్పుడు ఆ పార్క్ లేదు, అక్కడ ఇండ్లు కట్టారు) దాక్కోవడం ఎలా మర్చి పొగలం!ఒకరి సైకిల్ పంచర్ అయితే, సహాయంగా అతని సైకిల్ ను మరో చేత్తో పట్టుకుని,సైకిల్ పాడు అయిన ఫ్రెండ్ ను ముందు కూర్చుండ బెట్టుకుని సైకిల్ నడిపిన ఆ రోజులు గుర్తుకు వస్తున్నాయి.ఎగుడు, దిగుడు కాడ దమ్ము వస్తుందని, కాసేపు రోడ్డు పక్కన చెట్టు కింద కూర్చోవడం, సెద తీర్చడం గుర్తున్నది.(ఇప్పుడు రోడ్డు పక్కన చెట్లను, రోడ్డు ల వెడెల్పు ల పేరిట నరికి వేశారు. పెద్ద పర్యావరణ విధ్వంసమే జరిగింది, అనుకోండి!)ఉదయం స్కూల్ ఎగ్గొట్టి, రామటాకీస్ లో నేల టిక్కెట్ మీద దారాసింగ్ సినిమాలు చూసిన ఆ రోజులు ఎలా మర్చిపోగలం,అప్పట్లో స్కూల్ లో స్టూడెంట్ యూనియన్ ఎస్పీఎల్ ఎన్నికలు, హడావిడి ని ఎలా మర్చిపోగలం, రామందిర్ పక్కన ఫిల్టర్ బెడ్, దాని పక్కనే సిఎస్పీ బొగ్గు రవాణా చేసే రైలు ఇంజెన్ చప్పుళ్ళు, దాని వెనక బూద వద్ద పోచమ్మ చెరువు, మన స్కూల్ పక్కనే గ్రౌండ్, అక్కడ ఆంగ్లో ఇండియన్ లతో క్రిక్కెట్ ఆటలు, అక్కడ మన తోటోడు దగ్లస్ ను,తిమోతి,ఇలా చాలా మంది సీనియర్ లు, మన జూనియర్ లు, గొడవలు, తన్నులాటలు ఇలా ఎన్నెన్నో విషయాలు, సంఘటనలు, ఫుట్ బాల్, వాలి బాల్, కబడ్డీ ఆటలు, జిమ్ములు, ఎక్సర్ సైజు లు, బాక్సింగ్ ట్రైనింగ్ లు, ఎలా మర్చిపోగలం,ఏ సెక్షన్, బి సెక్షన్ లు, కంపోజిట్, జనరల్ ల వేరు వేరు క్లాసులు, కల్చరల్ ప్రోగ్రాంలు, బాడీ బిల్డింగ్ పోటీలు, సాంగ్స్ పోటీలు, స్కూల్ డే ల సంతోషాలు, మన మేల్ స్టూడెంట్స్ కింది నుంచి మీది దాకా వేసుకుని వచ్చే ఖాకి యూనిఫామ్ లు, చెమట తో తడిసి పోయే పరిస్థితి, సివిల్ డ్రెస్ అప్పుడు బట్టల మీద మోజులు, ఎలా, ఎట్ల మర్చి పొగలం!చిలిపి చేష్టలు, అప్పుడే మిడి మిడి జ్ఞానం ప్రేమలు, పీఠాకులు, ఉత్తర, ప్రత్యుత్తరాలు, ఉపాధ్యాయుల మందలింపులు, ఎన్నో జ్ఞాపకాల సంహారం ఇది, ఈ 21 ఆ తీపి గుర్తులతో, పరస్పర మిత్రుల కలయిక తో ఈ 60 ప్లస్ వయస్సులో అందరి లైఫ్ స్పాన్ పెరిగి, స్వచ్ఛమైన ప్రాణ వాయువు లభిస్తుందని, లభించాలని, ఇలాంటి ప్రేమ గల సమావేశాలు మాలాంటి ఎందరికో స్ఫూర్తి కావాలని ఆశిస్తున్నాను!మా స్కూల్ బంద్ అయిపోయినప్పటికి, అదే కాంపౌండ్ లో మా ఈ ఆత్మీయ సమ్మేళనం ను నిర్వహించుకుంటున్నాము. మాలా ఎందరో ఇలాంటి సమ్మేళనాలు నిర్వహించు కుంటున్నారు. వారందరికీ అభినందనలు!సంతోషంగా ఉందాం! కష్ట, నష్టాలను అదిగమిద్దాం! సంతోషంగా ఉండే ప్రయత్నం చేద్దాం! ఛలో ఆ మేరకు ప్రమాణం చేద్దాం!

- ఎండి. మునీర్,పూర్వ విద్యార్థి,సిఎస్ఐ,
బెల్లంపల్లి,9951865223

సమ్మక్క సారక్క వీర వనితలు

పచ్చని అడవిలో కొలువైన సమ్మక్క సారక్క
కుంకుమ బరిణే లో గద్దెకు పయనం
కోయ పూజారులతో కొలువైన చిలకలగుట్ట
తల్లికి తడి బట్టలతో తానాలతో పూనకాలు!!!
ధరణిలో సమ్మక్క సారక్కలు
కంక వనంలో సమ్మక్క సారక్క
మమ్ముకాపాడే సమ్మక్క సారక్క
కోయ ప్రాంతమందు సమ్మక్క సారక్క!!!
వీరులు శూరులు సమ్మక్క సారక్క
త్యాగాల సిరులు సమ్మక్క సారక్క
కుంకుమ భరణిలో సమ్మక్క సారక్క పూజలు
సమ్మక్క సారక్క దీవెనలతో కొంగుబంగారం!!!
నిలువెత్తు బంగారు బెల్లంతో
మొక్కులు
అంబరమంటే సంబురం మన మేడారం
కోరిన కోరికలు తీర్చే సమ్మక్క సారక్కలు
భారతదేశం లో జరిగే అతి పెద్ద జాతరమేడారం!!!
మూడు రోజులపాటు ముచ్చటగా జరిగే మేడారం జాతర
బంగారం పెట్టి బాగుండాలని కోరే భక్తులు
నలుమూలల నుండి తరలివచ్చే భక్తులు
మహిమలున్న దేవతా మూర్తి సమ్మక్క!!!
భక్తులు తల్లికి నిలువెత్తు బంగారు పెట్టి కొలిచెదరు
జయశంకర్ జిల్లాలో జనసాంద్ర మయే మేడారం!!!

దేవులపల్లి రమేశ్
గ్రామం మండలం, నంగునూర్
సిద్దిపేట జిల్లా, తెలంగాణ
9963701294

ఎప్పటికైనా...

యాదాది కోసారి
పట్నంలో పెద్ద అంగడి
చెమటోడ్చి కష్టంతో
శ్రమకోర్చి యంత్రంతో
రూపొందిన వస్తువులన్నీ
ఒకచోట చేరి కనిపించే
వినిమయ దృశ్య సంచయం
అన్ని కొనేయాలనిపించినా
ఆర్థికం సహకరించాలి కదా..!
వస్తువులేమో బోలెడు
కోర్కెలేమో బారెడు
స్థోమతేమో చారెడు
ఏదైనా కొనే స్థాయి
ఎప్పుడొస్తుందో ఈ చేతికి
కొనుగోలు ప్రపంచంలో
నా పేరుకొక అవకాశం ఎప్పటికో...!
ధరల ధరణిలో వినియోగదారుడిగా నాకు
సముచిత స్థానం ఎప్పుడో..!
గుండె మూలలో ఎప్పుడూ
ఒక ధీమా పోరాడుతూనే ఉంటుంది
మార్పు జరిగి తీరుతుంది
ధరాజ్యం ఎప్పటికైనా సామాన్యుడి
వశమై మరో చరిత్ర ఆరంభమవుతుంది

- డా. తిరునగరి శ్రీనివాస్
8466053933

నువ్వుంటే చాలు...

నువ్వు నాతో ఉంటే
నేను అదృష్టవంతురాలను!
నువ్వు నాలో ఉంటే
నేను కోరను మరే వరాలను!
నువ్వు నా జత లేక
నేను సంతోషంగా ఉండలేను!
నువ్వు నాకు దూరమైతే
నా మిగిలిన శక్తులూ బలహీనమే!
మగువలు కోరే మహాబలమా!
మగాళ్ళు కోరే మహాభాగ్యమా!
చిన్నారులలో చైతన్యకారణమా
పెద్దాపిన్నల నెచ్చెలివై కావుమా!
'నువ్వుంటే చాలు నాకు!'
నను వీడకు ఉత్సాహకారణమా!
నను నడిపించు జీవ ఇంధనమా!
వందనమిదే'ఆరోగ్యమా!నా భాగ్యమా!'

వల్లాల విజయలక్ష్మి
9247397209

కళ్ళు

అందరికి రెండు కళ్ళు
దైత్యగురువు శుక్రాచార్యునికి
మినహాయింపు ఒక కన్ను
అందరికి రెండు కళ్ళు
కైలాసనివాసి భక్తుల శ్రేయోబిలాషి
శివునికి మినహాయింపు
మూడు కళ్ళు
అందరికి రెండు కళ్ళు
దేవరాజు అమరేంద్రునికి మినహాయింపు
వేయికళ్లుజి
రేవగళ్లు రెప్పవాల్చని
దేహం త్యాగం చేసే సరిహద్దు సైనికునికి
ఒళ్ళంతా కళ్ళు

కోటం చంద్రశేఖర్
9492043348

ఆకృతి

దృగ్గోచర వస్తువో
స్వీయ అనుభవమో
జరిగిన సంఘటనో
విన్న విషయమో
వినూత్న ఉత్ప్రేరణగా
రాయాలనే తలంపు వచ్చి
నిద్రలో కూడా పలుమార్లు
ఆ ప్రేరణ జాగృతం చేయగలిగి
పరిపరి విధాల
భావాల పరంపర కొనసాగి
భావనలు తోడి
కలం కాగితంపై నర్తించి
పొందికైన పదబంధాలతో
తీరైన వరుస ముక్తావళిగా
దిశానిర్దేశం చేయగలిగి
విషయ పరిజ్ఞానం అందించ
ఇంపు సొంపుగా కూర్చబడి
పఠనానుకూలమైజి
మనసును రంజింప
మధురానుభూతి కల్గించు
కమనీయాకృతి కవిత.

సంధ్య సుత్రావె, హైద్రాబాద్
9177615967

అక్షర యాత్ర

కలల నుండి కలం నుండి
జారువారి
అక్షరం అడుగులు వేస్తూ
కవాతులు చేస్తూ!
నేలమ్మను ముద్దాడి
ఆకాశంలోకి తొంగిచూసి
ఎదారిలో అడుగిడి
సముద్రం ఒడ్డున తారాడి!
క్రమశిక్షణ తప్పకుండా
చిరునవ్వులు చిందిస్తూ
ప్రకృతిని పలకరిస్తూ
అహం కు వెళ్లకుండా ఆశతో!
కాశ్మీరు లోయల్లో
పాపి కొండల్లో
ఉదయపు నడకలుగా
సంధ్యా సమయాలను చూస్తూ!
ఎన్నింటినో పలుకరిస్తూ
మరెన్నింటినో స్పృశిస్తూ
శైశవాన్ని గుర్తుచేసుకుంటూ
బాల్యాన్ని ముద్దాడుతూ!
కలలుకంటూ
నిజం మరువకుండా
కల నిజమయ్యేలా
ప్రయత్నిస్తూ....!
తనను తాను
శిల్పంలా చెక్కుకుంటూ
కవన కుసుమంలా మారేలా
కాగితాన్ని చేరి!
కొనసాగిస్తుంది
తన నిరంతర యాత్ర!
సాగిపోతుంది
సాహితీ ప్రస్థాన!!

జగ్గయ్య.జి
9849525802

చిత్రపటాలు

మతయుద్ధాలుజి
కుల పోరాటాలు
భూ పోరాటాలు
ఆదిపత్యపోరాటాలు
నేలకోసం వెతుకు లాట...
వెతుకు లాటలో
పెనుగు లాటలో
అలసి సొలసి
ప్రజా తిరుగు బాటు
మంటల్లో శలభాల్లా
మాడి మసిబారి పోరా
నరహంతక మూరు?లు...
నిలువెత్తు దురాశ
కాలి బూది యైతే
ప్రజా కాంక్షల
పోరాటయోధులజి
ఆశలే వెలుగు దారులుకదా!
వారి త్యాగాల గీతాలు
గోడలపై వారి చిత్రపటాలు
జ్ఞాపకాల పూల తోటలు

రేడియమ్.
9291527757

అభివృద్ధి నిధులు అధికంగా మంజూరు చేయాలి..

మంత్రి దనసరి అనసూయ సీతక్క..

ఏటూరు నాగారం,జనవరి20(జనంసాక్షి)
గ్రామీణ ప్రాంతాలకు అధికంగా నిధులు కేటాయించాలని పంచాయతీరాజ్ శాఖ గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారుల సమావేశంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కేటాయించనున్న పనుల పై చర్చించారు.జిల్లాలో గోదావరి బెల్టు తో పాటు చిన్న చిన్న వాగులు పెద్ద పెద్ద చెరువులు చాలా ఉన్నాయి.శాశ్వత గ్రావిటీ కాలువలు నిర్మాణం కోసం ల్యాండ్ అక్యువేషన్ జరిగింది.పెండింగ్లో ఉన్న ల్యాండ్ యాక్టివేషన్ కు డబ్బులు అందించాలి, రాబోయే వేసవి కాలం లో త్రాగు, సాగు నీటి కి ఇబ్బంది లేకుండా చూడాలి,వరద ఉధృతిలో కొట్టుకు పోకుండా గోదావరి కరకట్ట నిర్మాణం చేపడుతున్నాం అన్నారు.వరదలు వచ్చినప్పుడు గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఉన్న చోట కటకట్ట నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాం అన్నారు.మంత్రి సీతక్క కోరిన విధంగా ముంపు గ్రామాల శివారు గోదావరి వద్ద రిటైనింగ్ వాల్ నిర్మించాలిని, రెవెన్యూ శాఖ మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరిష్, ఐటిడిఏ పి ఓ అంకిత్, అదనపు కలెక్టర్లు పి శ్రీజ, డి వేణుగోపాల్, ఆర్డీఓ కె సత్య పాల్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పాత కక్షలతో వరి నారుమల్లుకు గడ్డి మందు పిచికారి

పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితుడు ఎంకన్న

చిట్యాల జనవరి 20 (జనంసాక్షి)
మండలంలోని ఎలేటి రామయ్య పల్లి గ్రామానికి చెందిన రైతు ఏలేటి వెంకన్నకు చెందిన వరి నారు మడులకు అదే గ్రామానికి చెందిన ఎలేటి శ్రీనివాస్ అనే వ్యక్తి గడ్డి మందు పిచికారి చేయడంతో నారు మడులు ఎండిపోయినాయి. ఈ మేరకు శనివారం బాధిత రైతు వెంకన్న జరిగిన నష్టాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అనంతరం బాధిత రైతు వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం తనకు ఇదే గ్రామ శివారులో నాలుగున్నర ఎకరాల వరి పొలం ఉందని రబీ సీజన్ లో వరి పంట నాటడానికి నారుమడు లను సిద్ధం చేసినట్లు అయన చెప్పారు. తమ సమీప బంధు వైన ఏలేటి శ్రీనివాస్ అనే వ్యక్తి,గత పాత కక్షలను దృష్టిలో పెట్టు కొని రెండు రోజుల క్రితం నారు మడులకు గడ్డి మందు పిచికారి చేశాడని తెలిపారు. అది గమనించని రైతు వెంకన్న, నాలుగు న్నర ఎకరాలలో కూలీలతో వరి నారు వేయించాడు.గడ్డి మందు స్ప్రే చేయడం వలన నాటిన వరి నారు పూ ర్తిగా కుళ్ళిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలో తమ గడ్డివాము లను దగ్ధం చేశాడని, ఆలాగే పైపులైను ధ్వంసం చేయడం వలన నీళ్లు కళ్ళంల్లోకి చేరి మిర్చి పూర్తిగా తడిచిపోయింది ఈనెల 9న విద్యుత్ వైర్లు కోసి వేశాడని, అతని వల్ల సుమారు లక్ష 50వేలు నష్టం జరి గినట్లు ఈ విషయమై స్థాని క పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి నట్లు వెంకన్న పేర్కొన్నారు.

భారత జెండా ఎగురవేసేందుకు 63 ఏళ్ల కంప్రెస్ట్ ఎయిర్ ఎక్సలెన్స్

ఖైరతాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : రాబోయే 75 వ గణతంత్ర దినోత్సవానికి భారత జెండాను ఎగురవేయడానికి 63 సంవత్సరాల కంప్రెస్ట్ ఎయిర్ ఎక్సలెన్స్ ను ఈఎల్ జిఐ ఉపయోగించనుందని ఈ.ఎల్.జి.ఐ ఎక్విప్మెంట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డా.జైరామ్ వరదరాజ్ పేర్కొన్నా రు. శనివారం ఆయన మాట్లాడుతూ.. క్లిష్టమైన సవాళ్లకు వినూత్న పరిష్కారాలను కనుగొనడంలో ఈ.ఎల్.జి.ఐ నిబద్ధతతో ముందుకు సాగుతుంద న్నారు. తమ ఇంజనీరింగ్ ఉత్పత్తులు ప్రాథమికం గా సాంకేతికతలో పాతుకు పోయాయన్నారు. తాము వివిధ కార్యక్రమాల ద్వారా నిరంతర కస్టమర్ సంతృప్తిని లక్ష్యంగా చేసుకున్నట్లు చెప్పారు. ఈ ప్రయత్నాలు మమ్మల్ని ప్రపంచ పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా కాకుండా ఆవిష్కర్తలుగా నిర్వచించాయన్నారు. ప్రాజెక్ట్ తిరంగా అంత తేలికైనది కాదన్నారు. మార్గంలో అనేక అడ్డంకులు ఎదురయ్యాయన్నారు. ఏది ఏమైనప్పటికీ మన ఆవిష్కరణ, దీర్ఘకాలిక ఆలోచనా సంస్కృతికి అనుగుణంగా కంప్రెస్టయిర్ సిస్టమ్స్ తమ జ్ఞానాన్ని, అనుభవాలను దాటి దేశం గర్వపడేలా చేశామన్నారు.

ప్రాజెక్టులు అప్పగిస్తామని ఎక్కడా చెప్పలేదు

మరోమారు స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి):
కేఆర్ఎంబీ బోర్డుకి ప్రాజెక్టులు ఇస్తామని తామెక్కడా చెప్పలేదని మరోమారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల విషయంతో తప్పు చేసినట్లు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు. పదేళ్లలో కృష్ణా రివర్ వాటర్ రాష్ట్రానికి ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. తెలంగాణకు గ్రావిటీ ద్వారా రావాల్సిన నీటిని బీఆర్ఎస్ డైవర్ట్ చేసిందన్నారు. కృష్ణా నీటిని ఏపీ తరలించుకుపోతే బీఆర్ఎస్ నోరు మెదపలేదన్నారు. 8 నుంచి 10 టీఎంసీల నీటిని ఏపీ తరలించుకు పోతే ఎందుకు స్పందించలేదన్నారు. కేవలం 2 టీఎంసీల నీటి కోసం ప్రభుత్వం ఇబ్బందులు పడిందన్నారు. ఫ్రీగా వచ్చే నీటిని గత సర్కార్ వినియోగించు కోలేక పోయిందన్నారు మంత్రి ఉత్తమ్. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసి లబ్దిపొందాలని చూస్తోందని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశాకే సీలేరు ప్రాజెక్టు పోయిందన్నారు. గజ్వేల్ కి ప్రధాని మోదీ వస్తే..కేసీఆర్ ఒక్క మాట మాట్లాడలేద న్నారు. సివిల్ సప్లై శాఖను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పుడు సివిల్ సప్లై అప్పులు 3 వేల కోట్లు ఉంటే..ఈ పదేళ్లలో బీఆర్ఎస్ 58 వేల కోట్లకు పైగా అప్పులు చేసిందని చెప్పారు ఉత్తమ్.

కెటిఆర్ ఫ్యామిటీ పోటీచేసినా ఒక్క సీటు గెల్వరు

కెసిఆర్ పులి కాదు..దాక్కున్న పిల్లి

టిక్కెట్లు అమ్ముకున్న చరిత్ర బిఆర్ఎస్‌ది

మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆరోపణలు

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి):
వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్ ఫ్యామిలీ మొత్తం పోటీ చేసే దమ్ముందా అని బీజేపీ సీనియర్ నేత రఘునందన్ రావు ప్ర శ్నించారు. బీఆర్ఎస్ కు చేతనైతే ఒక్క సీటు తెచ్చుకోవాలని ఓపెన్ చాలెంజ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ను కేటీఆర్ పులి అంటున్నారు. పులి జనాల్లో ఎందుకు ఉంటుంది. అడవీలో ఉంటుందనే విషయం కేటీఆర్ తెలుసుకోవాలని సెటైర్లు వేశారు. కేసీఆర్ పులికాదు, పిల్లి అంతకన్నా కాదు ఎలుక అని రఘునందన్ ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి వాత పెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు గెలిచే దమ్ములేకే బీఆర్ఎస్ టికెట్లను సొమ్ముచేసుకుంటున్నారు. మోదీ అంటేనే కేసీఆర్ దూరం.. రేవంత్ అడగ్గానే కేంద్రం ఐపీఎస్ లను ఇచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు తామే గెలుచుకుంటామన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సంతోష్ రావు ఎవరూ పోటీ చేసినా గెలవరన్నారు. బీఆర్ఎస్‌లో పార్టీ కోసం పనిచేసిన వారికి కాకుండా.. రూ.100 కోట్లు ఇచ్చిన వారికే టికెట్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు రఘునందన్ రావు. అధికారం కోల్పోయినా కేటీఆర్ కు అహంకారం తగ్గలేదు. బీజేపీపై అబద్దాలు ప్రచారం చేస్తున్నరు. మెదక్ లో బీజేపీ ఉందో.. లేదో.. హరీశ్రావుకు పార్ల మెంట్ ఎన్నికల్లో ప్రజలు చూపిస్తరు. గతంలో కేసీఆర్, చంద్రబాబు కుమ్మక్కయ్యారు. నీటి ఒప్పందాలపై ఆనాడు కుట్ర చేయలేదా కృష్ణా నీటి ఒప్పందాలపై సంతకం చేసిందెవరు. బీజేపీని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నరు. మోటార్లకు మీటర్లు అంటూ దుష్ప్రచారం చేశారు. రాష్ట్రంలోని ఐదు పార్టీలూ కలిసి పోటీ చేయాలని రఘునందన్ సవాల్ విసిరారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని ఆ పార్టీ నేత రఘునందన్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సంతోష్ రావు ఎవరు పోటీ చేసినా గెలవరని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బిగ్ జీరోగా నిలవనుందని జోస్యం చెప్పారు. మాజీ మంత్రి హరీశ్ రావుపై రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ప్రధాని మోదీ తెలంగాణ వస్తే అప్పటి సీఎం కేసీఆర్ పదిసార్లు మొహం చాటేశారని రఘునందన్ రావు గుర్తుచేశారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కొత్త సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీని కలిశారని గుర్తుచేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను కేటీఆర్ పులి అంటున్నారు. పులి జనాల్లో ఎందుకు ఉంటుంది, అడవీలో ఉంటుందనే విషయం కేటీఆర్ తెలుసుకోవాలని సెటైర్లు వేశారు. కేసీఆర్ పులి కాదు, పిల్లి అంతకన్నా కాదు ఎలుక అని రఘునందన్ ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి వాత పెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉందన్నారు. కృష్ణా జలాల నీటిలో 299 టీఎంసీలకు ఒప్పందం చేసుకుంది అప్పటి సీఎం కేసీఆర్ కాదా అని రఘునందన్ రావు ప్రశ్నించారు. అన్యాయం జరిగితే అఖిలపక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లలేదు అని అడిగారు. ఎన్నికల సమయంలోనే హరీశ్ రావుకు మోటార్లకు మీటర్లు గుర్తొస్తాయని మండిపడ్డారు. 1998లో మెదక్ పార్లమెంట్ స్థానాన్ని బీజేపీ గెలిచిన విషయం హరీష్ గుర్తుంచుకోవాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి కాకుండా కోట్లు ఉన్న వారికే బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ టికెట్లను కేటాయిస్తుందని రఘునందన్ రావు తీవ్ర విమర్శలు చేశారు. శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు లోక్ సభ సీటు ఇవ్వగలరా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. వంద కోట్లకు లోక్ సభ సీట్లు అమ్ముకున్న చరిత్ర మీ పార్టీది అని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

కక్షపూరితంగా కూల్చివేతలు : ఎమ్మెల్యే

మల్కాజిగిరి, జనవరి20 (జనంసాక్షి)
బిఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులను టార్గెట్ చేసుకొని వాళ్లు చేస్తున్న చిన్న చిన్న వ్యాపారాలను అధికారులు ధ్వంసం చేస్తున్నారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.నేరెడ్ మెట్ డివిజన్ లోని డిఫెన్స్ కాలనీలో రోడ్ల ప్రక్కన టిఫిన్ సెంటర్,చాయ్ డబ్బా,కూరగాయలు పెట్టుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న చిరు వ్యాపారుల డబ్బాలను,తోపుడుబండ్లను శుక్రవారం జిహెచ్ఎంసి అధికారులు ధ్వంసం చేశారు.ఈవిషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో శనివారం పార్టీ నాయకులు,చిరు వ్యాపారులతో కలిసి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మునిసిపల్ సర్కిల్ కార్యాలయం ముందు చిరు వ్యాపారులకు మద్దతుగా, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.షాపులు కిరాయికి తీసుకొని అద్దె డబ్బులు చెల్లించ లేక రోడ్డు ప్రక్కన చిన్న షెడ్డు వేసుకొని కుటుంబ పోషణకై చిరు వ్యాపారులు తమ వ్యాపారం చేసుకుంటుండగా మున్సిపల్ అధికారులు వాటిని కూల్చివేయడం సమంజసం కాదని అన్నారు.చిరు వ్యాపారులకు తమ వ్యాపారం చేసుకోవడానికి మున్సిపల్ అధికారులు స్ట్రీట్ వెండర్ ఐడి కార్డ్ ఇచ్చారని అవి చూపించిన వినకుండా కూల్చివేశారని మండిపడ్డారు. కక్ష పూరితంగానే బిఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులను లక్ష్యంగా చేసుకొని వారి వ్యాపారాలను ధ్వంసం చేస్తున్నారని,ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,బద్దం పరుశురాం రెడ్డి,జీకే హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి, రాము యాదవ్, రావుల అంజయ్య, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ నుంచి ప్రత్యేక లడ్డు

అయోధ్యకు పంపించిన క్యాటరింగ్ యజమాని

హైదరాబాద్,జనవరి20(జనంసాక్షి):
హైదరాబాద్ లో తయారు చేసిన భారీ లడ్డూ అయోధ్యకు చేరుకుంది. హైదరాబాద్ కంటోన్మెంట్ పికెట్ ప్రాంతానికి చెందిన శ్రీరామ క్యాటరింగ్ సర్వీసెస్ యజమాని నాగభూషణం రెడ్డి, కృష్ణకుమారి దంపతులు శ్రీరాముడి కోసం ప్రత్యేకంగా 1265 కేజీల బరువు ఉన్న భారీ లడ్డును తయారు చేసిన సంగతి తెలిసిందే. ఈ లడ్డూ శనివారం తెల్లవారుజామున అయోధ్యకు చేరుకుంది. క్యాటరింగ్ వ్యాపారంపై, తన ఫ్యామిలీపై రాముడి ఆశీస్సులు ఉన్నాయని, బ్రతికి ఉన్నంత కాలం రాముడి కోసం ప్రతి రోజు ఒక కేజీ లడ్డూ తయారు చేయాలని నిర్ణయించుకున్నట్లు నాగభూషణం తెలిపారు. తాము తయారు చేసిన లడ్డూలు నెల రోజులు వరకు పాడవకుండా ఉంటాయని తెలిపారు. ఈనెల 17వ తేదీన హైదరాబాద్ తాడుబండ్ లోని శ్రీ రామాంజనేయస్వామి దేవాలయం నుంచి శోభాయాత్రతో ప్రత్యేక వాహనంలో లడ్డూ అయోధ్యకు బయలుదేరింది. ఈ లడ్డూ యాత్రను హైదరాబాద్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు.ఈ లడ్డూను తీసుకువచ్చేందుకు వాహనానికి ప్రత్యేక సస్పెన్షన్ చేయించినట్లు నాగభూషణం చెప్పారు. వాహనానికి గ్లాసు, ఏసీ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1265 కేజీలో ఈ భారీ లడ్డూ తయారికి 350 కేజీల శనగ పిండి, 700 కేజీల చక్కర, 40 కిలోల కాజూ, 25కేజీల బాదాం, 4 కిలోల కిస్‌మిస్, 40 కిలోల నెయ్యి, 15 కిలోల నూనె, కుంకుమ పువ్వు, పచ్చ కర్పూరాన్ని ఉపయోగించి నట్లు ఆయన వివరించారు. కాగా, అయోధ్య రామాలయానికి సంబంధించిన పలు అంశాల్లో పాలుపంచు కుంటూ తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటుంది. అయోధ్య రామ మందిరానికి తలుపులను మన హైదరాబాద్ లోనే తయారు చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా శ్రీరాముడికి భారీ లడ్డూ కూడా హైదరాబాద్ లో తయారు చేయడం తెలంగాణకు గుర్తింపునిస్తుంది.

ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాం

సిఎం రేవంత్ వ్యాఖ్యలు గర్హనీయం: మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి): రాష్ట్ర ప్రయోజనాల కోసం భారాస ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుందని తెలంగాణ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. హైదరాబాద్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నీళ్ల విషయంలో రాష్ట్రానికి శాశ్వత ప్రయోజనాలు కలగాలని ఆకాంక్షించారు. కృష్ణా జలాల కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాడలేదనేది అవాస్తవం. ప్రాజెక్టుల అప్పగింతకు తెలుగు రాష్ట్రాలు ఒప్పుకున్నాయని కేంద్రం చెబుతోంది. ఉమ్మడి ప్రాజెక్టులను కేఆర్ఎంబీ నిర్వహిస్తే.. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. హామీలను అమలుచేయలేని స్థితిలో కాంగ్రెస్ ఉంది. భారాసపై నెపం పెట్టి తప్పించుకోవాలని చూస్తోంది.' అని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి మాట్లాడిన మాటలు ఆయన స్థాయికి దగ్గ మాటలు కాదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రేవంత్‌రెడ్డి లండన్ అధికారిక పర్యటనకు వెళ్లి రాజకీయాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ను బొంద పెడతా అన్నవారు బొందలకు పోయారని నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ అదానీ పెట్టుబడులను తిరస్కరిస్తే సీఎం రేవంత్ తన పార్టీ సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఆహ్వానించారని బీఆర్ఎస్ సీనియర్ నేత మన్నే క్రిశాంక్ అన్నారు. గోడి ఇండియా అనే కంపెనీ ఓ ఫ్రాడ్ అని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆ కంపెనీతో 8 వేల కోట్ల రూపాయల ఒప్పందాన్ని రేవంత్ ఎలా కుదుర్చుకుంటారని ప్రశ్నించారు. తెలంగాణ సమాజానికి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రచార ఆర్భాటానికే రేవంత్ దావోస్ పర్యటనకు వెళ్లారని మన్నే క్రిశాంక్ అన్నారు.

స్వర్ణకారుడు కపిలవాయి గోపి చారి ప్రతిభ

గోరంత సైజులో ఆయోధ్య రామాలయం నమూనా

నాగర్‌కర్నూలు,జనవరి 20 (జనంసాక్షి):
అయోధ్య రామాలయంలో మరో రెండు రోజుల్లో అంటే ఈ నెల 22న శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అయితే శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో జనం ఎవరికి తోచిన రీతిలో వారు తమ భక్తిని చాటుకుంటున్నారు. శ్రీరాముడి పేరు మీద ఓ టాటూ ఆర్టిస్ట్ భక్తులకు ఉచితంగా టాటూలు వేస్తున్నాడు. ఓ ట్రస్ట్ వాళ్లు రామయ్య కోసం 12 లక్షల మంది నేసిన ప్రత్యేక వస్త్రాలను శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్టు వారికి అందజేశారు. కొందరు లడ్డూలు చేసి పంపుతున్నారు. మరికొందరు రాముడు, సీత, అయోధ్య ఆలయ నమూనాలతో ఆభరణాలను తయారు చేసి భక్తిని చాటుకుంటున్నారు. తాజాగా తెలంగాణ నుంచి నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలానికి చెందిన స్వర్ణకారుడు కపిలవాయి గోపి చారి కూడా రామయ్యపై భక్తితో తన స్వర్ణ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. కేవలం 2.73 మిల్లిగ్రాముల బంగారంతో గోరంత సైజులో ఆయోధ్య రామాలయం నమూనాను రూపొందించాడు. గోపి చారి రూపొందించిన ఈ అయోధ్య నమూనా 1.5 సెంటీ మీటర్ల ఎత్తు, 1.75 సెంటీ మీటర్ల వెడల్పు, 2.75 సెంటీ మీటర్ల పొడవుతో ఉంది. ఈయన గతంలో కూడా బంగారంతో ఎట్వంటీ వరల్డ్‌కప్ నమూనాను తయారు చేశాడు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి సూక్ష్మ నమూనాలను తయారు చేస్తానని చెబుతున్నాడు. గ్రామానికి చెందిన స్వర్ణకారులు గోపిని సన్మానించారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష..

హాల్ టికెట్ లో దొర్లిన తప్పులు..

పరీక్ష రాయకుండా వెనుదిరిగిన విద్యార్థులు..

ఏటూరునాగారం,జనవరి20(జనంసాక్షి).
జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశం పొందడానికి ఏటూరు నాగారం జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష సమయానికి ముందుగానే విద్యార్థిని విద్యార్థులు పరీక్ష కేంద్రం వద్దకు చేరుకున్నారు. విద్యార్థులకు జారీచేసిన హాల్ టికెట్ లో పేరు ఒకరిది ఫోటో మరొకటి తప్పులు దొర్లడం తో పరీక్ష కేంద్రానికి హాజరైన విద్యార్థిని విద్యార్థులు పరీక్ష రాయకుండానే వెనుతిరిగారు. పరీక్ష కేంద్రంలో 176 మంది విద్యార్థులకు గాను 153 మంది బాల బాలికలు పరీక్షకు హాజరు కాగా 23 మంది బాల బాలికలు పరీక్షకు హాజరు కాలేదు. పరీక్ష కేంద్రం వద్ద స్థానిక ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ భద్రత ఏర్పాట్లు చేసి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30వరకు పరీక్ష నిర్వహించారు. పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లు మూసి వేసే విధంగా చర్యలు తీసు కున్నారు. పరీక్ష పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య ప్రత్యేక వాహనంలో పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ కోయాడ మల్లయ్య డ్యూటీ స్పెషల్ ఆఫీసర్ కె రాజన్నలు వరంగల్ నవోదయ పరీక్ష కేంద్రానికి తరలించారు.

తెలంగాణ రాష్ట్రానికి న్యాయమైన వాటా తేల్చాలి

తెలంగాణ జన సమితి డిమాండ్

అల్వాల్, జనవరి 20 (జనంసాక్షి): కృష్ణ జలాలలో తెలంగాణకు న్యాయమైన వాటా తేల్చాలని తెలంగాణ జన సమితి పిలుపుమేరకు పార్టీ నాయకులు నేడు విశ్వేశ్వరయ్య భవన్లో రాష్ట్ర సదస్సు జరుగుతుందని టీజేఎస్ ఆధ్వర్యంలో అల్వాల్ పట్టణ కేంద్రంలోని జేఏసీ సెంటర్ వద్ద పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీల అమలు కేంద్ర ప్రభుత్వం వివక్షపై రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ బచావో కృష్ణ జలాలలో తెలంగాణ కు న్యాయమైన వాటా తేల్చాలి ఉద్యోగుల విభజనను పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఉద్యోగాలను వెనక్కి పంపాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న రాష్ట్ర స్థాయి సంస్థలను ఆశ్రమం విభజించాలి. రాష్ట్రంలో ఆర్టికల్చర్ యూనివర్సిటీ ని వెంటనే ఏర్పాటు చేయాలని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తక్షణమే ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం ఎన్నికల హామీల మేరకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నాయకులు బూరగామి ఆంజనేయులు, ఏర్పుల దయాకర్, రవికుమార్ ముదిరాజ్, సంగమేశ్వర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ములుగు గట్టమ్మ వద్ద వేస్తున్న టెండర్లు వెంటనే రద్దు చేయాలి

ఏకపక్షపాతంగా టెండర్లు నిర్వహిస్తున్న ములుగు డిఎల్పిఓ స్వరూప రాణి ని వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలి:ఆదివాసి నాయకపోడు ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్

ములుగు ప్రతినిధి,జనవరి20(జనంసాక్షి):-
శనివారం రోజున ఆదివాసి నాయకుడు ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద గట్టమ్మ పూజారుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఉద్దేశించి ఆదివాసి నాయకపోడ్ జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ మాట్లాడుతూ ములుగు గట్టమ్మ వద్ద ఆదివాసి నాయకపొడ్ పూజారుల ఆధ్వర్యంలో శ్రీ గట్టమ్మ - మహా జాతర ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుంది.ఈ మహా జాతర సందర్భంగా గట్టమ్మ జాతర వద్ద వేస్తున్న టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరం గట్టమ్మ జాతర సమయంలో ములుగు ఆర్డీవో ములుగు మండల ఎమ్మార్వో మరియు డిఎస్పి ల ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ ఆదివాసి నాయకపోడు పూజారులకు మరియు జాకారం గ్రామపంచాయతీ కి చెందిన వారితో ములుగు కలెక్టర్ కార్యాలయంలో మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది.ఈ సమావేశం లో భాగంగా తేదీ 18 జనవరి 2024 రోజున అధికారులతో కూడుకున్న సమన్వయ సమావేశం గట్టమ్మ పూజారుల లతో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ యొక్క సమావేశంలో ఆదివాసి నాయకపోడ్ గట్టమ్మ పూజారుల యొక్క డిమాండ్లు అధికారుల ముందు చెప్పడం జరిగిందని అన్నారు.ఆదివాసీ నాయకపోడు గట్టమ్మ పూజారుల డిమాండ్లను పరిశీలించి అధికారులు సమన్వయంతో గట్టమ్మ జాతరను విజయవంతం చేస్తామని తెలియజేయడం జరిగింది.కానీ మా యొక్క డిమాండ్లను విని అధికారులు మాకు ఏమి చెప్పకుండానే గట్టమ్మ వద్ద టెండర్లను నిర్వహిస్తున్నట్లు పాంప్లెట్లు విడుదల చేయడం జరిగిందని అన్నారు.అధికారులకు తెలియకుండా జాకారం గ్రామపంచాయతీ నాయకులతో టెండర్లు నిర్వహిస్తున్నట్టు తెలిసిందని అన్నారు.ములుగు డిఎల్పిఓ స్వరూపారాణి అండదండలతో యొక్క టెండర్ల ప్రక్రియను ఏకపక్షంగా నిర్వహిస్తున్నారని అన్నారు. మా హక్కులను కాలరాస్తున్న డీఎల్పీవో స్వరూప రాణిని వెంటనే సస్పెండ్ చేయాలని అని ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం తరపున కోరుకుంటున్నాము. టెండర్లు రద్దు చే

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
21 జనవరి 2024

పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పని చేయాలి

- సర్వేలు నిర్వహించడంలో జనం సాక్షి భేష్
- 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు జనం సాక్షి నిర్వహించిన సర్వే 100% నిజమైంది
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . శనివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనం సాక్షి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్ర కీలకమని అన్నారు. 2023 లో తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనం సాక్షి నిర్వహించిన సర్వే 100% నిజమైందని అన్నారు. ఎన్నికల ముందు ఫ్రీ పోల్ సర్వే చేపట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని నిర్భయంగా ఫలితాలను వెల్లడించి సంచలనం సృష్టించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో ఖాజా మైనోద్దీన్, వార్తాపత్రిక బ్యూరో సతీష్ రెడ్డి, మెట్రో దినపత్రిక బ్యూరో వెంకట్, టిపిసిసి అధికార ప్రతినిధి జి. హర్షవర్ధన్ రెడ్డి, మహబూబ్ నగర్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు జె. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎస్. రాఘవేందర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కురువ నరేష్ , పట్టణ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే రమేష్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ ఇంచార్జ్ సీజే బెనహర్, మహబూబ్ నగర్ ఆటో యూనియన్ అధ్యక్షులు రాములు యాదవ్, ఫోటోగ్రాఫర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలి

కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేలా వైద్యాధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శనివారం ఉట్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి ఎంతమంది వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అలాగే లేబరేటరీ మెడికల్ స్టోర్ తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు రిజిస్టర్ను పరిశీలించారు. అనంతరం ఊట్కూరులో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. అలాగే పిహెచ్సి పులిమామిడిని ఆకస్మికతనికి చేసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. అలాగే లేబరేటరీ తనకి చేసి ఫార్మసీ పరిశీలించి ఇండెంట్ ఎలా ఇస్తున్నారని అడిగారు. అనంతరం మరికల్ తాసిల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన కలెక్టర్ తాసిల్దార్ ద్వారా రికార్డులు పరిశీలించారు. అలాగే ధన్వాడ ఎంపీడీవో కార్యాలయం లో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు పనులు త్వరగా చేయాలని ఆదేశించారు. అనంతరం ఐకెపి కార్యాలయాన్ని తనిఖీ చేశారు.

ఎస్సీ వర్గీకరణ కమిటీ ఏర్పాటు పట్ల హర్షం

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం కమిటీని నియమించడం పట్ల దళిత మోర్చా రాష్ట్ర కన్వీనర్ ఎస్.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకణపై గత ప్రభుత్వాలు నానుస్తు ఎస్సీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారని విమర్శించారు. కానీ ప్రధాని నరేంద్ర మోడీ అసెంబ్లీ ఎన్నికల ముందు హైద్రాబాద్కు వచ్చిన సందర్భంలో ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామని బహిరంగంగా ప్రకటించారని తెలిపారు. ఆప్రకటన మేరకు నేడు ఎస్సీ వర్గీకరణ కోసం కమిటీని ఏర్పాటు చేశారని అన్నారు. దీంతో త్వరలో ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని అన్నారు. మాట ఇచ్చి తప్పే వ్యక్తి ప్రధాని నరేంద్రమోడీ కాదనీ మాట ప్రకారం కమిటీ వేశారని అన్నారు.

ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపెయిన్లను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి బ్యూరో జనవరి 20 (జనంసాక్షి)

నేడు, రేపు నిర్వహిస్తున్న ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపెయిన్ లను విజయవంతం చేసేందుకు బి.ఎల్. ఒలు, సూపర్వైజర్లు, రెవెన్యూ సిబ్బంది కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం నిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్ సందర్భంగా గోపాలపేట, రేవల్లి మండలాల పరిధిలోని పలు పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. తాడిపర్తిలోని 250, 251, 252 పోలింగ్ కేంద్రాలు, గోపాల్ పేట గ్రామంలోని 262-267 పోలింగ్ కేంద్రాలు, రేవల్లి మండల పరిధిలోని 277, 278 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాల పరిధిలో కొత్తగా ఎన్రోల్ చేసుకున్న ఓటర్ల ఫారంలను, జాబితాలను పరిశీలించారు. అదేవిధంగా, చనిపోయిన ఓటర్ల తొలగింపు వివరాలను, డబల్ ఓట్లకు సంబంధించిన వివరాలను పరిశీలించి ఏమైనా లోపాలు ఉంటే సత్వరమే పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఫోటోల పరంగా, భౌగోలిక పరంగా ఉన్న ఎర్రర్స్ తొలగించి ఆన్లైన్ లో తక్షణమే అప్డేట్ చేయాలని అధికారులకు సూచించారు. కేశంపేట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో బోర్డు పరీక్షల గురించి సూచనలు చేసారు. కేశం పేట ప్రాథమికోన్నత పాఠశాలలో వంటశాలను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా గోపాలపేట తహసీల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాదయ్య, బీఎల్వో శివకుమార్, రేవల్లి తహసీల్దార్ లక్ష్మి పాల్గొన్నారు.

పారిశుద్ధ్యానికి ప్రజలు సహకరించాలి

అదనపు కలెక్టర్ మిట్టల్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

మున్సిపాలిటీ వార్డులో పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ కోరారు. శనివారం నారాయణపేట మున్సిపాలిటీ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3 వార్డులలో అదనపు కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వార్డులలో రోడ్లపై చెత్త వేయరాదని గృహ యజమానులకు సూచించారు. మురికి నీరు తొలగించుట, చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- కార్యకర్తలు అధైర్య పడొద్దు
- కెసిఆర్ ఆయంలోనే

గ్రామాలకు మహర్దశ

దౌల్తాబాద్ జనవరి 20(జనం సాక్షి)

కెసిఆర్ హయాంలోని గ్రామాలకు మహర్దశ వచ్చిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్యతో కలిసి మండల పరిధిలో ఇందుప్రియల్, శేరిపల్లి బందారం, సూరంపల్లి గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీ భవనాలు, పలు కమ్యూనిటీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో బిఆర్ఎస్ సర్కస్ లేదని అధైర్య పడద్దని కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. తండాలు, గూడెం, మధిర గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి ఫలాలు అందించిన ఘనత కేసీఆర్కే దక్కుతుందన్నారు. పట్టణాలతో సమానంగా గ్రామాలను అభివృద్ధి చేసి, కుల వృత్తులకు ఆదరణ కల్పించారని గుర్తు చేశారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కెనాల్ కాల్వలను పరిశీలించారు. కాల్వల ద్వారా నీటిని తరలించే ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని అధికారులకు సూచించారు. రైతులకు సాగుకు నీళ్లు ఇవ్వకుంటే పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగాధర్ సంధ్యా రవీందర్, జడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీముద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ అల్లి శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేమ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నర్ర రాజేందర్, ఉమ్మడి నరసింహారెడ్డి, ఇప్ప దయాకర్, మోహన్ రావు, సంబంగ యాదగిరి, జనార్దన్ రెడ్డి, కేంసారపు నాగరాజు, మాశెట్టి నరేష్ గుప్తా, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉండాలి

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సబిత

బిజినేపల్లి జనవరి 20 జనం సాక్షి

సమాజంలోని ప్రతి ఒక్కరికి న్యాయ వ్యవస్థ పై నమ్మకం ఉండాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సబిత విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్కు ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జ్ సబిత మాట్లాడుతూ. మనం బాగుండాలి మన పక్క వారు కూడా బాగుండాలని మొదటగా విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఏ వయసులో చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలో విద్యార్థులు గ్రహించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరుల పట్ల కృతజ్ఞతా భావంతో. సేవా భావంతో ఉన్నప్పుడు సమాజం గౌరవిస్తుందని అన్నారు. సమాజంలో ఎన్ని చట్టాలు ఉన్నాయి ఆ చట్టాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలుసుకోవాలన్నారు. చట్టాలు ఎందుకు ఏర్పడతాయి అంటే ప్రతి ఒక్కరు డిసిప్లిన్గా ఉండటానికి అని అన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం. సమాచార హక్కు చట్టం. తదితర చట్టాలపై ప్రతి ఒక్కరికిఅవగాహన కలిగి ఉండాలన్నారు. ఆకాశంలో సోలార్ సిస్టంలో నవగ్రహాలు ఒక పద్ధతి ప్రకారం వాటికి నిర్దేశించిన కక్షలు తిరుగుతున్నట్లు మనం కూడా సమాజంలో ఎవరి పద్ధతిలో వారు స్నేహభావంతో పక్క వారికి ఇబ్బంది కలగకుండా జీవించాలన్నారు. మహనీయులు పెద్దలు మహాత్మా గాంధీ డాక్టర్ అంబేద్కర్. ఈ సొసైటీకి ఒక పద్ధతిని నేర్పారు అందుకే వారు మహనీయులయ్యారు. మనం కూడాఒక పద్ధతి ప్రకారం జీవించాలని అన్నారు. విద్యార్థులకు నాలెడ్జ్ పెరగాలి. నావల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలవకూడదనేది ఒక ఆటిట్యూడ్రావాలి. సక్సెస్ సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ప్రతి ఒక్కరికి సేవ చేసే గుణం ఉండాలి సేవ పూర్వకంగా జీవించే విధంగా ముందుకు సాగాలి. మోటివేషన్ చేసే విధంగా నేను నా ఊరు నా జిల్లా నా రాష్ట్రం నా దేశం ప్రపంచం బాగుండాలని ఉద్దేశం ప్రతి ఒక్కరిలో ఉన్నప్పుడు ఏదైనా సాధిస్తామని గుర్తుంచుకోవాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చిన్నపిల్లలకు వృద్ధులకు వికలాంగులకు ఉచితమైన న్యాయం అందించడం జరుగుతుందని. దీని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇక్కడికి వచ్చే ప్రతి వారికి న్యాయం అందుబాటులో ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సదస్సులో మధుసూదన్ రావు, అడ్వకేట్ బోనాసి రామ్ చందర్, అడ్వకేట్ హైకోర్టు మెంబర్ శ్యాం ప్రసాద్ రావు, అడ్వకేట్. శ్రీరామ్, అడ్వకేట్ పాఠశాల ప్రిన్సిపల్ సుమతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాములోరి కార్యంతో యావత్ ప్రపంచ హిందువుల జన్మ సార్థకం

- పవిత్రమైన రామ ప్రాణ ప్రతిష్టలో అందరూ భాగస్వాములు కావాలి
- కరసేవ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నామాజీ

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం చారిత్రకమని శ్రీరామ ప్రాణ ప్రతిష్ట ప్రపంచంలోని యావత్ హిందువుల జన్మ సార్థకం అని ఉమ్మడి పాలమూరు జిల్లా కరసేవా అధ్యక్షుడు నాగు రావు నామాజీ అన్నారు. రామ కార్యంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకుని ధన్యులు కావాలని కోరారు. శనివారం నారాయణపేటలోని ఆయన ఆఫిసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు రామ మందిరం నిర్మాణం కోసం ఉన్నది జిల్లా కరసెవకులు తన ఆధ్వర్యంలో 6వందల మంది కరసెవకులు అయోధ్యకు 1990,1992లో రెండు సార్లు అయోధ్యకు చేరుకుని రామ కార్యంలో పాలు పంచుకుని నేడు రామమందిరం పూర్తి అయి ఆరాధ్య దైవం శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట జరుగుతుండడంతో జన్మలకు సార్థకత చేకూరుతున్నదని అన్నారు. కరసెవ సమయంలో ఉత్తర ప్రదేశ్ ప్రజలు చూపిన ఆదరణ తనను జైలు పాలు చేసిన సంఘటనలు మరువలేనివనీ అన్నారు. రామ మందిర నిర్మాణం శతాబ్దాల కల అని అన్నారు. ఆలయం నిర్మాణం కోసం ఎంతో మంది కరసేవ చేసి ప్రాణాలు అర్పించారు. ఎట్టకేలకు దేశ ప్రజల కల ఈ నెల 22న సాకారం అవుతున్నందుకు జన్మధన్యం అయిందనీ అన్నారు. శ్రీ రామ తీర్థ ట్రస్ట్ పిలుపు మేరకు 22వ తేదీన దీపాలు వెలిగించి భజనలు చేసి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ సమావేశంలో కరసేవకులు జి.రఘువీర్ యదవ్, కమలపుర్ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ పాల్గొన్నారు.

బస్వరాజు శంకర్ను అభినందించిన మంత్రి పొన్నం

కోహెడ జనవరి 20 జనం సాక్షి:

తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మండలంలోని తీగలకుంటపల్లి గ్రామ మాజీ సర్పంచ్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్ శనివారం మర్యాద పూర్వకంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బస్వరాజు శంకర్ను అభినందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బస్వరాజు శంకర్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో సంఘాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రజక సంఘాల నాయకులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

సంగారెడ్డిలో భారత్ వికసిత్ సంకల్పయాత్ర

సంగారెడ్డి టౌన్ జనం సాక్షి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోనీ ఐబీలో శనివారం భారత్ వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ ఎం ఎస్ ఎస్ మూర్తి, డాక్టర్ శశికాంత్ ,మున్సిపల్ అధికారులు సూర్య ప్రకాష్ తోపాటు భారతీయ జనతా పార్టీ జిల్లా కోఆర్డినేటర్ కొండాపురం జగన్ ,మురళీధర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలపై భారత్ వికసిత్ సంకల్పయాత్ర ద్వారా ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్ యోజన, పేదల సొంతింటి కల సహకారం చేసేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దరఖాస్తు చేసుకోవచ్చన్నారు, అదేవిధంగా మహిళల సాధికారతకై ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా దారిద్రవేకకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచిత గ్యాస్ కలెక్షన్లను కూడా అందజేసినట్లు తెలిపారు. పీఎం ముద్ర యోజన ద్వారా రుణాలను అందిస్తున్నామని, సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా తెలంగాణలో బాలికల పేరిట 12 లక్షల ఖాతాలు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. అదే విధంగా మహిళలకు సరైన పౌష్టి ఆహారం అందించాలని దేశంతో ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా బీమా ఐదు లక్షల వరకు అందుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని, వారికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి తెలియజేస్తూ ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజల వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు జిల్లా ఐకెపి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన జిహెచ్ఎం

మల్దకల్ జనవరి 20 (జనం సాక్షి)

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారమువిద్యార్థులతల్లి దండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిహెచ్ఎం సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి వారి హాజరు వంటి విషయాలు చర్చించడం జరిగింది. పదవ తరగతి పరీక్షలకు సమయం విద్యార్థులపై ఇంటి వద్ద ప్రత్యేక శ్రద్ధ పెట్ట వలసిందిగా తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ఈనెల 29న జరగబోవు ఎస్ఎంసి ఎన్నికలకు నోటిఫికేషన్ విద్యార్థుల తల్లితండ్రుల ఓటర్ జాబితాను మండల తహశీల్దార్ హరికృష్ణ సమక్షంలో ప్రకటించారు. ఈ సమావేశములో పాఠశాల ఉపాధ్యాయులు క్రాంతి కుమార్, జాకీర్ హుస్సేన్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష రూపాయల ఎల్ఓసి లెటర్ ను అందజేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

వెల్దుర్తి జనవరి 20 జనం సాక్షి:

వెల్దుర్తి మండలం హకీంపేట్ గ్రామానికి చెందిన పి నవ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆ కుటుంబానికి లక్ష రూపాయల ఎల్ఓసి పత్రాన్ని నర్సాపూర్ క్యాంప్ ఆఫీస్ లో అందజేయడం జరిగింది. మెరుగైన చికిత్స కోసం ఈ ఎల్ ఓ సి దోహదపడుతుందని నవ్వే కుటుంబ సభ్యులు అన్నారు నిరుపేదలకు అండగా అనునిత్యం జనంలోనే ఉంటున్న సునీత లక్ష్మారెడ్డి సేవలు మరువలేవని కుటుంబ సభ్యులు అన్నారు

రేషన్ కార్డ్ ఉన్నవారు ఈకేవైసీ అప్డేట్ చేయించుకోండి

తహసిల్దార్ వరలక్ష్మి

వీపనగండ్ల, జనవరి 20 (జనం సాక్షి)

వీపనగండ్ల మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు రేషన్ బియ్యం కోసం తెల్ల కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కే.వై.సీ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా తెలంగాణ ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేస్తుందని అందులో భాగంగానే రేషన్ కార్డుల వెరిఫికేషన్ ప్రారంభించి కుటుంబ యజమానితో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి లబ్ధిదారుడు ఈ కే.వై.సీ అప్డేట్ చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఈ పాస్ యంత్ర ద్వారా రేషన్ బియ్యం ఎక్కడైనా తీసుకోవచ్చు అని జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్ తెలియజేశారు. కే.వై.సీ నమోదు త్వరగా పూర్తి చేయాలని పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్ అధికారులను మరియు రేషన్ డీలర్లను ఆదేశించారు. ఈనెల 31 వ తారీకు లోపు రేషన్ కార్డు లబ్ధిదారులు తమ పేర్లు అప్డేట్ చేసుకోవాలని తెలియజేశారు.

ఇందిరమ్మ రాజ్యం తెస్తాం

ప్రజలకు ఏం కావాలో వాటి సాధన కోసం పని చేస్తాం

- జీవో 59 ద్వారా ఆక్రమించుకున్న భూములు పేదలకు అందిస్తాం
- మేడారం జాతర కోసం రూ. 75 కోట్లు కేటాయించాం
- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి సీతక్క, పొన్నం ప్రభాకర్
- వరంగల్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

వరంగల్ బ్యూరో, జనవరి 20 (జనంసాక్షి):
ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఏం కావాలి వాటి సాధన కోసం పని చేస్తామని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారీగా చర్చ జరిగింది. అనంతరం మంత్రులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రాజెక్టులపై చర్చించాము అన్నారు.గత ప్రభుత్వ హామీలు వాటి స్టేటస్ పై అధికారులతో సమీక్ష చేశాము,ఇరిగేషన్ పై ప్రధానంగా దృష్టి సారించాము.డబుల్ బెడ్రూం స్కీమ్ సంబంధించి భారీగా బిల్స్ పెండింగ్ ఉన్నాయి అని తెలిపారు.మిషన్ భగీరథ, ఇరిగేషన్ ప్రాజెక్టులను ఎలా పూర్తి చేయాలో అధికారులతో చర్చించాము.ప్రజలకు ఏం కావాలో తెలుసుకోవడానికి ప్రజాపాలన ధరకాస్తులు తీసుకున్నాం అని మంత్రులు వివరించారు.వాటి ఆధారంగా సంక్షేమ పథకాలు అందిస్తాము. 75 కోట్ల నిధులు మేడారం జాతర కోసం కేటాయించామమరో 35 కోట్ల నిధులు విడుదల చేస్తాం.స్వంత లాభం కోసం గత ప్రభుత్వం చేపట్టిన పనుల కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటాం అన్నారు రాబోయే బడ్జెట్ లో వరంగల్ జిల్లాకి ఏం కావాలో పొందుపరుస్తాము.గత ప్రభుత్వంలో 59 జీవో ద్వారా ఆక్రమించుకున్న భూములను పేదలకు ఇస్తాం అని మంత్రులు వివరించారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఏంకావాలో వాటి సాధనకు పనిచేస్తాం.కాళోజీ కళా క్షేత్రం పదేళ్ళయినా గత ప్రభుత్వం పూర్తి చేయలేదు అన్నారు. మేము సాధ్యమైనంత త్వరలో కాళోజీ క్షేత్రాన్ని పూర్తి చేస్తాము.అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తి చేసిఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం అన్నారు.ప్రభుత్వ భూమి ఒక్క గజం కూడా వదలము.ఎవ్వరు ఆక్రమించిన వెనక్కి తీసు కుంటాము అని తెలిపారు. ప్రజలకోసం పనిచేస్తేనేపరిపాలనకు అర్థం.ప్రజల సమస్యలు తెలుసుకొని తీర్చడమే కాంగ్రెస్ లక్ష్యం.గత ప్రభుత్వంలో నియోజకవర్గాల్లో వందల కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారు.వాటికి నిధులు సమకూర్చడం భారంగా మారింది అన్నారు.ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తాము. ప్రజలకోసం అధికారులు పనిచేయాలి.ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అధికారులు రాజీ పడొద్దని సోచించాము.మేము ఇచ్చిన హామీలు తప్పకుండా నిలబెట్టుకుంటాము.సర్పంచుల సమస్యలు తప్పకుండా తీరుస్తాం.సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నారు అని వివరించారు. ఈ సమావేశంలో వరంగల్ ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కొనసాగిన ఆలయాల పరిశుభ్రత

హనుమాన్ ఆలయంలో తమిళసై శుభ్రత

భాగ్యలక్ష్మి ఆలయంలో కిషన్ రెడ్డి సతీమణి పరిశుభ్రత

హైదరాబాద్,జనవరి20(జనంసాక్షి):
అయోధ్య ప్రతిష్టాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో ఆలయాల శుభ్రత కొనసాగుతోంది. ఇప్పటికే బిజెపి నేతలు ఆలయాలను శుభ్రం చేశారు. తాజాగా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ తమిళసై ఖైరతాబాద్‌లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించి,ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం లక్ష్మణ సమేత సీతారాములను దర్శించుకున్నారు. నవగ్రహ ప్రదక్షిణ చేశారు. అలాగే పాతబస్తీ భాగ్యలక్ష్మి ఆలయాన్ని కిషన్ రెడ్డి సతీమణి శుభ్రం చేశారు. చీపురుపట్టి ఆమె ఊడ్చారు. మోడీ వల్లనే ఇవాళ అయోధ్య ఆలయం సాకారం అయ్యిందని అన్నారు. ఈ నెల 22న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో దేశంలో ఉన్న అన్ని ఆలయాను శుభ్రం చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హనుమాన్ ఆలయంలో స్వచ్ఛ అభియాన్ చేపట్టారు. అయోధ్యలో శ్రీరామమందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలను శుభ్రం చేయాలని దేశ ప్రజలను ప్రధాని మోదీ అభ్యర్థించారు. జనవరి 22 నాటికి దేశంలోని అన్ని పుణ్యక్షేత్రాలు, దేవాలయాలను శుభ్రం చేయాలని, స్వచ్ఛతా ప్రచారాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈ నెల 12న మహారాష్ట్రలోని నాసిక్‌లో పర్యటించిన ప్రధాని.. శ్రీ కాలారామ్ ఆలయాన్ని శుభ్రం చేసిన విషయం తెలిసిందే.

మేడ్చెల్ బిజెపి అధ్యక్షుడిగా హరీశ్ రెడ్డి

హైదరాబాద్,జనవరి20(జనంసాక్షి)
భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా పన్నాల హరీశ్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన నియమకానికి సంబంధించి శనివారం పార్టీ అధిష్టానం ప్రకటన విడుదల చేసింది. రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన హరీశ్‌రెడ్డికి పార్టీ నాయకులు, అభిమానులు శు భాకాంక్షలు తెలిపి అభినందించారు.

కృష్ణ ధర్మపరిషత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠా మహోత్సవ్

హైదరాబాద్‌లో నెక్లెస్ రోడ్డులో 22న నిర్వహణ

హైదరాబాద్,జనవరి20(జనంసాక్షి):
యావత్ ప్రపంచం అయోధ్య వైపు చూస్తోంది. హిందూ ప్రపంచం పండుగగా భావిస్తున్న అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని భాగ్యనగరం నడిబొడ్డన చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు కృష్ణ ధర్మపరిషత్ (ఆల్ ఇండియా) నిర్ణయించింది. పరిషత్ అధ్యక్షులు అభిషేక్ గౌడ్, కార్యదర్శి సాయిరామ్ యాదవ్, ఉపాధ్యక్షులు అనిష్ గౌడ్, కృష్ణ ధర్మ పరిషత్ ప్రధాన కార్యదర్శి శివారెడ్డి ,కార్యదర్శి అశోక్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమ వివరాలను పరిషత్ అధ్యక్షులు అభిషేక్ గౌడ్ వివరించారు. హిందూ ఐక్యత చాటేలా.. హైదరాబాద్ వేదికగా ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కృష్ణ ధర్మపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 22న హైదరాబాద్ న్లకెస్ రోడ్ లో అంబేద్కర్ విగ్రహం పక్కన, ప్రసాద్ మల్టీప్లెక్స్ సమీపంలో భారీ కార్యక్రమానికి నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, బీజేపీ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. 22న మధ్నాహ్నం 4 గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. శ్రీరామ్ పూజతో కార్యక్రమానికి అంకురార్పణ చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో భాగంగా భారీగా తరలి వస్తున్న భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని అభిషేక్ గౌడ్ వివరించారు. భక్తులను పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణంలో నిలిచిపోయేలా గణెశిష్, శ్రీరామ్, హనుమాన్ కీర్తనలు, పాటలతో భక్తిలహరి ఏర్పాటు చేసామని పేర్కొన్నారు.

రైతుకూలీల డిమాండ్లపై రైతుల ఆందోళన

కూలీరేట్లు తగ్గించాని కోరుతూ నిరసన

సూర్యాపేట జిల్లాలో వింత అనుభవం

సూర్యాపేట,జనవరి 20 (జనంసాక్షి):
వ్యవసాయ కూలీల డిమాండ్లపై రైతులు ఆందోళనకు దిగారు. కూలీరేట్లు తగ్గించుకోవాలని డిమాండ్ చేశారు. కూలీ రేట్ల తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. రైతులు ధర్నాకు దిగిన వింత పరిస్థితి సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం దొండపాడులో జరిగింది. శనివారం ఉదయం.. పొలాల్లో పని చేయటానికి వ్యవసాయ కూలీల కోసం వచ్చారు రైతులు. 400 రూపాయలు ఇవ్వాలని కూలీలు డిమాండ్ చేశారు.. దీనిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒప్పందం ప్రకారం.. 300 రూపాయలే ఇస్తామని.. అంత కంటే ఇవ్వలేం అంటూ రైతుల అడ్డం తిరిగారు. ఈ క్రమంలోనే కొంత మంది రైతులు.. పొలాల్లో పంట కోతకు వచ్చిందని.. కూలీలు లేకపోతే నష్టపోతాం అంటూ కొందరు రైతులు 400 రూపాయలు ఇవ్వటానికి సిద్ధం అయ్యారు. అయితే ధర్నా చేస్తున్న రైతులు అడ్డుకున్నారు. ఇవాళ అవసరం కదా అని 400 రూపాయలు మీరు ఇస్తున్నారు.. అదే రేటు అందర్నీ ఇవ్వమంటారు.. రేపు 500 రూపాయలు అడుగుతారు.. అప్పుడు ఏం చేస్తారంటూ కొందరు రైతులు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే రైతుల మధ్య వాగ్వాదం జరిగింది. వ్యవసాయ పనులు ప్రారంభం అయినప్పుడు ఒప్పందం ప్రకారం 300 రూపాయలు అని నిర్ణయించారని.. ఇప్పుడు 100 రూపాయలు ఎలా పెంచుతారంటూ గ్రామంలోని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో వ్యవసాయ కూలీలు, రైతుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. అన్ని ఖర్చులు పెరిగాయి 400 రూపాయలు ఇస్తేనే వస్తామని వ్యవసాయ కూలీలు.. లేదు 300 రూపాయలు మాత్రమే ఇస్తామని రైతులు పంతాలకు పోయారు. గ్రామంలోని రోడ్డుపై ధర్నాకు దిగారు రైతులు. కూలీ రేట్లు తగ్గించాలని.. 400 రూపాయలు ఇచ్చేది లేదని.. 300 రూపాయలు మాత్రమే ఇస్తామని.. మిగతా రైతులు అందరూ ఈ నిర్ణయానికి కట్టుబడాలని పిలుపునిచ్చారు.. మొత్తానికి గ్రామంలో కూలీలు, రైతుల మధ్య కూలీ రేట్ల విషయంలో వివాదం ఎంత దూరం వెళుతుందో చూడాలి...

కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యం

రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

నిజామాబాద్,జనవరి 20 జనంసాక్షి :
కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యమని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పేర్కొన్నారు. సిరికొండ మండలంలోని గడ్కోల్‌లో కప్పలవాగుపై రూ.12 కోట్లతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలతో ప్రతీ ఒక్కరికి లబ్ది చేకూరుతోందన్నారు. గడ్కోల్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తన గెలుపుకోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ అండగా ఉంటానన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, జిల్లా కార్యదర్శి వెలమ భాస్కర్‌రెడ్డి, కుందేళ్ల శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, ఎర్రన్న పాల్గొన్నారు. వాడిలో బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. బ్రిడ్జి నిర్మాణానికి రూ. 9.50 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. వానాకాలంలో వరదల కారణంగా లో లెవల్ బ్రిడ్జిపై నుంచి నీటి ప్రవాహం పెరిగి రాకపోకలకు ఆటంకం కలుగుతుండడంతో హైలెవల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నట్లు చెప్పారు. పనులు పూర్తయితే బ్రిడ్జిపై నుంచి రాకపోకలు సాగించే వారికి తిప్పలు తప్పుతాయన్నారు. వాడి సర్పంచి గంగవ్వ, మండలాధ్యక్షుడు ఆర్మూర్?చిన్న బాలరాజు, లీడర్లు శ్రీనివాస్, బొర్రన్న, లింబ్యా నాయక్పా ల్గొన్నారు. డిచ్‌పల్లి, ఇందల్వాయి మండలాల్లోని పలు హైలెవల్ బ్రిడ్జిలకు రూరల్ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. నడిపల్లి వద్ద, ఇందల్వాయి మండలం వెంగల్‌పాడ్, లింగాపూర్‌వద్ద ఆయన శంకుస్థాపన చేశారు. భూపతిరెడ్డి మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవం

అదేరోజు జెఎన్‌టియులో అవగాహన సదస్సు

ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై హాజరు

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వెల్లడి

హైదరాబాద్,జనవరి20(జనంసాక్షి):
రాష్ట్రంలో ఈనెల 25 వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం జరపడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులను, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారులను, జిల్లాల ఎన్నికల అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవాలకు –ఓటింగ్‌కు మించినదేదీ లేదు, నేను తప్పక ఓటేస్తాను అనే అంశాన్ని ఎంపిక చేశారు. కూకట్‌పల్లి జెన్‌టియు ఆడిటోరియంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈకార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరైతారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమాల్లో విద్యాసంస్థలు మొదలైనవాటిని కూడా భాగస్వాములను చేయాలని, ఉదయం 11 గంటలకు రాష్ట్ర స్థాయిలో ఎన్నికల ప్రతిజ్ఞ తీసుకునేలా ఏర్పాటు చేయాలని ప్రధాన కార్యదర్శులకు రాసిన లేఖలో కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. బూత్ స్థాయి నుంచి రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవాలను నిర్వహించాలని డీఈఓలతో సహా సంబంధిత అధికారులందరికి రాష్ట్ర అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్నికల సంఘం కార్యక్రమాలపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఆయన ఈ మేరకు మార్గదర్శకాలను జారీ చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో విద్యాలయాల్లో డిబేట్లు, డ్రాయింగ్‌లు మొదలైన వాటిలో పోటీలు, అన్ని బహిరంగ ప్రదేశాలలో పోస్టర్లు, బ్యానర్‌లను ప్రదర్శించడం, సెమినార్లు, వెబ్‌నార్లు, ప్రకటనలు, ప్రచారాలు మొదలైనవాటిని నిర్వహించడం వంటివి చేపట్లనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో పోస్టల్, రైల్వేలు, పంచాయత్ రాజ్ సంస్థల వంటి ప్రభుత్వ సంస్థలను, సామాజిక సేవా సంస్థలు, ఇతర ప్రజాసంఘాలను కూడా నిమగ్నం చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారి స్థాయిలో కొత్త ఓటర్లను సత్కరించి, వారికి కొత్త ఓటర్ ఎపిక్ కార్డులు జారీ చేయాలని, ఈ కార్యక్రమాలకు వీలైనంత ఎక్కువ ప్రచారం కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ స్టేషన్లలో కనీస సౌకర్యాలు, ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, నైతిక ఓటింగ్, ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌లవంటి వాటికి స్థానిక భాషల్లో ప్రచారం కల్పించడానికి సమాచారాన్ని సృజనాత్మకంగా అభివృద్ధి చేయాలనీ, వాట్సాప్ గ్రూపులు, ఇతర సోషల్ మీడియా వేదికల ద్వారా వాటిని ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమాల అమలుకు పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని డీఈవోలందరినీ ఆదేశించారు. ఈసమావేశంలో అదనపు సిఇఓ లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్, రోనాల్ రోస్, కలెక్టర్లు అనుదీప్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో అభివృద్ధి బిజెపి లక్ష్యం

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్

నిజామాబాద్,జనవరి 20 జనంసాక్షి :
దేశం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేయడమే బీజేపీ సంకల్పమని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. సిరికొండ మండలంలోని కొండాపూర్‌లో వికసిత్ భారత్‌సంకల్ప యాత్రలో ఆయన పాల్గొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనట్లు కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయగా, రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా నిర్వీర్యం చేసిందన్నారు. అనంతరం లొంక రామలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి, కార్యదర్శి నక్క రాజేశ్వర్, మండలాధ్యక్షుడు రాజేశ్వర్, సర్పంచ్ రమేశ్, బీసీ సెల్‌జిల్లా కార్యదర్శి రామస్వామి, ఎంపీపీ గ్దదె భూమన్న పాల్గొన్నారు. డొంకేశ్వర్ లోని గవర్నమెంట్ హైస్కూల్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ పాల్గొన్నారు. ప్రైమరీ క్లాస్ స్టూడెంట్స్ కోసం ఐఐటీ కాన్పూర్ వాళ్లు ఈ బ్యాగ్‌లను ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు చెప్పారు.పార్లమెంట్‌పరిధిలోని స్కూళ్లలో 30 వేల మంది స్టూడెంట్స్‌కు ఈ బ్యాగులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. డొంకేశ్వర్ స్కూల్‌లో ఆధునిక అటల్‌ల్యాబ్, ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

బియ్యం గింజలతో అయోధ్య నమూనా

గిన్నెస్ రికార్డ్ హోల్డర్, డాక్టర్ గుర్రం దయాకర్ ప్రతిభ

హైదరాబాద్,జనవరి20(జనంసాక్షి):
ఈ నెల 22న అయోధ్య రామ మందిరంలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ జరగనున్న నేపథ్యంలో స్వర్ణకారులు, సూక్ష్మ కళాకారులు, నేత కార్మికులు తదితరులు తమతమ కళా నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. శ్రీరాముడు, సీతాదేవి, అయోధ్య రామాలయం ఇలా తమకు తోచిన నమూనాలను రూపొందిస్తూ రామయ్యపై భక్తిని చాటుకుంటున్నారు. తాజాగా ప్రముఖ సూక్ష్మ కళాకారుడు, గిన్నెస్ రికార్డ్ హోల్డర్, డాక్టర్ గుర్రం దయాకర్ బియ్యం గింజలతో అయోధ్య రామాలయ నమూనాను రూపొందించారు. ఈ రామాలయ నమూనా రూపకల్పన కోసం డాక్టర్ దయాకర్ ఏకంగా 16 వేలకు పైగా బియ్యపు గింజలను వినియోగిం చారు. ఈ కళాఖండాన్ని దయాకర్ దేశ ప్రధాని నరేంద్ర మోదీకి అంద జేయనున్నారు. ఈ కళాఖండం రూపకల్పనపై ఆయన మాట్లాడుతూ.. 'ప్రధాని మోదీ అకుంఠిత దీక్షవల్లనే ఇప్పుడు రామాలయ నిర్మాణం జరిగింది. ఇది భారతదేశానికి గర్వకారణం. సనాతన ధర్మం గొప్పతనం. ఈ సందర్భంగా ఒక సూక్ష్మ కళాకారుడిగా, రామ భక్తునిగా ఈ కళాఖండాన్ని రూపొందిం చాను అని తెలిపారు. 16 వేలకు పైగా బియ్యపు గింజలతో రూపొందించిన ఈ కళాఖండాన్ని ప్రధాని మోదీకి అందజేస్తా. ఈ కళాఖండాన్ని తయారు చేయడానికి 60 గంటల సమ యం పట్టింది. ఇంత అద్భుతమైన కళాఖండాన్ని ఇప్పటివరకు ప్రపంచం లో ఎవరు తయారు చేయలేదు. ఈ కళాఖండాన్ని రూపొందించడం నా అదృష్టంగా భావిస్తున్నా' అని డాక్టర్ దయాకర్ చెప్పారు.

సిఎం రేవంత్ వ్యాఖ్యలు దారుణం

విదేశాల్లో రాష్ట్ర పరువు తీసిన రేవంత్
మండిపడ్డ బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్
హైదరాబాద్,జనవరి20(జనంసాక్షి):
అబద్దాల పునాదులపై సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శించారు. దావోస్‌లో ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. పెట్టుబడుల ప్రకటనల్లో కూడా రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. అబద్దానికి, అహంకారానికి నిలువెత్తు రూపం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. లండన్ వెళ్లి తెలంగాణ సీఎం పదవి విలువ తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా రేవంత్ మాట్లాడారని విమర్శించారు. కేటీఆర్‌పై రేవంత్‌రెడ్డి దుర్మార్గమైన మాటలు మాట్లాడా రని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేత మన్నె క్రిశాంక్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఐటీ ఎగుమతులను రూ.57 వేల కోట్ల నుంచి రూ.2 లక్షల కోట్లకు తీసుకెళ్లామన్నారు. ఐటీ రంగంలో 10 లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. లోక్‌సభలో అదానీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. అదే అదానీతో రేవంత్ ఎంవోయూలు కుదుర్చు కున్నారని విమర్శించారు. అదానీతో ఢిల్లీలో కాంగ్రెస్ కుస్తీ.. తెలంగాణ లో దోస్తీ అన్నట్లు ప్రస్తుం పరిస్థి ఉందని చెప్పారు. రేవంత్ తెలంగాణను అదానీకి తాకట్టు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ప్రధాని మోదీని కలిసిన తర్వాతే అదానీతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మోదీ తొత్తుగా పనిచేస్తున్న అదానీతో రేవంత్ దోస్తీ ఏందని ప్రశ్నించారు. రక్షణ రంగంలో అదానీకి అనుభవం లేదని రాహుల్ గాంధీ అన్నారని, తెలంగాణలో ఆయన డిఫెన్స్ పరిశ్రమలకు రేవంత్ అనుమతులు ఇస్తున్నారని చెప్పారు. దొంగలు దొంగలు దేశాలు పంచుకున్నట్లుగా అదానీ, రేవంత్ దోస్తీ ఉందని విమర్శించారు.

హాట్టహాసంగా ఎడ్ల బండ్ల పందాలు

పశువులే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మలు

పాల్గొన్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

చింతలమానేపల్లి జనవరి 20(జనం సాక్షి)
మండలంలోని బాబాసాగార్ గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా ఎడ్ల బండ్ల పందాలు హాట్ట హసంగా సాగాయి ఎడ్ల బండ్ల పందేల్లో గెలిచిన వారికి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు బహుమతులు ప్రధానం చేశారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పాడి పశువులే పట్టుగొమ్మలని,వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందని,యాంత్రీకరణ పేరిట పశు సంపదను నిర్లక్ష్యం చేస్తే భవిషత్తు అంధకారం అవుతుందని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కత్తెర్ల సుశీల,సుశీల్ మండల్,మాజీ జెడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, సత్పుతే తుకారాం, పవన్ పురోహిత్, నగపురే మోహన్ తదితరులు పాల్గొన్నారు.

22న శ్రీరామానుజ సర్కిల్ వద్ద అన్నదానం

హైదరాబాద్,జనవరి20(జనంసాక్షి)
అయోధ్యలో నవ నిర్మిత భవ్య మందిరంలో 22 సోమవారం నాటి అభిజిత్ లగ్నంలో శ్రీరాంలాలా విగ్రహ ప్రతిష్ఠామహోత్సవ సుముహూర్తం.. సందర్భంగా మౌలాలి శ్రీరంగగిరి గోదాట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభిషేకాలు, పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.రామచద్రుడి ఆరాధ్య దైవం శ్రీరంగనాథుడు. ఆ స్వామి మహత్తును జగత్తుకు చాటిన జగదాచార్యులు భగవద్రామానుజులు. వీరి పేరిట వెలసిన మన రామానుజ సర్కిల్లో వేయిమందికి ఆరోజు స్వామికి నివేదించిన అన్నప్రసాదాన్ని వితరణ చేయడానికి పూనుకున్నట్లు తెలిపారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి ముందు ఉదయం అక్కడే ఉన్న బృహదాంజనేయ సన్నిధిలో శ్రీ సీతారామ సమేత ఆంజనేయుడికి విశేష ఆరాధన, మన్యుసూక్తపూర్వక అభిషేకం, శ్రీమద్రమాయణాంతర్గతమైన శ్రీరామజననం, పట్టాభిషేక సర్గల పారాయణం, హనుమాన్ చాలీసా సామూహిక గానం, హారతి తదితర విశేష కైంకర్యాలు వుంటాయని తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
21 జనవరి 2024

ప్రజలకు ఏం కావాలో తెలుసుకునే ప్రయత్నం

ప్రజాపాలన దరఖాస్తులను అందుకే తీసుకుంటున్నాం

కలెక్టరేట్‌లో అభివృద్ధి పనులపై మంత్రుల సమీక్ష

హనుమకొండ, జనవరి 20 (జనంసాక్షి):
ప్రజలకు ఏం కావాలో తెలుసుకునేందుకే ప్రజాపాలన దరఖాస్తులను తీసుకున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అభివృద్ధి పనులపై నియోజకవర్గాల వారీగా చర్చించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో కలసి కలెక్టరేట్‌లో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రాజెక్టులపై చర్చించామన్నారు. ప్రభుత్వ హామీలు, వాటి స్టేటస్‌పై అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు. ప్రధానంగా ఇరిగేషన్‌పై దృష్టి సారించామన్నారు. డబుల్ బెడ్రూం స్కీమ్ సంబంధించి భారీగా బిల్స్ పెండింగ్ ఉన్నాయన్నారు. మిషన్ భగీరథ, ఇరిగేషన్ ప్రాజెక్టులను ఎలా పూర్తి చేయాలో అధికారులతో చర్చించా మన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా సంక్షేమ పతకాలు అందజేస్తామన్నారు. రూ.75కోట్లు మేడారం జాతరకు కేటాయించామన్నారు. మరో రూ.35కోట్ల నిధులు విడుదల చేస్తామని చెప్పారు. రాబోయే బడ్జెట్‌లో వరంగల్ జిల్లాకి ఏం కావాలో పొందుపరుస్తామన్నారు. గత ప్రభుత్వంలో 59జీవో ద్వారా ఆక్రమించుకున్న భూములను పేదలకు ఇస్తామన్నారు. ఇందిరమ్మరాజ్యంలో ప్రజలకు ఏం కావాలో వాటి సాధనకు పనిచేస్తామన్నారు. కాళోజీ కళాక్షేత్రాన్ని సాధ్యమైనంత త్వరలో కాళోజీ క్షేత్రాన్ని పూర్తి చేస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తి చేసి.. ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ప్రభుత్వ భూమి ఒక్క గజం కూడా వదలమన్నారు. ఎవరు ఆక్రమించినా వెనక్కి తీసుకుంటామన్నారు. మరో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజల కోసం పని చేస్తేనే పరిపాలనకు అర్థమన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొని తీర్చడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గాల్లో వందల కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. వాటికి నిధులు సమకూర్చడం భారంగా మారిందని, ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ప్రజల కోసం అధికారులు పనిచేయాలని, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రాజీపడొద్దని అధికారులకు సూచించామన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ఇరిగేషన్‌పై మేజర్‌గా, డబుల్ బెడ్రూం ఇళ్ల పరిస్థితిపై కూడా చర్చించామన్నారు. మేడారం మహాజాతరకు 105కోట్లు ఇస్తున్నామన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వానిది ఆర్భాటాలు మాత్రమేనని.. వ్యక్తిగత లాభం కోసమే పనులు చేశారని మండిపడ్డారు. నాడు మంత్రులకు కూడా గౌరవం లేదన్నారు. భూ కబ్జాలపై చర్చించినట్లు చెప్పారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం కాకుండా చూస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. వెయ్యి పశువులను తిన్న రాబంధు నీతి కథలు చెప్పినట్టు కేటీఆర్ వ్యవహారం ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లకు నిధులు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం గోష పెట్టిందన్నారు. కేటీఆర్ ఇప్పుడు సర్పంచ్‌ల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వం సర్పంచ్‌లను వేధించిందన్నారు. నిధులు మంజూరు చేయకపోవడంతో సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. త్వరలోనే సర్పంచ్‌లకు రావాల్సిన నిధులన్నీ విడుదల చేస్తామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రింగ్‌రోడ్డు

వివిధ శాఖలకు బడ్జెట్ కేటాయింపులపై సమీక్ష

వార్షిక బడ్జెట్ సన్నాహక సమావేశాల్లో భట్టి వెల్లడి

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి):
భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ఉండాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు అధికారులకు సూచించారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన 2024-25 వార్షిక బడ్జెట్ సన్నాహక సమావేశం లో వివిధ రోడ్లు, భవనాలు, రైల్వే బ్రిడ్జిలు, సినిమా పరిశ్రమకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల ప్రతిపాదనలపై ఆ శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. ఇష్టం వచ్చినట్టుగా కాకుండా క్రమ పద్ధతిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆమోదయోగ్యంగా ఉండే విధంగా ఆలైన్‌మెంట్ ఉండాలని సూచించారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, భవనాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భూసేకరణకు బ్జడెట్ లో నిధులు కేటాయించాలని, నల్గొండ, హైదరాబాద్ లో కలెక్టరేట్ల నిర్మాణాలు చేపట్టడం, రాష్ట్రంలో ఆర్వోబీలు, ఆర్ యూబీలు, వీయూబీ బ్రిడ్జల నిర్మాణానికి రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన నిధులు కేటాయించాలని అధికారులకు ఆదేశించారు. సినిమాటోగ్రఫీ అంశంపై జరిగిన చర్చలో సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కేటాయించిన భూములను కాపాడాలని అధికారులను ఆదేశించారు. సామాజిక బాధ్యతలో భాగంగా డ్రగ్స్ వంటి మహమ్మారి వ్యసనాల వ్యతిరేక ప్రచారంలో సినిమా సెలబ్రిటీలు పాల్గొనే విధంగా ఒప్పించే ప్రయత్నం చేయాలని తెలిపారు. నంది అవార్డు లపై క్యాబినెట్ లో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సినిమా టికెట్ల కంటే థియేటర్‌లో అమ్మే చిరుతిళ్లకు వందరేట్లు వసూళ్లకు పాల్పడుతున్నారని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. చిత్రపురి కాలనీలో ఎంలాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగినట్టు ఆరోపణలున్నాయని వాటిపై తగిన సమయంలో నిర్ణయం తీసుకుందామని తెలిపారు.

గోల్డ్ మెడల్ అందుకున్న గుడిసె రాజశేఖర్

ఖమ్మం ఆర్సి, జనవరి 20 (జనంసాక్షి): ఈరోజు రాజస్తాన్ లోని జైపూర్ అమిటీ విశ్వ విద్యాలయం లో మెకానికల్ ఇంజినీరింగ్ ఇటీవల పూర్తి చేసి చదువు,సాహిత్యం,సామాజిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాలుగొంటూ మంచి ప్రతిభ కనబరిచిన ఖమ్మం రూరల్ మండలం ఖమ్మం జిల్లా కాచిరాజుగూడేం గ్రామానికి చెందిన లెనిన్ శ్రీనివాస్ తనయుడు గుడిసె రాజశేఖర్ యువ కవి,కథకుడుగా ఎదుగుతున్న క్రమంలో అమిటి విశ్వవిద్యాలయంల వైస్ఛాన్సలర్ %ణతీ%.అసీమ్ చౌహాన్, జైపూర్ క్యాంపస్ వైస్ఛాన్సలర్ %ణతీ%.అమిత్ జైన్, మెకానికల్ ఇంజనీరింగ్ హెచోడి మంగల్ సింగ్ సిసోడియా, ఇంజనీరింగ్ ఇన్స్టిట్యూట్ హెడ్ ప్రో.పంకజ్ పాండే, మెకానికల్ ఫ్యాకల్టీ %ఎతీ%. రిషి దేవంగన్, దీపక్ కచాట్,అమిత్ శర్మ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత స్థాయికి చేరి సమాజానికి సేవలందించాలని కన్న తల్లి దండ్రులకు పుట్టిన గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కవులు,తపాలా ఉద్యోగులు గ్రామ ప్రజలు రాజశేఖర్ ను అభినందించారు.

మిరప సాగు రైతులను ఆదుకోవాలి- సిపిఎం

పెనుబల్లి, జనవరి 20(జనం సాక్షి)
అకాల వర్షాలకు పంటకు చీడ పీడలు పట్టి పాడైపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమా ల విట్టల్ డిమాండ్ చేశారు,శనివారం పెనుబల్లిలో సినియర్ నాయకులు తాండ్ర రాజేశ్వరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విఠల్ మాట్లాడు తూ ఈ ఏడాది మిరప పంట సాగు చేసిన రైతులకు తీరని నష్టం వాటిల్లిందని అన్నారు,పంటకు పట్టిన చీడపీడ లతో మిరప సాగు తీవ్ర నష్టాలు పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు, పెనుబల్లి మండలంతో పాటు ఇతర మండలాల్లో కూడాఈ ఏడాది మిరప సాగు గణనీయంగా పెరిగిందనిఅన్నారు,కౌలుకు తీసుకొని మిరప సాగు చేసిన రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా తయారయిందని అన్నారు, ఎకరాకు 50 వేల నుండి 70 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతుకు కనీసం కూలీల ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా వైరస్ సోకి పంట పసుపు రంగుకుమారి, ఎన్ని పురుగు మందులు వాడిన ఉపయోగం లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు, ఉపాధి హామీ పథకంపనుల ద్వారా వ్యవసాయ కూలీలకు, 200 రోజులు పని కల్పిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, చలమాల నరసింహారావు, సండే సత్యం, గుడి మెట్ల బాబు, నాగమణి , తడకమళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

టిపిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న

స్టేషన్ ఘన్ పూర్ , జనవరి 20 ,(జనంసాక్షి) :
వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధికమెజార్టీతో గెలిపించాలని టిపిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న కోరారు.నియోజకవ ర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్, నల్గొం డ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సవేశం లో భాగంగా ఎన్రోల్ కార్యక్రమంపై రివ్యూ మీటింగ్ కు ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న, స్టేషన్గన్పూర్ నియోజకవర్గం నుండి అత్యధికంగా పట్టభద్రుల ఎన్రోలింగ్ చేసేవిధంగా కృషి చేయాలని అన్నారు.అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జ్ సింగపూరం ఇందిర మాట్లాడుతూ మండలాల వారిగా ఇన్చార్జిలు,గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు,ప్రతిఒక్కరు యుద్ధ ప్రాతిపదికగా ఎన్రోల్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాల్సిందిగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, మండలాల ముఖ్య నాయ కులు, అనుబంధసంఘాల అధ్యక్షులు,గ్రామశాఖ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

జిల్లాలో పకడ్బందిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు..

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 104 మందిపై కేసు నమోదు..

రాత్రివేళలో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం... నిర్జన ప్రాంతాలలో తనిఖీలు..

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మంజిల్లా బ్యూరో, జనవరి 20 (జనంసాక్షి): బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 104 మందిపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, సిటీ పోలీస్ యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేస్తామని, బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉన్నా యన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినచట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. కమిషనరేట్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ.. రాత్రివేళలో నిర్జన ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ....వీధుల్లో సంచరించడం, ప్రజలను ఇబ్బంది పెట్టడం, వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడంఘర్షణలకు దిగడం, ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలి

ట్రాఫిక్ సి ఐ కి వినతి పత్రం

ఖమ్మం ఆర్సి,జనవరి20(జనంసాక్షి)
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో రోజురోజుకి ట్రాఫిక్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ప్రధానంగా హాస్పిటల్స్ వల్ల ట్రాఫిక్ జామ్ అయితుంది ఫుట్ పాత్స్ అన్ని కబ్జాకు గురైంది బోర్డులు షాపుల వారు వాళ్లు ఉపయోగించు కుంటున్నారు. సామాన్య ప్రజలు రోడ్డు మీద నడవాల్సి వస్తుంది సెల్లార్లన్నీ షాపులకు వినియోగించుకుంటున్నారు దీంతో పార్కింగ్ కి ప్లేస్ లేక రోడ్లపై వాహనాలు ఆపుతున్నారు ఎటువంటి పార్కింగ్ ప్లేస్ లేని వారికి పర్మిషన్ ఎలా ఇస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం ప్రశ్నించారు షాపింగ్ మాల్ వారికి పార్కింగ్ ప్లేస్ లేదు ప్రధానంగా ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్న ప్రాంతాల్లో సామాన్య ప్రజలు నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదు ఎక్కడైనా ఒక నిమిషం బండి ఆగితే కిలోమీటర్ దూరం వరకు ట్రాఫిక్ జామ్ అవుతుంది అందుకోసమే అధికారులు పుట్పాత్లను ప్రజలు నడిచే విధంగా చూడాలని సెల్లార్లు పార్కింగ్ కు ఉపయోగపెట్టాలని పార్కింగ్ ప్లేస్ లేని మాల్స్ లకు హాస్పిటల్కు పరిమిషన్ ఇవ్వద్దని ప్రజలు ఇబ్బందులను గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టాలని పార్కింగ్ కోసం ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్ భూక్య రవీందర్ జ్వాలా నరసింహారావు డి శేఖర్ ఎస్.కె రెహమాన్ ఎండి రహ్మాన్ డి సురేష్ ఎండి హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో విద్యతోనే ఉన్నత విలువలు

ఎంఐఎం పార్టీ అధినేత అసద్దుద్దీన్ ఓవైసి

తాండూరు జనవరి 20(జనంసాక్షి)
సమాజంలో విద్యతోనే ఉన్నత విలువలు లబిస్తాయని ఎంఐఎం పార్టీ అధినేత అసద్దుద్దీన్ ఓవైసి పేర్కొన్నారు. శనివారం తాండూరు పట్టణం సమద్ పంక్షన్ హాల్ లో విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీ కార్యక్రమం పట్టణ ఎంఐఎం అధ్యక్షులు హాదిషేహరి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా తాండూర్ కు విచ్చేసిన అసద్దుద్దీన్ ఓవైసికి పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఐఎం పార్టీ అధినేత అసద్దుద్దీన్ ఓవైసి హాజరయ్యరు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ చదువుతో పాటు మన సంప్రదాయాన్ని మరవద్దన్నారు. సమాజంలో విద్యతోనే ఉన్నత విలువలు లబిస్తాయన్నారు. అల్లాకృపతో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదుకోని డాక్టర్, లాయర్ తోపాటు వివిధ వృత్తులలో స్థిరపడాలన్నారు.2004లో ఎంపిగా ఉన్నానని తెలిపారు. ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆదిషేహరి జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎంఐఎం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదిషేహరి సలహాలు సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలన్నారు.అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉర్దూ మీడియం ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పన్ ఎమ్మెల్యే కౌసర్ మోహిఉద్దీన్, ఏఐఎంఐఎం కొడంగల్ అధ్యక్షులు తాండూర్ పట్టణ జన్ రల్ సెక్రెటరీ బి ఆర్ యూ నోస్ వార్డ్ కౌన్సిలర్ ఆఫ్రిన్ జెవేరియా, పి ఏ బాంబినా, సీనియర్ నాయకులు అన్వర్ ఖాన్ అబ్దుల్ హమీద్, మొహమ్మద్ అజార్ ఆమీర్ షహరి ,ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాగత నిర్మాణ బలోపేతమే లక్ష్యం

ప్రజల్లోకి వందేళ్ల ఉద్యమ ప్రస్థానం

బిజెపి మత పోకడను ఎదుర్కొండి

ఖమ్మం టౌన్, జనవరి 20 (జనంసాక్షి)
పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్ట పరుస్తూ కార్యకర్తలను కార్యోన్ముకులను చేసేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సమావేశ నిర్ణయాలను పోటు ప్రసాద్ శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 100 ఏళ్ల ప్రస్థానంలో సాధించిన విజయాలు, ఇదే సమయంలో ఎత్తుగడల వైఫల్యాలను ప్రజలకు వివరించి భవిష్యత్తులో బలమైన పార్టీగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన కార్యక్రమాలను గ్రామ గ్రామాన వివరించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందు కోసం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సభలు, సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రసాద్ తెలిపారు. పార్టీ సభ్యత్వం గీటురాయిగా కార్యాచరణ మొదలవు తుందని ముఖ్యంగా శతాబ్ది సంవత్సరం సందర్భంగా పార్టీని విస్తృత పర్చడమే లక్ష్యంగా ముందు సాగనున్నట్లు తెలిపారు. బిజెపి మత విధానాలను ప్రజల్లోకి చొప్పించి తిరిగి అధికారంలోకి రావడానికి యత్నిస్తుందన్నారు. అయోధ్య రామున్ని తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ముందుకు తీసుకువచ్చిందని ప్రసాద్ ఆరోపించారు. మత రాజకీయాలను ఎదుర్కొనేందుకు సిపిఐ కార్యకర్తలు సంసిద్ధులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజక వర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశాలతో పాటు పార్లమెంటు స్థాయి సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రసాద్ తెలిపారు. పార్టీ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వాహన నెంబర్ ను ట్యాంపరింగ్ చేసి రోడ్లపై తిరుగుతున్న వ్యక్తులపై చీటింగ్ కేసులు నమోదు

ఖమ్మంజిల్లా బ్యూరో,జనవరి20 (జనంసాక్షి)
ఉద్దేశపూర్వకంగా నంబర్ ప్లేట్ లో ఉన్న లెటర్స్ ను తొలగించి నగరంలో చక్కర్లు కొడుతున్న పలువురిపై చీటింగ్ కేసులను నమోదు చేసిన్నట్లు ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలో నిబంధనలు అతిక్రమించి నడుపుతున్న వాహనాలపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ తనిఖీలో భాగంగా నెంబరు లేకుండా, ట్యాంపరింగ్ చేసిన, రిజిస్టర్ లేని వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయిన్నట్లు తెలిపారు. మొత్తం తొమ్మిది ద్విచక్రవాహనాలు సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు రిజిస్ట్రేషన్ నంబర్ లోని టీఎస్, ఏపీ అక్షరాలతో పాటు చివరి రెండు నంబర్లు కనిపించకుండా స్టిక్కర్స్, ప్లాస్టర్స్ వేస్తున్నారని, ఇదే కాకుండా ట్రాఫిక్ పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు ముందు నంబర్ ప్లేట్ కరెక్ట్ గా ఉన్నప్పటికీ వెనుక నంబర్ ప్లేట్ మాత్రం బెండ్ చేస్తున్నారని తెలిపారు. దీంతో ట్రాఫిక్ చలానాలు జనరేట్ చేయడం పోలీసులకు తలనొప్పిగా మారిందని, ఇలాంటి రాంగ్ నెంబర్ ప్లేట్లతో రోడ్లపై ఇష్టమొచ్చినటుగా ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని పెర్కొన్నారు. నంబర్ లేని బైక్స్ పై చైన్ స్నాచర్లు నేరాలు చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కల్లూరు జనవరి 20(జనం సాక్షి):
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో సైబర్ మోసాలు ఎక్కువ అవుతున్న నేపద్యంలో సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రూరల్ సీఐ హను క్ ప్రజలను కోరారు. శనివారం కల్లూరు పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై పూదరి రఘు తో కలిసి రూరల్ సీఐ హానుక్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సైబర్ మోసాలకు పాల్పడే నేరగాళ్లు ప్రజలకు అనేక రకాలుగా ఆశలు చూపి ఆన్లైన్లో నగదు లావాదేవీలు జరుపుతూ అమాయక ప్రజలను మోసం చేస్తూ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రజలు ఆన్లైన్ మోసాలకు గురై తాము సంపాదించిన డబ్బును వృధా చేసుకోవద్దు అన్నారు. ఒకవేళ ఎవరైనా తమ డబ్బులు నేరగాళ్ల మోసాలు వల్ల ఆన్లైన్ లావాదేవీల ద్వారా పోగొట్టుకున్నట్లయితే 1930 నంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపైన, డూప్లికేట్ నెంబర్ ప్లేట్ వాడే వారి పైన సెక్షన్ 420 ప్రకారం ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ రకాల వాణిజ్యపరమైన వ్యాపారాలు, టీ స్టాళ్ళు ,హోటల్లు, కిరాణా షాపులు, వైన్ షాపు లాంటివి వ్యాపారాలు నిర్వహించే నిర్వాహకులు రాత్రి 10:00 కల్లా షాపులు క్లోజ్ చేయాలని స్పష్టం చేశారు. రాత్రిపది గంటల తర్వాత అత్యవసర సేవలు అందించే షాపులు మాత్రమే తెరిచి ఉండటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు ఎస్సై పూదరి రఘు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భారత మార్కెట్లోకి రోల్స్-రాయిస్

- ఎలక్ట్రిక్ లగ్జరీ కారు స్పెక్ట్రే
- ప్రారంభ ధర రూ.7.5 కోట్లు
- దేశీయంగా అత్యంత ఖరీదైన ఎలక్ట్రిక్ కారు ఇదే

న్యూఢిల్లీ జనం సాక్షి:

బ్రిటిష్ లగ్జరీ కార్ల దిగ్గజం రోల్స్-రాయిస్.. భారత మార్కెట్లోకి తొలి పూర్తి ఎలక్ట్రిక్ లగ్జరీ సెడాన్ కారు స్పెక్ట్రే విడుదల చేసింది. ఈ కారు ప్రారంభ ధర రూ.7.5 కోట్లు. దేశీయ మార్కెట్లో అత్యంత ఖరీదైన ఎలక్ట్రిక్ కారు ఇదే. 102 కిలోవాట్ అవర్ (కేడబ్ల్యూహెచ్) బ్యాటరీ ప్యాక్‌తో కూడిన ఈ కారు ఒకసారి చార్జింగ్‌తో 530 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. అంతేకాకుండా కేవలం 4.5 సెకన్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. 195 కేడబ్ల్యూ డీసీ ఫాస్ట్ చార్జర్‌ను ఉపయోగిస్తే 34 నిమిషాల్లో 80 శాతం బ్యాటరీ చార్జింగ్ అవుతుందని రోల్స్-రాయిస్ తెలిపింది. ఈ అల్ట్రా లగ్జరీ కారును భారత్‌లో ప్రిన్సిపల్ డీలర్‌గా ఉన్న సెలెక్ట్ కార్స్ ద్వారా రోల్స్-రాయిస్ విక్రయించనుంది. ప్రపంచంలో శరవేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అగ్రస్థానంలో ఉండటమే కాకుండా మూడో అతిపెద్ద కార్ మార్కెట్‌గా ఉందని సెలెక్ట్ కార్స్ సీఈఓ యదుర్ కపూర్ అన్నారు. ప్రస్తుతం దేశీయంగా రోల్స్-రాయిస్.. పాంథమ్, కలినాన్ ఎస్‌యూవీలను విక్రయిస్తోంది. కాగా ప్రస్తుతం ఈ కార్లను పూర్తిగా యూకే నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, దేశీయంగా భిన్న వర్గాల నుంచి ఈ కార్లకు డిమాండ్ పెరుగుతుండటంతో వెయిటింగ్ పీరియడ్ కనీసం ఆరు నుంచి ఎనిమిది నెలల వరకు ఉంటోందని కపూర్ వెల్లడించారు. స్పెక్ట్రే ఎలక్ట్రిక్ కారుకు ఇప్పటికే మంచి ఆర్డర్లు వచ్చాయని, ఈ కారు డెలివరీకి వెయిటింగ్ పీరియడ్ దాదాపు ఏడాది వరకు ఉందని తెలిపారు.

స్వల్ప లాభాల్లో కొనసాగుతున్న స్టాక్ మార్కెట్లు

ముంబయి జనం సాక్షి:

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శనివారం స్వల్ప లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో నేటి ట్రేడింగ్‌ను సూచీలు ఉత్సాహంగానే ప్రారంభించినప్పటికీ..ప్రస్తుతం కాస్త ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. ఆరంభంలో 250 పాయింట్ల పైన ట్రేడ్ అయిన సెన్సెక్స్.. ఉదయం 9.30 గంటల సమయంలో 123 పాయింట్ల లాభంతో 71,806 వద్ద కొనసాగుతోంది. అటు నిఫ్టీ 40 పాయింట్ల లాభంతో 21,662 వద్ద ట్రేడ్ అవుతోంది. నిఫ్టీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ఉండగా.. హిందుస్థాన్ యునిలివర్, విప్రో, హిందాల్కో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఓఎన్జీసీ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. సాధారణంగా స్టాక్ మార్కెట్లకు శనివారం సెలవు ఉంటుంది. కానీ ఈ రోజు పనిచేస్తాయని ఎక్స్ఛేంజీలు తెలిపాయి. దీనికి బదులుగా సోమవారం నాడు (22న) సెలవు ప్రకటించారు.

ఎల్ఐసీ నుంచి జీవన్ ధార 2 ప్లాన్

న్యూఢిల్లీ జనం సాక్షి:

జీవిత బీమా దిగ్గజం భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ) జీవన్ ధార 2 ప్లాన్‌ను మార్కెట్లోకి తెచ్చింది. ఇది వ్యక్తిగత, సేవింగ్స్, డిఫర్డ్ యాన్యుటీ ప్లాన్. కనీస ఎంట్రీ వయసు 20 సంవత్సరాలు. గరిష్ఠ ఎంట్రీ వయసు 80, 70, 65 సంవత్సరాలు. ప్రారంభం నుంచి యాన్యుటీకి అనుమతిస్తారు. సోమవారం నుంచి ఈ ప్లాన్ విక్రయానికి అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్ కింద 11 యాన్యుటీ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. ఎల్ఐసీ చైర్మన్ సిద్ధార్థ మొహంతి దీన్ని ఆవిష్కరించారు. డిఫర్‌మెంట్ సమయంలో జీవిత బీమా కవరేజీ కూడా కల్పిస్తారు. అధిక వయసుకి అధిక యాన్యుటీ రేట్లు వర్తిస్తాయి. రెగ్యులర్ ప్రీమియం, సింగిల్ ప్రీమియం అందుబాటులో ఉంటాయి. డిఫర్‌మెంట్ (పాలసీదారుడు ఎంచుకున్న మేరకు భవిష్యత్తులో బీమా పాలసీ ప్రయోజనాలు అందుకునేందుకు నిర్దేశించుకున్న సమయం) కాలపరిమితి రెగ్యులర్ ప్రీమియంలో 5-15 సంవత్సరాలు. కాగా సింగిల్ ప్రీమియంలో 1-15 సంవత్సరాలు ఉంటుంది. డిఫర్‌మెంట్ సమయంలోను, ఆ తర్వాత కూడా రుణ సదుపాయం అందుబాటులో ఉంటుంది.

విద్యుత్ 'మొక్కలు'.. గాలి, వర్షం నుంచి కరెంటు ఉత్పత్తి!



ఇళ్లల్లో అలంకారం కోసం ప్లాస్టిక్ మొక్కలను ఏర్పాటు చేసుకుంటుంటాం. అవసరమైనప్పుడు వాటితో విద్యుత్‌నూ ఉత్పత్తిచేసే సరికొత్త విధానాన్ని అమెరికా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఇందులో చిరుగాలి, వర్షపు బిందువులను ఒడిసిపట్టి, విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చు. ఇవి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే.. ఇళ్లలో కరెంటు బిల్లుల భారం తగ్గడమే కాకుండా పర్యావరణానికీ మేలు జరుగుతుంది.

ఒకే సాధనంతో..

ప్రకృతి నుంచి విద్యుత్ ఉత్పత్తికి అనేక మార్గాలు ఉన్నాయి. ఉదాహరణకు.. సూర్యుడి నుంచి వెలువడే కాంతిశక్తిని సౌర ఫలకాలతో కరెంటుగా మార్చవచ్చు. కదిలే గాలిలోని గతి శక్తిని ఒడిసిపట్టే గాలి మరలు.. దాన్ని విద్యుత్‌గా మారుస్తాయి. అయితే ఈ విధానాలన్నీ నిర్దిష్టంగా ఏదో ఒక వనరుపైనే ఆధారపడి ఉంటాయి. అంటే.. సౌరఫలకాలకు సూర్యుడి వెలుగే ఆధారం. రాత్రివేళలో అవి కరెంటును ఉత్పత్తి చేయలేవు. అలాగే.. గాలి కదలికలు అంతగా లేని సమయంలో గాలి మరల నుంచి పవన విద్యుత్‌ను రాబట్టలేం. ఈ నేపథ్యంలో ఒకే యంత్రంతో భిన్న పునరుత్పాదక వనరుల నుంచి కరెంటును ఉత్పత్తి చేసే విధానంపై అమెరికాలోని నార్త్‌ఈస్ట్‌న్ విశ్వవిద్యాలయానికి చెందిన రవీందర్ దహియా నేతృత్వంలోని పరిశోధకులు దృష్టిసారించారు. ఈ క్రమంలో వీరు గాలిలోని గతిశక్తిని ఒడిసిపట్టే ట్రిబోఎలక్ట్రిక్ నానోజనరేటర్ (టీఈఎన్‌జీ)ను, వర్షపు బిందువుల నుంచి శక్తిని గ్రహించే 'డ్రాప్‌లెట్ బేస్డ్ ఎనర్జీ జనరేటర్' (డీఈడీ)ను తయారుచేశారు. టీఈఎన్‌జీలో రెండు టెఫ్లాన్ పొరల మధ్య నైలాన్ నానోఫైబర్ల పొర ఉంటుంది. దీనికి రాగి ఎలక్ట్రోడ్లు అనుసంధానమై ఉంటాయి. ఈ పొరలు ఒత్తిడికి గురైనప్పుడు విద్యుత్‌గా ఉత్పత్తవుతుంది. డీఈజీలోనూ టెఫ్లాన్ వాడారు. దాన్ని విద్యుత్ గ్రాహక సామర్థ్యమున్న ఒక వస్త్రంతో కప్పేశారు. అది ఎలక్ట్రోడ్ల పాత్రను పోషించింది. వర్షపు బిందువులు వీటిని తాకినప్పుడు ఛార్జ్‌లో అసమతౌల్యం ఏర్పడింది. ఈ ప్రక్రియలో కరెంటు ఉత్పత్తయింది. ప్రయోగంలో టీఈఎన్‌జీతో 252 ఓల్టులు, డీఈజీతో 113 ఓల్టుల విద్యుత్ ఉత్పత్తయింది. అయితే అది కొద్దిసేపే సాధ్యమైంది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు.. టీఈఎన్‌జీపైన డీఈజీని ఉంచారు. ఆ రెండింటిని ఒక ఆకు ఆకృతిలోకి మలిచారు. దాన్ని కృత్రిమ మొక్కకు అమర్చారు. సహజసిద్ధ గాలి, వర్షాన్ని పోలిన పరిస్థితులకు గురిచేసినప్పుడు అవి 10 ఎల్ఈడీ దీపాలను వెలిగించాయి. దీన్ని మరింతగా అభివృద్ధి చేసి, భారీ వ్యవస్థగా తీర్చిదిద్దవచ్చని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. తద్వారా ప్రకృతి వనరుల నుంచి మరింత విస్తృతంగా పర్యావరణ అనుకూల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని వివరించారు.

ఇప్పట్లో వడ్డీ రేట్లు తగ్గించం..

సంకేతాలిచ్చిన ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

న్యూఢిల్లీ జనం సాక్షి

ఈ ఏడాది ద్వితీయార్థంలో కీలక వడ్డీ (రెపో) రేట్లు మళ్లీ దిగిరావచ్చన్న విశ్లేషకుల అంచనాల నేపథ్యంలో ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పట్లో రెపో రేటును తగ్గించే ప్రతిపాదనే కాదు, ఆ అంశం మా చర్చల్లో కూడా లేదని బ్లూంబర్గ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో దాస్ స్పష్టం చేశారు. రిటైల్ ధరల ఆధారిత ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తగ్గించడంపైనే ఆర్‌బీఐ ప్రధానంగా దృష్టిసారించిందన్నారు. "రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత అంతర్జాతీయంగా కమోడిటీల ధరలు అనూహ్యంగా పెరగడంతో 7.8 శాతానికి ఎగబాకిన ద్రవ్యోల్బణం.. ప్రస్తుతం ఆర్‌బీఐకి ప్రభుత్వం నిర్దేశించిన నియంత్రణ శ్రేణి 2-6 శాతంలోకి దిగివచ్చింది. కానీ మా లక్ష్యం 4 శాత"మని ఆయన పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం క్రమంగా 4 శాతం దిశగా తగ్గుముఖం పడుతున్నదని.. దీర్ఘకాలం పాటు ద్రవ్యోల్బణం 4 శాతం స్థాయికి పరిమితం కానంతవరకు రెపో రేటు తగ్గించే అవకాశాల్లేవని ఆర్‌బీఐ గవర్నర్ దాస్ సంకేతాలిచ్చారు.

మయన్మార్ నుంచి వందల్లో సైనికులు

కేంద్రాన్ని ఆశ్రయించిన మిజోరం

భారత్ పొరుగు దేశమైన మయన్మార్‌లో కొంతకాలంగా కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. మిలిటరీ పాలకులు, తిరుగుబాటు దళాలకు మధ్య పోరు జరుగుతోంది.దీంతో మయన్మార్ ఆర్మీకి చెందిన వందలమంది సిబ్బంది మిజోరం సరిహద్దుల ద్వారా భారత్‌లోకి ప్రవేశిస్తున్నారు. ఈ పరిణామాలపై ఆ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఆశ్రయించింది. వారిని తిరిగివెంటనే వెనక్కి పంపించేలా చర్యలు తీసుకోవాలని కోరింది. మయన్మార్‌లో పాలన కొనసాగిస్తోన్న మిలిటరీకి కొంతకాలంగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రజాస్వామ్య అనుకూలవాదులతో కూడిన సాయుధ బృందాలు కూటములుగా ఏర్పడి గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి. ఈ ఘర్షణల వల్ల ఇప్పటివరకు 600 మంది మయన్మార్ సైనికులు సరిహద్దులు దాటి మనదేశంలోకి ప్రవేశించారు. రెబల్ గ్రూప్ అరాకన్ ఆర్మీ తమ శిబిరాలను స్వాధీనం చేసుకోవడంతో వారంతా మిజోరంలోని లాంగ్‌ట్లాయ్ జిల్లాలో ఆశ్రయం పొందుతున్నారని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అస్సాం రైఫిల్స్ క్యాంపుల్లో వారు ఉంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రి లాల్‌దుహోమా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో చర్చించారు. 'ఆశ్రయం పొందేందుకు మయన్మార్ నుంచి ప్రజలు మనదేశంలోకి ప్రవేశిస్తున్నారు. మానవతా దృక్పథంతో మేం వారికి సాయం చేస్తున్నాం. ఆ దేశం నుంచి సైనికులు వస్తూనే ఉన్నారు. ఇప్పటికే 400 మందిని వెనక్కి పంపించేశాం' అని సమావేశం అనంతరం సీఎం మీడియాకు వెల్లడించారు. మయన్మార్‌లో పెరుగుతున్న ఉద్రిక్తతలు అస్థిరతకు దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే మిజోరం కేంద్రాన్ని అభ్యర్థించింది. మయన్మార్‌లో 2021లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూల్చి సైనిక పాలకులు అధికారాన్ని చేజిక్కించుకున్నారు. ప్రజాస్వామ్య అనుకూల గ్రూపులు పలు ప్రాంతాల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయి. ఈ క్రమంలో రెండు వర్గాల మధ్య ఘర్షణలతో దేశంలో అంతర్యుద్ధం నెలకొంది. ఈ దాడుల్లో 'త్రీబ్రదర్‌హుడ్ అలయన్స్ (టీబీఏ)' కీలక పాత్ర పోషిస్తోంది. ఇందులో మయన్మార్ జాతీయ ప్రజాస్వామ్య కూటమి సైన్యం (ఎంఎన్‌డీఏఏ), టాంగ్ జాతీయ విమోచన సైన్యం(టీఎన్ఎల్ఏ), అరాకన్ ఆర్మీ(ఏఏ) భాగస్వామ్య పక్షాలుగా ఉన్నాయి. దేశంలో అత్యంత శక్తిమంతమైన సాయుధ తిరుగుబాటు సంస్థలుగా వీటికి పేరుంది.

ఆన్‌లైన్‌లో అయోధ్య పేరిట నకిలీ ప్రసాదం..

అమెజాన్‌కు నోటీసులు

అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం జరగనున్న వేళ ఆన్‌లైన్‌లో నకిలీ ప్రసాదాల విక్రయాలు కలకలం రేపుతున్నాయి. 'అయోధ్య ప్రసాదం' పేరిట మిఠాయిలను అమ్ముతోందనే ఆరోపణలతో ఈ కామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్‌కు కేంద్రం నోటీసులు జారీ చేసింది. రామ ప్రసాదం పేరిట నకిలీ ఉత్పత్తులను విక్రయిస్తూ ఆన్‌లైన్ కస్టమర్లను అమెజాన్ తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపిస్తూ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. శ్రీరామ మందిర్ అయోధ్య ప్రసాద్, రఘుపతి నెయ్యి లడ్డూ, ఖోయా ఖోబీ లడ్డూ, అయోధ్య రామ మందిర్ అయోధ్య ప్రసాద్, దేవీ ఆవు పాలు.. ఇలా మరికొన్నింటిని అమ్ముతున్నట్లు అందులో పేర్కొంది. ఫిర్యాదుపై స్పందించిన సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) అమెజాన్‌కు నోటీసులు జారీ చేసింది. దీనిపై వారంలోగా వివరణ ఇవ్వాలంటూ గడువు ఇచ్చింది. లేదంటే వినియోగదారుల రక్షణ చట్టం-2019 ప్రకారం సంస్థపై చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ ఆరోపణలపై అమెజాన్ ప్రతినిధి ఒకరు స్పందించారు. కస్టమర్లను తప్పుదోవ పట్టిస్తున్న విక్రేతలపై చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. దీంతోపాటు రామ మందిర ప్రసాదం పేరిట ఉన్న ఉత్పత్తుల సేల్స్ ఆప్షన్‌ను తొలగించినట్లు వెల్లడించారు.

అయోధ్యకు పాక్ 'జైషే' ఉగ్ర ముఠా బెదిరింపులు

అయోధ్య జనం సాక్షి:

ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠకు ముహూర్తం సమీపిస్తున్న వేళ.. వరుసగా బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. నిన్నటికి నిన్న అయోధ్యలో విధ్వంసం సృష్టిస్తామని ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హెచ్చరించాడు. తాజాగా పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రముఠా జైషే మహ్మద్ బెదిరింపులకు పాల్పడింది. బాబ్రీ మసీదు కూల్చివేత ఘటనలను ప్రస్తావిస్తూ.. కల్లోల పరిస్థితులు ఉంటాయని హెచ్చరించింది. దీంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. అయోధ్యలో హైఅలర్ట్ ప్రకటించారు. ప్రస్తుతానికి పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, భద్రతా పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని నిఘా వర్గాలు వెల్లడించాయి. అటు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉగ్రదాడులు జరిగే ముప్పు ఉండటంతో.. ఇప్పటికే దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పేర్కొన్నారు. గతేడాది జనవరిలోనూ జైషే ఇలాంటి బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే. రామమందిర ప్రారంభోత్సవం నేపథ్యంలో అయోధ్యలో భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న ఉత్తర్‌ప్రదేశ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్).. ఇటీవల ముగ్గురు ఖలిస్థానీ సానుభూతి పరులను అరెస్టు చేసింది. ఈ నేపథ్యంలోనే పన్నూ శుక్రవారం హెచ్చరికలు పంపాడు. రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో విధ్వంసం సృష్టిస్తామని, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను హత్య చేస్తానని బెదిరించాడు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

డీప్ ఫేక్ బారిన సోనూసూద్

జాగ్రత్తగా ఉండాలని కోరిన నటుడు

ఇప్పటికే పలువురు ప్రముఖుల డీప్ ఫేక్ వీడియోల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనగా.. ఇప్పుడీ జాబితాలో బాలీవుడ్ నటుడు సోనూసూద్ చేరారు. కష్టసమయాల్లో ఎంతో మందికి ఆయన అండగా నిలిచి రియల్ హీరో అనిపించుకున్నారు. కొందరు ఆకతాయిలు ఇప్పుడు అతడి ఫేక్ వీడియోను రూపొందించి అభిమానులను డబ్బులు అడుగుతున్నారు. దీనిపై జాగ్రత్తగా ఉండాలని సోనూసూద్ తన సోషల్ మీడియా ద్వారా సూచించారు. 'కొందరు నా డీప్ ఫేక్ వీడియోను క్రియేట్ చేసి అభిమానులతో చాటింగ్, వీడియో కాల్ చేస్తూ డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నారు. చాలా మంది అమాయకులు ఆ వీడియోలో ఉన్నది నేనే అనుకొని సైబర్ నేరగాళ్ల వలలో పడుతున్నారు. ఇలాంటి వీడియో కాల్స్ వస్తే నమ్మకండి.. జాగ్రత్తగా ఉండండి' అని ఆయన కోరారు. నిజ జీవితంలో జరిగిన ఇలాంటి ఘటనల మీదే.. తాను 'ఫతే' సినిమా తీస్తున్నట్లు చెప్పారు. డీప్ ఫేక్, లోన్ యాప్స్ వల్ల జరుగుతున్న సైబర్ నేరాలను అందులో చూపించనున్నట్లు తెలిపారు. మొదట రష్మిక డీప్ ఫేక్ వీడియో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత అలియా భట్, కాజోల్, కత్రినా కైఫ్, ప్రియాంక చోప్రాల డీప్ ఫేక్ వీడియోలు ఆందోళన కలిగించాయి. తాజాగా క్రికెట్ దిగ్గజం సచిన్ కూడా దీని బారిన పడ్డారు. వీటిపై ఇప్పటికే పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వీటిని నివారించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కిష్కింధ నుంచి అయోధ్యకు చేరిన రథం

అయోధ్య జనం సాక్షి:

హనుమంతుడి జన్మస్థలిగా భావిస్తున్న కిష్కింధ నుంచి ప్రత్యేకరథం అయోధ్యకు చేరుకొంది. కర్ణాటకలోని హంపీ సమీపంలో కిష్కింధ ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలను సందర్శించుకొంటూ సీతమ్మ జన్మస్థలిగా చెబుతున్న నేపాల్‌లోని జనక్‌పురికి సైతం వెళ్లిన ఈ రథం శుక్రవారం రామయ్య సన్నిధికి చేరింది. దాదాపు వందమంది భక్తుల బృందం రాముడి చిత్రాలు ఉన్న కాషాయ జెండాలు ప్రదర్శిస్తూ, 'జై శ్రీరాం' నినాదాలు చేస్తూ ఈ రథంతోపాటు ప్రయాణించారు. "ప్రపంచం నలుమూలల నుంచి వేలాదిమంది అయోధ్యకు చేరుకొంటుంటే శ్రీరామబంటు అయిన హనుమంతుడు రాకపోతే ఎలా? మూడేళ్ల క్రితం చేపట్టిన ఈ యాత్ర ప్రాణప్రతిష్ఠకు ముందు అయోధ్యకు చేరేలా ప్రణాళిక వేసుకున్నాం" అని శ్రీ హనుమాన్ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రతినిధి అభిషేక్ కృష్ణశాస్త్రి తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
21.01.2024

ఎమ్మెల్యే మదన్మోహన్ చిత్రపటానికి పాలాభిషేకం

ఎల్లారెడ్డి (జనంసాక్షి) :ఎల్లారెడ్డి మండలంలోని వెలుట్ల పేట గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్ర పటానికి పాలభీ షేకం చేశారు ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క కు ,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాలాభిషేకం చేసారు10 కోట్ల రూపాయలు మంజూరు చేయించినందుకు వెల్లుట్ల పేటగ్రామ ప్రజలు ఎమ్మెల్యే మదన్మోహన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచ్ ఘోష్క చిరంజీవులు సొసైటి వైస్ చైర్మన్ కోరి ఏళ్ళప్పా ఘోష్క గణపతి ,హనుమాన్లు , కరిచేవుల రాజు, గౌరిశెట్టి కిషన్ సెట్ బందం భూమయ్య. పెంటఅంజయ్య బట్టి కిషన్ గౌడ్, కొట్టాల గంగారం పెంట నారాయణ కుమ్మరి సత్యనారాయణ, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

– ఉప ముఖ్యమంత్రి 'భట్టి'కి ఏఐటీయూసీ వినతిపత్రం..

గోదావరిఖని(జనంసాక్షి):ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కను సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్–ఏఐటియుసి రాష్ట్ర ప్రతినిధి బృందం కలిసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కే.రాజకుమార్తో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను జివో.22 ప్రకారం చెల్లించాలని, కోలిండియా వేతనాలను అమలు కోసం సింగరేణి యాజమాన్యంకు డైరెక్షన్ ఇవ్వాలని, 2022 సంవత్సరంలో 18 రోజుల సమ్మె సందర్భంగా ఆయన అగ్రిమెంట్ లోని పెండింగ్ అంశాలను అమలకు చర్యలు తీసుకోవాలని,కాంట్రాక్ట్ కార్మికులకు లాభాలలో వాటా ఇవ్వాలని, కార్మికులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వినతి పత్రం సమర్పించిన వారిలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి షేక్ అక్బర్ ఆలీ,అధ్యక్షులు బుర్ర తిరుపతి, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, బెల్లంపల్లి రీజనల్ కార్యదర్శి అప్రోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులకు మోక్షమెన్నడో..?

యేండ్లు గడిచిన నేటికి అందని సర్పంచుల బిల్లులు ● అభివృద్ధి పనుల కోసం అప్పులు చేసి తిప్పలపాలు

కరీంనగర్ బ్యూరో జనవరి 20 (జనంసాక్షి) : గ్రామ అభివృద్ధికి పాటుపడి అప్పులు చేసి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన యేండ్లు గడిచిన నేటి వరకు అభివృద్ధి పనులకు బిల్లులు రాలేదని మానకొండూర్ నియోజకవర్గం ,శంకరపట్నం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫోరం మండల అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి మాట్లాడుతూ... 2018లో సర్పంచ్ గా గెలిచిన శంకరపట్నం మండలంలోని 24 గ్రామపంచాయతీలలో ఆ గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ సర్పంచ్ గా సేవలందిస్తున్న ప్రతి ఒక్కరు లక్షల రూపాయలను అప్పులు చేసి గ్రామ అభివృద్ధికి పాటు పడ్డారని 2019 నుండి 2023 వరకు గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అధికారుల పర్యవేక్షణలో చేశామని ఏళ్లు గడిచినా నేటికి సర్పంచులు చేసిన పనులకు

అధికారులు బిల్లులు చెల్లించడం లేదని దీంతో మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు అప్పుల బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము 2018లో సర్పంచ్ గా గెలిస్తే అప్పటి ప్రభుత్వము చెక్ పవర్ కూడ ఆలస్యంగా సర్పంచులకు ఇచ్చిందని, ప్రస్తుతం ప్రభుత్వము అధికారులు సర్పంచ్లకు రావాల్సిన బిల్లులతోపాటు చెక్కు పవన పొడిగించి సర్పంచులకు రావాల్సిన అభివృద్ధి పనుల రూపాయలను చెల్లించేందుకు ప్రభుత్వపరంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని శంకరపట్నం మండల అభివృద్ధి అధికారిని నల్ల శ్రీవాణి రెడ్డికి శంకరపట్నం మండల సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేసినట్లు సంజీవరెడ్డి తెలిపారు. సర్పంచులు కిషన్ రావు, రవి, రాజయ్య, భద్రయ్య, వెంకటరమణారెడ్డి, మానస, అనితా శ్రీనివాస్, మల్లయ్య, సంపత్, రజిత రంజిత్ రావ్ తో పాటు పాల్గొన్నారు.

ఓటు ప్రాముఖ్యత తెలిసేలా ఓటరు దినోత్సవం నిర్వహించాలి

జనవరి 25న 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి.

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, జనవరి 20(జనంసాక్షి) ఓటు ప్రాముఖ్యత తెలిసేలా జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 25న నిర్వహించనున్న 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవం నాడు నథింగ్ లైక్ ఓటింగ్ ఐ ఓట్ ఫర్ ష్యూర్ నినాదాలతో ఓటరు ప్రతిజ్ఞను ప్రతి ఓక్కరు చేయాలని పిలుపు నిచ్చారు. భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లా, బూత్ స్థాయిలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని, రానున్న ఎన్నికలలో ప్రతిఒక్కరు వారి ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేలా ఎన్విడి థీమ్, సంబంధిత సందేశాలు పోస్టర్లు, బ్యానర్ల రూపంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ముఖ్యంగా యువత, సీనియర్ సిటిజన్లకు ఓటరు దినోత్సవ ఆవైశ్యకత తెలియజేయాలని అన్నారు. వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, థర్డ్ జెండర్లు, అట్టడుగు వర్గాలకు చెందిన వ్యక్తులను ప్రోత్సహించాలని పోలింగ్ బూత్ లలో నిర్వహించే కార్యక్రమాలలో కొత్త ఓటరుగా నమోదైన వారికి ఎపిక్ కార్డులను అందించడంతో పాటు వారిని సత్కరించాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కార్యక్రమాలను నిర్వహించి జనవరి 25న ఓటరు దినోత్సవం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ముస్లిం మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా

– చైర్మన్ సీట్ ఖాళీలో మున్సిపల్ వైస్ చైర్మన్ ని నియమించాలి.

ఆర్మూర్, జనవరి 20 (జనం సాక్షి):ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని నిజాం సాగర్ కెనల్ బ్రిడ్జి పై శనివారం రోజు ఆర్మూర్ ముస్లిం మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో గత 16 రోజుల క్రితం మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి చైర్మన్ పదవి నుండి తొలగించడంతో చైర్మన్ సీట్ ఖాళీ అయింది. దీంతో మున్సిపల్ యాక్ట్ నిబంధనల ప్రకారం చైర్మన్ను తొలగిస్తే ఆ సీట్లో వైస్ చైర్మన్ కు ఇన్చార్జ్ చైర్మన్ గా నియమించాల్సి ఉండగా ఇప్పటివరకు నియమించకపోవడాన్ని నిరసిస్తూ ఆర్మూర్ పట్టణంలోని కెనాల్ బ్రిడ్జి పై ముస్లిం మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వారు మాట్లాడుతూ, గత 16 రోజుల నుండి ఆర్మూర్ ఆర్డీవోకు, జిల్లా కలెక్టర్ కు ఎన్నిసార్లు విన్నవించిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ముస్లిం మైనార్టీ వ్యక్తి అయిన వైస్ చైర్మన్ షేక్ మున్నును ఇన్చార్జి చైర్మన్గా నియమించేందుకు కావాలని అలసత్వం వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వెంటనే మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పదవికి వైస్ చైర్మన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. తదనంతరం ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ని ఇంఛార్జి చైర్మన్ గా నియమించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.లేకుంటే పెద్ద ఎత్తున నిజామాబాద్ జిల్లాలోని ముస్లిం మైనార్టీల అందరిని కలుపుకొని జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

నష్టపరిహారం ఇంకా అందని ద్రాక్షేనా..!

జాతీయ రహదారి ఎన్ హెచ్ 563 పనులు ప్రారంభమై రెండేండ్లు గడిచినా భాదిత కుటుంబాలకు అందని నష్టపరిహారం

కరీంనగర్ బ్యూరో జనవరి 20 (జనంసాక్షి) :జాతీయ రహదారి ఎన్ హెచ్ 563 పనులు ప్రారంభమై రెండేళ్లు గడిచిన బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందకపోవడంతో నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా బాధిత రైతు చింతల సదయ్య మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం, శంకర పట్నం మండలం మోలంగూర్ శివారులో 715 సర్వే నంబర్ కు చెందిన బాధిత కుటుంబాలకు జాతీయ రహదారి నష్టపరిహారం రెండేళ్లు అవుతున్న అందలేదని, తమకు నష్టపరిహారం అందించిన తర్వాతనే పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందించిన నేటికీ తమకు నష్టపరిహారం అందించడం లేదని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని కోరారు. నష్టపరిహారం చెల్లించే వరకు తమ దీక్షను విరమించేది లేదని కరాకండిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో 715 సర్వేనెంబర్ లోని 10మంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

25న జాతీయ ఓటరు దినోత్సవం

కూడా భాగస్వాములను చేయాలని, ఉదయం 11 గంటలకు రాష్ట్ర స్థాయిలో ఎన్నికల ప్రతిజ్ఞ తీసుకునేలా ఏర్పాటు చేయాలని ప్రధాన కార్యదర్శులకు రాసిన లేఖలో కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. బూత్ స్థాయి నుంచి రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవాలను నిర్వహించాలని డీఈఓలతో సహా సంబంధిత అధికారులందరికి రాష్ట్ర అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్నికల సంఘం కార్యక్రమాలపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఆయన ఈ మేరకు మార్గదర్శకాలను జారీ చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో విద్యాలయాల్లో డిబేట్లు, డ్రాయింగ్లు మొదలైన వాటిలో పోటీలు, అన్ని బహిరంగ ప్రదేశాలలో పోస్టర్లు, బ్యానర్లను ప్రదర్శించడం, సెమినార్లు, వెబ్నార్లు, ప్రకటనలు, ప్రచారాలు మొదలైనవాటిని నిర్వహించడం వంటివి చేపట్లనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో పోస్టల్, రైల్వేలు, పంచాయత్ రాజ్ సంస్థల వంటి ప్రభుత్వ సంస్థలను, సామాజిక సేవా సంస్థలు, ఇతర ప్రజాసంఘాలను కూడా నిమగ్నం చేయాలని సూచించారు. బూత్ లెవల్ అధికారి స్థాయిలో కొత్త ఓటర్లను సత్కరించి, వారికి కొత్త ఓటర్ ఎపిక్ కార్డులు జారీ చేయాలని, ఈ కార్యక్రమాలకు వీలైనంత ఎక్కువ ప్రచారం కల్పించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ స్టేషన్లలో కనీస సౌకర్యాలు, ఈవీఎంలు, వీవీప్యాట్లు, నైతిక ఓటింగ్, ఓటరు హెల్ప్లైన్ యాప్లవంటి వాటికి స్థానిక భాషల్లో ప్రచారం కల్పించడానికి సమాచారాన్ని సృజనాత్మకంగా అభివృద్ధి చేయాలనీ, వాట్సాప్ గ్రూపులు, ఇతర సోషల్ మీడియా వేదికల ద్వారా వాటిని ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమాల అమలుకు పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని డీఈవోలందరినీ ఆదేశించారు. ఈసమావేశంలో అదనపు సిఇఓ లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్, రోనాల్ రోస్, కలెక్టర్లు అనుదీప్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

మయన్మార్ సరిహద్దు వద్ద కంచె వేస్తాం

సరిహద్దుల్లోని ప్రజలు ఎలాంటి భద్రతా తనిఖీలు లేకుండా వెళ్లే అవకాశం ఉంది. అయితే ఈ ముసుగులో వేలాదిమంది మయన్మార్ వాసులు భారత్లోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారు. దీనికి ముగింపు పలుకుతామని ఆయన వెల్లడించారు.మయన్మార్లో పాలన కొనసాగిస్తోన్న మిలిటరీ జుంటాకు కొంతకాలంగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. జుంటాకు, మూడు సాయుధ బృందాలకు మధ్య పోరు జరుగుతోంది. ఈ ఘర్షణల వల్ల ఇప్పటివరకు 600 మంది మయన్మార్ సైనికులు సరిహద్దులు దాటి మనదేశంలోకి ప్రవేశించారు. రెబల్ బృందాలు పైచేయి సాధిస్తుండటంతో పాటు తమ శిబిరాలను స్వాధీనం చేసుకోవడంతో సైనికులు మిజోరంలోని లాంగ్ట్లాయ్ జిల్లాలో ఆశ్రయం పొందుతున్నారని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సరిహద్దుల్లో స్వేచ్ఛా సంచారంపై మిజోరం ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. వారిని తిరిగివెంటనే వెనక్కి పంపించేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ క్రమంలోనే ఈ ప్రకటన వచ్చింది.

ఝార్ఖండ్ సీఎం ఇంటికి ఈడీ అధికారులు

కట్టుదిట్టమైన భద్రతతో సోరెన్ నివాసానికి వెళ్లడం గమనార్హం. వీరికి సీఐఎస్ఎఫ్ బలగాలు భద్రత కల్పించాయి. పరిస్థితిని ఎప్పటికప్పుడు ట్రాక్ చేసేందుకు బాడీ కెమెరాలను కూడా ధరించినట్లు అధికారులు వెల్లడించారు.ఈ కుంభకోణంలో సోరెన్కు సంబంధం ఉందంటూ ఈడీ తమ అభియోగాల్లో పేర్కొంది. ఆయనను ప్రశ్నించేందుకు గతంలో ఏడుసార్లు సమన్లు జారీ చేయగా.. విచారణకు సీఎం గైర్హాజరయ్యారు. 'చివరి అవకాశం'గా పేర్కొంటూ ఇటీవల ఈడీ మరోసారి సమన్లు జారీ చేసింది. వీటికి సమ్మతించిన సోరెన్.. తన కార్యాలయంలోనే వాంగ్మూలం నమోదు చేయాల్సిందిగా దర్యాప్తు సంస్థను కోరారు. ఈ క్రమంలోనే అధికారులు ఆయన ఇంటికి వెళ్లారు. కాగా.. రాష్ట్రంలో అక్రమ మైనింగ్ వ్యవహారంతో సంబంధం ఉందన్న ఆరోపణలపై సోరెన్ను గతేడాది నవంబరులో ఈడీ 9 గంటల పాటు విచారించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులోనూ ఆయనపై ఆరోపణలు వచ్చాయి. ఇప్పటివరకు ఈ కేసులో 14 మంది అరెస్టవగా, వారిలో ఐఏఎస్ అధికారి ఛవీ రంజన్ కూడా ఉన్నారు.

అల్ఫోర్స్‌లో ఘనంగా రామానామ జపం

విద్యా సంస్థల అధినేత డా.నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, జనవరి 20 (జనంసాక్షి) అయోధ్యరామ మందిరం ప్రారంభోత్సవం హిందువుల చిరకాల స్వప్నం అని ధర్మ రక్షణకు ఒక గొప్ప వేదిక అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్ మైదానం నుండి అల్ఫోర్స్ విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ అవగాహన ఊరేగింపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం వావిలాలపల్లిలోని విద్యాసంస్థల కేంద్ర కార్యాలయం వరకు కొనసాగిన ఊరేగింపు అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రాముడు ధర్మానికి మారుపేరు అని సోదరభావానికి పర్యాయపదం అని గుర్తు చేశారు. రాముడు ధర్మానికి కట్టుబడి ఉండడమే కాకుండా ఆచరించి ఆచరింపచేశారని కొనియాడారు. రాముడు దశావతారాలలో ఒకటని నీతి న్యాయానికి కట్టుబడి ఉండడమే కాకుండా తండ్రి మాటకు మర్యాద చేసి అరణ్యవాసాన్ని 14 సం.లు అనుభవించి పటాభిషిక్తుడు అయ్యాడని తెలిపారు. జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైన ధర్మ మార్గాన్ని విస్మరించ్‌కూడదని ధర్మంగా కొనసాగి నీతితో నిబద్ధదతో పనులను పూర్తి చేసి జయంగా కొనసాగాలని తెలిపారు. ఈ నెల 22న యావత్ భారతావనికి ఒక గొప్ప పండుగ అని భారతదేశ వ్యాప్తంగా ఉత్సవంగా జరుపుకుంటారని మనందరం సైతం స్వామి వారి యొక్క భవ్యమైన మందిర ప్రారంభోత్సవంలో పరోక్షంగా పాల్గొంటూ వారికి ఇష్టమైన హనుమాన్ చాలీసా పారాయణాన్ని చేసి సుఖసంతోషాలను పొందాలని ప్రారంభోత్సవ విశిష్టతను విస్తృతంగా ప్రచారం చేయాలని శనివారం రోజు నగరంలో సుమారు 400 మంది విద్యార్థులతో అవగాహన ర్యాలీని పాఠశాల పరిసరాల్లో నిర్వహించి వ్యాపింపచేశామని తెలిపారు. ర్యాలీలో భాగంగా విద్యార్థులు చేసిన జై శ్రీరాం.. జై శ్రీరాం, శ్రీరామ జయరామ జయజయరామ నినాధాలు చాలా ఆకర్షింప చేయడమే కాకుండా భక్తి భావాన్ని పెంపొందించాయని ర్యాలీ వావిలాలపల్లిలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు రామ, లక్ష్మణ, సీతా, హనుమాన్ వేషధారణలో విచ్చేసి ఆధ్యాత్మిక వాతవర్ణాన్ని రెటింపు చేశారు. విద్యార్థులు చేసిన లవకుశ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఎంపీడీసీఎల్ ఎఈ లక్ష్మన్

జుక్కల్ (జనంసాక్షి):కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజ కవర్గం లోని నిజాంసాగర్,మహమ్మద్ నగర్ మండలం లోని వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్లు ను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి కాపర్ వైర్ ను చోరీ చేస్తున్నారని ఎంపీడీసీఎల్ ఎఈ లక్ష్మన్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పొలం లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల్ లను చూసుకోవాలన్నారు. వ్యవసాయ పొలాలలో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళల్లో తిరుగుతే వెంటనే పోలీసులు, ఎంపీడీసీఎల్ ఏఈ, లైన్ మెన్ లకు సమాచారం అందించాలన్నారు. ఇందు కోసం తమ తమ ట్రాన్స్ ఫార్మర్లను చూసుకుంటూ ఉండా లన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తి రిమాండ్

వేములవాడ గ్రామీణం, జనవరి 20 (జనంసాక్షి): వేములవాడ గ్రామీణ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన లిక్కిడి దేవయ్య ను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో శనివారం రిమాండ్ కు తరలించినట్టు వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నూకలమర్రి గ్రామానికి చెందిన మూడారపు చంద్రయ్య పొలంలో అదే గ్రామానికి చెందిన లిక్కిడి దేవయ్య పశువులు పంటను తినడంతో అడగగా కులం పేరుతో దూషించినట్లు చంద్రయ్య ఫిర్యాదు చేశారు. కాగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి నిందితున్ని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

భూ ఆక్రమణలు,అక్రమ నిర్మాణాలు, అవినీతి పై ప్రభుత్వం ఉక్కుపాదం

న్యాయం కోసం ప్రజలు నిర్భయంగా ప్రభుత్వాన్ని ఆశ్రయించవచ్చు.

మానకొండూర్ ఎమ్మెల్యే , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ.

కరీంనగర్ బ్యూరో జనవరి 20 (జనంసాక్షి) కరీంనగర్ జిల్లాలోని వివిధ శాసనసభ నియోజకవర్గాలలో గత ప్రభుత్వ పాలకులు, నాయకులు ప్రజల యొక్క భూములను దౌర్జన్యంగా ఆక్రమించిన విషయం తెలిసిందే, ప్రభుత్వ స్థలాల ఆక్రమణ విషయం కానీ, ప్రభుత్వ స్థలాలలో, అర్హులైన వారి స్థలాలలో ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా చేపట్టిన అక్రమ నిర్మాణాలపై ప్రజావాణి లేదా పత్రికా మీడియా లేదా అధికారులు, ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినట్లయితే జరిగిన అక్రమాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపి బాధ్యులైన వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని ఇటీవల కరీంనగర్ పట్టణంలో జరిగిన సంఘటనలు ఇందుకు తాజా నిదర్శనమని మానకొండూర్ ఎమ్మెల్యే , కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన వారు ఏ పార్టీకి చెందిన వారైనా, ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా నిస్సంకోచంగా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వం ప్రజలకు అండగా ఉండడంతో పాటు ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి ఎనుముల రేవంత్

రెడ్డి , జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి , జిల్లా మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్, జిల్లాకు చెందిన శాసనసభ్యులుపై అంశాలపై కఠినంగా వ్యవహరిం చాలని నిర్ణయం తీసుకోవడంతోపాటు ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై సంపూర్ణ విశ్వా సంతో తమకు జరిగిన అన్యాయం, అక్రమాలపై నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కాంగ్రెస్ పక్షాన, పత్రికా ముఖంగా కోరుతున్నా మని తెలిపారు.

పూర్తయిన విద్యార్థినుల వర్క్‌షాప్..

గోదావరిఖని(జనంసాక్షి) :రామగుండం–ఎన్టీపీసీలో జీఈఎం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్షాప్ శనివారంతో పూర్తయింది.ఈ కార్యక్రమానికి రామగుండం–ఎన్టీపీసీ ఈడీ (ఆర్అండ్టీ) కేదార్ రంజన్ పాండు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈడీ జీఈఎం గర్ల్స్‌కు మార్గదర్శకులు, 5 రోజుల ఫాలో–అప్ వర్క్షాప్ గర్ల్స్‌తో సంభాషించారు.2023 జనవరి 20, 2024న సంవత్సరానికి పరస్పర చర్య ప్రధానంగా విద్యార్థులపై కేంద్రీకరించబడింది. పని, జీవిత నైపుణ్యాలు, అభిరుచులు,సెషన్‌లో చేరినప్పటి నుండి ఆసక్తులు, వారి ప్రయాణం,సాధారణ పాఠశాల నుండి సెషన్ విశిష్టత గురించి ప్రశ్నకు ప్రతిస్పందనగా ఒక విద్యార్థి వ్యక్తీకరించబడింది.జీవిత నైపుణ్యాలను నేర్చుకుంటున్నాను. అనంతరం విద్యార్థులు వివిధ నైపుణ్యాలను ప్రదర్శించారు.ఔషధ మొక్కల పరిజ్ఞానం, కళ, క్రాఫ్ట్‌లో నైపుణ్యం, బహిరంగ ప్రసంగం, అభివృద్ధి ఆత్మవిశ్వాసం.కార్యక్రమంలో జీఎం (ఆర్ఈ) అనిల్ కుమార్ వేముల, ఏజీఎం(హెచ్ఆర్) బిజోయ్ కుమార్ సిద్దర్, సీనియర్ డీఎంఎస్ సభ్యులు, హెచ్ఆర్ విభాగానికి చెందిన అనేక మంది అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దళితులను చిన్న చూపుచూస్తోంది

టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్..

టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుగా 'యాసర్ల'..

గోదావరిఖని, జనవరి 20, (జనంసాక్షి) : టీఎస్ ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా స్థాయి సమావేశం గోదావరిఖనిలో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ హాజరయ్యారు.రాష్ట్ర వ్యాప్తంగా నూతన జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా నూతన అధ్యక్షుడిగా గోదావరిఖనికి చెందిన యాసర్ల రాజుకుమార్(తిమోతి)ని నియమించారు.రానున్న రెండు మూడు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా కమిటీలను వేయాలని వంగపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. ఈ సందర్భంగా వంగపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం దళిత సంక్షేమానికి అమలు చేసిన దళితబంధు పథకాన్ని అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను చిన్నచూపు చూస్తుందన్నారు.దళిత పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సూచించారు.ఎన్నో సంవత్సరాలుగా గ్రామాలు,పట్టణాలలో రోడ్లు ఊడుస్తూ, మలమూత్రాలు ఎత్తిపోస్తూ జీవనం సాగిస్తున్న దళిత పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డప్పు, చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని, పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ, వేల సంవత్సరాల నుంచి మాదిగలు చెప్పులు కుట్టి జీవిస్తూ అంటరానివారీగా సమాజం వెలివేసిన ప్రతి భారతీయుని పాదం కందిపోకుండా చెప్పులు కుట్టి జీవిస్తున్న సేవకులు మాదిగలు మాత్రమేనన్నారు. ఎలాంటి శుభకార్యలైన, అశుభ

ఆట

షోయబ్ మాలిక్ రెండో పెళ్లి..
నెట్టింట వైరల్ అవుతున్న ఫోటోలు

పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయబ్ మాలిక్ ముచ్చట మూడో పెండ్లి చేసుకున్నాడు. కొన్నాళ్లుగా భార్య సానియా మీర్జాకు దూరంగా ఉంటున్న అతడు.. పాక్‌కు చెందిన నటి సనా జావెద్‌ను పెళ్లి చేసుకున్నాడు. తమ పెండ్లి వేడుక ఫొటోలను షోయబ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా, పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయబ్ మాలిక్ మధ్య విడాకుల వార్తల మంట ఇంకా చల్లారనే లేదు. షోయబ్ మాలిక్ మూడవ పెళ్లి ఫోటోలు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టించాయి. పాకిస్థాన్ నటి సనా జావేద్‌ను హఠాత్తుగా పెళ్లి చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. అయితే, ఫోటోలు వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో చూసిన ప్రజలు.. మొదట్లో నమ్మలేకపోయారు. ఆ ఫోటోలు నకిలీవి అని భావించారు.. వార్తలు రావడంతో అందరూ ఆశ్చర్యపోయారు. సానియా మీర్జా, షోయబ్ మాలిక్ 12 ఏప్రిల్ 2010న వివాహం చేసుకున్నారు. దీనిపై అప్పట్లో తీవ్ర దుమారం రేగింది. సానియా పాకిస్థానీని పెళ్లాడిందన్న దుమారం రేపుతోంది. షోయబ్ మాలిక్ పెళ్లి వార్త తెలిసిన వెంటనే ట్విట్టర్‌లో జనం గుమిగూడారు. యూజర్లు రకరకాల కామెంట్స్ తో నెటిజన్స్ షోయబ్ మాలిక్‌ను ఆడేసుకుంటున్నారు. వారిలో నెటిజన్ 'షోయబ్ మాలిక్ మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. లీ, కానీ బాబర్ ఆజం ఇప్పటికీ ఒంటరిగా తిరుగుతున్నాడంటూ రాసుకొచ్చాడు.

సమరానికి సై

భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు రంగం సిద్ధం

భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్టు మ్యాచ్‌లు.. మొదటి మ్యాచ్ జనవరి 25న ప్రారంభం

భారత క్రికెట్ జట్టు 2024 సంవత్సరాన్ని విజయాలతో ప్రారంభించింది. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌ను సమం చేసిన భారత జట్టు.. అఫ్గానిస్థాన్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. ఆ తర్వాత రోహిత్ సేన తదుపరి సిరీస్‌కు సిద్ధమైంది. భారత్ తన తదుపరి సిరీస్‌ని ఇంగ్లండ్‌తో ఆడనుంది. భారత క్రికెట్ జట్టు తమ తదుపరి సిరీస్‌ను ఇంగ్లండ్‌తో ఆడనుంది. ఇది ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్.భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. మొదటి మ్యాచ్ జనవరి 25-29 వరకు, రెండవ మ్యాచ్ ఫిబ్రవరి 2-6 వరకు, మూడవ మ్యాచ్ ఫిబ్రవరి వరకు. 15-19, నాల్గవ టెస్ట్ ఫిబ్రవరి 23-27, చివరి ఐదవ మ్యాచ్ మార్చి 7-11 వరకు నిర్వహించనున్నారు.భారత్ వర్సెస్ ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ హైదరాబాద్ వేదికగా జరగనుంది. రెండో మ్యాచ్ విశాఖపట్నంలో, మూడో మ్యాచ్ రాజ్‌కోట్‌లో, నాలుగో మ్యాచ్ రాంచీలో, ఐదో మ్యాచ్ ధర్మశాలలో జరుగుతాయి.

జియో యాప్‌లో భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ లైవ్ స్ట్రీమ్ అందుబాటులో ఉంటుంది. స్పోర్ట్స్ 18 నెట్‌వర్క్‌లో కూడా మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించవచ్చు. భారత్ వర్సెస్ ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లోని మొత్తం ఐదు మ్యాచ్‌లు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయి. తొలి రెండు టెస్టులకు భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), కెఎస్ భరత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), ఆర్ అశ్విన్, ఆర్ జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), అవేష్ ఖాన్.ఇంగ్లండ్ టెస్ట్ జట్టు: బెన్ స్టోక్స్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జేమ్స్ ఎమర్సన్, గస్ అట్కిన్సన్, జానీ బెయిర్‌స్టో, షోయబ్ బషీర్, హ్యారీ బ్రూక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, బెన్ ఫోక్స్, టామ్ హార్ట్లీ, జాక్ లీచ్, ఒల్లీ పోప్, ఆలీ రాబిన్సన్. జో రూట్, మార్క్ వుడ్.

ఇంగ్లండ్ తొ టెస్టు సిరీస్‌కు రింకూ సింగ్ ఎంపిక

రింకూ సింగ్ కూడా ఇంగ్లిష్ జట్టుతో ఆడేందుకు సిద్ధమయ్యాడు. ఇషాన్ కిషన్‌ను మినహాయించి, రింకూను జట్టులో చేర్చిన బీసీసీఐ.. ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగే మ్యాచ్‌కు ఇండియా ఏ జట్టును ప్రకటించింది. జనవరి 25 నుంచి హైదరాబాద్‌లో భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో ఇప్పటికే ఇండియా ఏ, ఇంగ్లండ్ లయన్స్ మధ్య అనధికారిక టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభమైంది. తొలి మ్యాచ్ జనవరి 17న అహ్మదాబాద్‌లో ప్రారంభమైంది. ఈ సిరీస్‌లో మరో 2 మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా, బీసీసీఐ జట్టును ప్రకటించింది.%దీజజ×% పురుషుల సీనియర్ సెలక్షన్ కమిటీ జనవరి 19, శుక్రవారం సిరీస్‌లోని రెండవ, మూడవ మ్యాచ్‌ల కోసం జట్టును ప్రకటించింది. ఈ రెండు మ్యాచ్‌లకు అభిమన్యు ఈశ్వరన్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. అయితే, ఈ సిరీస్‌లో కొద్ది మంది ఆటగాళ్లు మాత్రమే ప్రవేశించారు. ఇందులో అత్యంత ప్రాచుర్యం పొందిన పేరు రింకూ సింగ్. టీమ్ ఇండియా ఈ వర్ధమాన తుఫాన్ బ్యాట్స్‌మెన్ మూడో మ్యాచ్‌కి ఎంపికయ్యాడు.

ఇంగ్లండ్ జట్టులో అన్‌క్యాప్డ్ స్పిన్నర్
షోయబ్ బషీర్ చోటు

అనుభవజ్ఞుడైన జాక్ లీచ్ భారత పర్యటనకు వచ్చే ఇంగ్లండ్ జట్టుకు ప్రధాన స్పిన్నర్‌గా వ్యవహరించనున్నాడు. అదే సమయంలో, 20 ఏళ్ల అన్‌క్యాప్డ్ ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్‌పై కూడా ఓ కన్నేసి ఉంచనున్నట్లు మాంటీ పనేసర్ చెప్పుకొచ్చాడు. మాంటీ పనేసర్ 2012లో భారత్‌లో టెస్ట్ సిరీస్‌ను 2-1తో గెలుచుకున్న ఇంగ్లీష్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. జనవరి 26 నుంచి హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది.భారత్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లండ్ 16 మంది సభ్యులతో కూడిన జట్టులో అన్‌క్యాప్డ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ చోటు దక్కించుకున్నాడు. షోయబ్ బషీర్ ఈ ఏడాది జూన్‌లో 19 సంవత్సరాల వయస్సులో తన ఫస్ట్-క్లాస్ అరంగేట్రం చేశాడు. చెమ్స్‌ఫోర్డ్‌లో సర్ అలెస్టర్ కుక్‌తో అగ్ని పరీక్షను ఎదుర్కొన్నాడు. సోమర్‌సెట్‌కు తొలిరోజు వికెట్లు పడనప్పటికీ, అతని నియంత్రణ, స్వభావం ఇంగ్లండ్ స్కౌట్స్‌తో సహా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అంచెలంచెలుగా వచ్చిన అవకాశాలతో చాలాసార్లు తానేంటో నిరూపించుకున్నాడు.

రంజీలో తిలక్ వర్మవరుసగా 2వ సెంచరీ

సిక్కింతో జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు తరుపున 4వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ తిలక్ వర్మ 111 బంతులు ఎదుర్కొని 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 103 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.దీంతో పేలవ ఫాంతో టీమిండియా నుంచి ఔటైన ఈ హైదరాబాదీ వరుసగా రెండు సెంచరీలతో మరలా ఫాంలోకి వచ్చాడు. ప్రస్తుతం జరుగుతున్న రంజీ ట్రోఫీ 2024 సీజన్‌లో హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తున్న ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ తిలక్ వర్మ ఈ ఎడిషన్‌లో వరుసగా రెండో సెంచరీని సాధించాడు. ఈ ఏడాది రంజీ ట్రోఫీలో భాగంగా హైదరాబాద్ జట్టు సిక్కింతో మూడో మ్యాచ్ ఆడుతోంది. ఈ మ్యాచ్‌లో సిక్కిం జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 79 పరుగులకే ఆలౌటైంది. దీంతో తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ జట్టు 463 పరుగులకు ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. సిక్కింతో జరిగిన ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు తరుపున 4వ నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ తిలక్ వర్మ 111 బంతులు ఎదుర్కొని 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 103 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతనితో పాటు, తన్మయ్ అగర్వాల్ కూడా హైదరాబాద్ తరపున 137 పరుగుల అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడగా, రాహుల్ సింగ్ 83 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. తద్వారా సిక్కింపై తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా భారీ ఆధిక్యాన్ని కొనసాగించింది .రంజీలో తిలక్ వర్మ ప్రదర్శన గురించి మాట్లాడితే, ఈ సీజన్‌లోని మొదటి మ్యాచ్‌లో అంటే నాగాలాండ్‌పై తిలక్ 100 పరుగుల అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన టీ20 సిరీస్‌కు భారత జట్టులో భాగంగా తిలక్ రెండో రంజీ మ్యాచ్ ఆడలేకపోయాడు. ప్రస్తుతం రంజీల్లో సెంచరీ బాదిన తిలక్ వర్మ.. భారత టీ20 జట్టులో మిడిల్ ఆర్డర్ లో నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు.

విదేశాల్లో భారీ కలెక్షన్లు

వసూళ్లలో టాప్ 5 కిచేరిన 'హను-మాన్'

తెలుగు సినిమాకి విదేశీ మార్కెట్ ఇప్పుడు చాలా కీలకం అయింది. ముఖ్యంగా అమెరికాలో వున్న తెలుగు ప్రేక్షకులు తెలుగు సినిమాలని విపరీతంగా ప్రోత్సహిస్తారు. అందులోకి ఆ సినిమా బాగుంటే, ఇక ఆ సినిమాకి కాసుల వర్షమే కురుస్తుంది అక్కడ. సంక్రాంతి పండగకి తెలుగు సినిమాలు నాలుగు విడుదలయితే, అందులో చిన్న సినిమా అయిన 'హనుమాన్' సంచలనం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించిన ఈ సినిమా లో తేజ సజ్జ కథానాయకుడు, నిరంజన్ రెడ్డి నిర్మాత.ఈ సినిమా ఇప్పుడు ఇంకో చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు విడుదలైన తెలుగు సినిమాలలో ఈ చిన్న సినిమా అయిన 'హనుమాన్' ఎక్కువ కలెక్షన్స్ చేసిన మొదటి ఐదు సినిమాల్లో ఒకటిగా చేరింది. ఇది మొత్తం చలన చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు విడుదలైన సినిమాలన్నిట్లో ఐదో సినిమాగా నిలిచింది అంటే, ఈ 'హనుమాన్' ఒక చరిత్ర సృష్టిస్తోంది అనే చెప్పాలి. మొదటి నాలుగు సినిమాలు పెద్ద నటులు, పెద్ద దర్శకులు, పెద్ద బ్జడెట్ సినిమాలు కావటం, వారితో పోలిస్తే పోలిస్తే 'హనుమాన్' లాంటి చిన్న సినిమా వాటి పక్కన ఉండటం నిజంగా ఒక అద్భుతమే అని చెప్పాలి. విదేశీ మార్కెట్ లో బాక్స్ ఆఫీస్ దగ్గర ఎక్కువ కలెక్షన్స్ పొందిన మొదటి నాలుగు సినిమాలు వరసగా బాహుబలి 2, ఆర్ఆర్ఆర్, సలార్, బాహుబలి 1 కావటం విశేషం. ఇప్పుడు ఐదో సినిమాగా 'హనుమాన్' చేరటం ఒక చరిత్ర, అద్భుతం. ఈ సినిమా ఇంకా నడుస్తోంది, ఇంకా ఎక్కువ కలెక్టు చేసే అవకాశాం కూడా వుంది.

దేవరతో పోటీ పడనున్న అక్షయ్ సినిమా

బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్ , టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బడే మియాన్ చోటే మియాన్' .ఈ సినిమాకు అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహిస్తుండగా.. మానుషి చిల్లర్, సోనాక్షి సిన్హా కథనాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫస్ట్ గ్లింప్స్ ఆకట్టుకుంటుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్‌తో పాటు రిలీజ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాను రంజాన్ కానుకగా ఏప్రిల్ 10న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీనితో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్ గన్స్ పట్టుకోని ఫూల్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తున్నారు. ఇక ఈ సినిమా టీజర్‌ను రిపబ్లిక్ కానుకగా జనవరి 24న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అయితే మరోవైపు రంజాన్ కానుకగా టాలీవుడ్ నుంచి మరో పాన్ ఇండియా సినిమా రిలీజ్ కాబోతుంది.

పెళ్లి చేసుకోబోతున్న సొనారికా

జనంసాక్షి సినిమా

సొనారిక భదోరియా 'మహాదేవ్' అనే పౌరాణిక సీరియల్ లో శివుడు భార్య పార్వతి పాత్రలో కనిపించి టీవీ ప్రేక్షకులకు ఎంతో సుపరిచితం అయింది. ప్రతి ఇంట్లోనూ ఆమె పేరు తెలియని వారుండరు అంటే అతిశయోక్తి కాదు, ఎందుకంటే ఆ పౌరాణిక సీరియల్ అంతగా విజయం సాధించింది. ఆ తరువాత సొనారిక తెలుగు సినిమా ప్రేక్షకులకి కూడా పరిచయం అయింది. మంచు విష్ణు, రాజ్ తరుణ్ నటించిన 'ఈడో రకం ఆడో రకం' సినిమాలో సొనారిక ఒక కథానాయకురాలిగా నటించింది. అంతకు ముందు నాగ శౌర్య కథానాయకుడిగా నటించిన 'జాదూగాడు' సినిమాతో కథానాయకురాలిగా తెలుగు తెరకి పరిచయం అయింది. బెల్లంకొండ శ్రీనివాస్ కథానాయకుడిగా నటించిన 'స్పీడున్నోడు' సినిమాలో కూడా కథానాయకు రాలిగా నటించింది. కానీ ఆ తరువాత ఎందుకో ఆమెకి తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు, మళ్ళీ ముంబై వెళ్ళిపోయింది. 2022లో సొనారిక తన ప్రియుడు, వ్యాపారవేత్త అయిన వికాస్ తో నిశ్చితార్థం చేసుకుంది, కానీ వివాహం ఎప్పుడు చేసుకుంటుంది అనే విషయం మాత్రం అప్పుడు చెప్పలేదు. అయితే ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం, ఆమె తన వివాహం ఫిబ్రవరి 18న చేసుకోబోతున్నట్టుగా తెలుస్తోంది. అప్పుడెప్పుడో నిశ్చితార్థం చేసుకున్న సొనారిక పెళ్లి ఇప్పుడు చేసుకోవాలని అనుకోవడం ఆసక్తికరం. అయితే వాళ్ళిద్దరి సామాజిక మాధ్యమాల్లో ఈ ఇద్దరూ కలిసి వున్న ఫోటోలు చాలానే పోస్ట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులు కోరిక మేరకి ఈ ఇద్దరూ ఇక వివాహం బంధంలోకి అడుగుపెట్టాలని భావించినట్టుగా తెలుస్తోంది. అందుకే ఫిబ్రవరిలో పెళ్లి ముహూర్తం ఖరారు చేసుకున్నట్టుగా తెలుస్తోంది. ఫిబ్రవరి 18న రాజస్తాన్ లో ఈ వివాహం జరగనుందని, దీనికి దగ్గర బంధుమిత్రులు, సన్నిహితు లు మాత్రమే హాజరువతారని సమాచారం. రాజస్తాన్ లోని రణతంబో ర్‌లోని సవాయ్ మాధోపూర్‌లో ఘనంగా వీరి వివాహ వేడుక జరగనుందని అంటున్నారు.

నాని సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులు పొందిన దిల్ రాజు

నాని నటిస్తున్న 'సరిపోదా శనివారం' షూటింగ్ జరుగుతోంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రియాంక మోహన్ కథానాయికగా నటిస్తోంది. ఇందులో ప్రముఖ తమిళ నటుడు ఎస్ జె సూర్య విలన్ పాత్రలో కనపడతారు. డీవీవీ దానయ్య దీనికి నిర్మాత. శనివారంనాడు ఈ సినిమా గురించి ఒక ముఖ్యమైన వార్త ఈరోజు విడుదల చేశారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు, అతని సోదరుడు శిరీష్ నిర్మాణ సంస్థ అయిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ 'సరిపోదా శనివారం' సినిమా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డిస్ట్రిబ్యూషన్ హక్కులు తీసుకున్నట్టుగా సామజిక మాధ్యమం వేదికగా ప్రకటించింది. శనివారం కావటంతో ఈ సినిమా టైటిల్ కూడా అలాగే ఉండటంతో ఈరోజు ఈ ప్రకటన రావటం ఆసక్తికరం. ఇలా సినిమా నిర్మాణంలో ఉండగానే థియేటర్ హక్కులు కొనుక్కోవటం పరిశ్రమలో ఒక చర్చగా నడుస్తోంది.

విజయ్ సరసన తృప్తి దిమ్రి ?



లైగర్ డిజాస్టర్ తర్వాత రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఓ సాలిడ్ సక్సెస్ కోసం ఎంతగానో ప్రయత్నిస్తున్నాడు. గత ఏడాది వచ్చిన 'ఖుషి' ఆ రేంజ్ సక్సెస్ ని అందించలేకపోయింది. ఫ్యామిలీ లవ్ ఎంట్టంల్గ÷నర్ గా రూపొందిన ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద ఫరవాలేదనిపించింది. కానీ రౌడీ హీరో నుండి ఫ్యాన్స్ మాత్రం బ్లాక్ బస్టర్ ఆశిస్తున్నారు. అందుకే ఈసారి పవర్ఫుల్ పోలీస్ పాత్రతో ప్రేక్షకులు ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. విజయ్ దేవరకొండ ప్రస్తుతం రెండు సినిమాలకు కమిట్ అయ్యాడు. అందులో జెర్సీ మూవీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్ ఒకటి. ఇందులో విజయ్ దేవరకొండ కానిస్టేబుల్ పాత్రలో కనిపించనున్నాడు. ఇక ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన శ్రీ లీలను హీరోయిన్గా తీసుకున్నారు. ఎప్పుడో మొదలవ్వాల్సిన ఈ మూవీ షూటింగ్ శ్రీ లీల వల్లే ఆలస్యం అయ్యింది. శ్రీలీలా వరుస సినిమా షూటింగ్స్ తో బిజీగా ఉండడంతో ఈ ప్రాజెక్టు కోసం డేట్స్ కేటాయించలేకపోయింది. దాంతో ఈ ప్రాజెక్టు సెట్స్ పైకి వెళ్లకుండా వాయిదా పడుతూ వచ్చింది. ఈ క్రమంలోనే విజయ్ దేవరకొండ సినిమా నుంచి శ్రీలీల తప్పుకుందని, తన ప్లేస్‌లో రష్మిక మందనని తీసుకున్నారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. కానీ అందులో ఎలాంటి వాస్తవం లేదని మూవీ టీం క్లారిటీ ఇచ్చింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ ప్రాజెక్టు నుంచి నిజంగానే శ్రీలీలా తప్పుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆమె స్థానంలో యానిమల్ మూవీలో సెకండ్ హీరోయిన్ గా నటించిన బాలీవుడ్ బ్యూటీ తృప్తి దిమ్రి తో పాటూ 'సప్త సాగరాలు దాటి' హీరోయిన్ రుక్మిణి వసంత్ లను మూవీ టీం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. యానిమల్ మూవీలో కనిపించింది కాసేపే ఆయన తన గ్లామర్ ట్రీట్ తో కుర్రకారును విపరీతంగా ఆకట్టుకుంది తృప్తి దిమ్రి. ఈ సినిమా తర్వాత సోషల్ మీడియాలో నేషనల్ క్రష్ గా మారిన ఈ ముద్దుగుమ్మని ఇప్పుడు హీరోయిన్ గా తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈమెతో పాటు 'సప్త సాగరాలు దాటి' సినిమాలో తన న్యాచురల్ యాక్టింగ్ తో ఆకట్టుకున్న రుక్మిణి వసంత్ ను కూడా మరో ఆప్షన్ గా పెట్టుకున్నారట. మరి ఈ ఇద్దరిలో విజయ్ దేవరకొండ సరసన ఎవరు నటిస్తారనేది త్వరలోనే తెలియనుంది. కాగా మార్చిలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానున్నట్లు సమాచారం. ఇక ప్రస్తుతం విజయ్ దేవరకొండ పరశు రామ్ దర్శకత్వంలో నటిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' షూటింగ్ చివరి దశలో ఉంది. గీత గోవిందం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనా నెలకొన్నాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
21 జనవరి 2024

ఇరిగేషన్, పరిశ్రమలు, ఉపాధి అంశాలపైనా ప్రత్యేక దృష్టి

- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ ఇంఛార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ
- గంజాయి, మత్తు పదార్థాల సరఫరాను అరికట్టాలి : రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 20(జనం సాక్షి): వెనకబడిన నాగర్ కర్నూల్ జిల్లాలో విద్యా, వైద్యం తో పాటు, ఇరిగేషన్, పరిశ్రమలు, ఉపాధి అంశాల పై ప్రత్యేక దృష్టి సారిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ ఇంఛార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం ఉదయం రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా ఐడీఓసి ప్రజావాణి హాల్ లో ఆయా ప్రభుత్వ శాఖల పనితీరు, సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా వెనుకబడిన జిల్లా కాబట్టి ఇక్కడ విద్యా, వైద్య రంగాలతో పాటు ఇరిగేషన్, పరిశ్రమలు, ఉపాధి రంగాల పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమీక్ష సందర్భంగా ఆయా శాఖల పరంగా జిల్లాలో ఉన్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యల పై చెప్పాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులను సజావుగా ఆన్లైన్ చేసే ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. ఇరిగేషన్ అధికారి వివరణిస్తూ రిగేషన్ శాఖ అధికారి వివరిస్తూ మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4.51 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాల్సి ఉండగా నిధుల కొరత, భూసేకరణ సమస్యల కారణంగా కేవలం 2.38 లక్షల ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందిస్తున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. పూర్తిస్థాయిలో సాగు నీరు అందించకపోవడానికి గల కారణాలను ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో సాగు నీరు ఇవ్వడానికి మరో 387 కోట్ల నిధులు అవసరం ఉందని, అందులో 350 కోట్లు భూసేకరణను చెల్లించాల్సి ఉందని తెలిపారు. తక్షణం 38 కోట్ల నిధులు విడుదల చేస్తే పనులు నడుస్తాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి తక్షణం 38 కోట్ల నిధులు విడుదలకు కృషి చేస్తానన్నారు. అచ్చంపేట ప్రాంతంలో ఒక ట్రామా యూనిట్ ఏర్పాటు చేయాలని, ఏరియా ఆసుపత్రికి తగిన సిబ్బంది, నిధులు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం ఎక్సైజ్ శాఖ పై చర్చించారు. జిల్లాలో బెల్ట్ షాపులను గురించి పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారిని ఆదేశించారు. బెల్ట్ షాపుల వల్ల చాలా మంది తాగుడుకు బానిసలు కావడమే కాకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారన్నారు.

గంజాయి, మత్తు పదార్థాల సరఫరాను అరికట్టాలి : రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

గంజాయి, మత్తు పదార్థాలు విద్యార్థులకు సరఫరా అవుతుందని రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టడానికి వెంటనే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ ను సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కూచకూళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కూచకూళ్ల రాజేష్ రెడ్డి, కసి రెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ శాంత కుమారి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్, లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె సీతారామ రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట ఆసుపత్రిని సందర్శించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.

అచ్చంపేట, జనవరి 20 (జనంసాక్షి) : రాష్ట్ర వైద్య, ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం నాడు అచ్చంపేట నియోజకవర్గం లో నిర్మించిన ఏరియా హాస్పిటల్ ను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణతో కలిసి అకస్మికంగా సందర్శించారు. ఏరియా హాస్పిటల్ లో ఎమర్జెన్సీ వార్డు ,క్యాజువాలిటీ, డయాలసిస్ వార్డు లను పరిశీలించారు. అనంతరం ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్లు వైద్య సిబ్బంది లతో మాట్లాడారు.

వైద్య కళాశాల విద్యార్థులకు సకాలంలో మౌలిక వసతులు సమకూర్చాలి

- అధికారులను ఆదేశించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 20(జనం సాక్షి): వైద్య కళాశాలకు సంబంధించి వచ్చే అకాడమిక్ సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సకాలంలో మౌలిక వసతులు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ ఇంఛార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లాలోని వైద్య కళాశాల, మెడికల్ కళాశాలలను రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లాలోని శాసన సభ్యులు , జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. వైద్య కళాశాల నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించారు. ఎప్పటిలోగా భవనం పూర్తి అవుతుంది ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. జిల్లా కలెక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ తో సమన్వ యం చేసుకొని టి.ఎస్.ఎం. ఐ.డి.సి, ఇంజనీరింగ్ అధికా రులు సమన్వయం చేసుకుంటూ కళాశాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలన్నారు. మెడికల్ కళాశాల విద్యార్థులతో ముచ్చటించారు. రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక శాసన సభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులు డా. వంశీ కృష్ణ, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ శాంత కుమారి, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

జలాశయాలలో సోలార్ కేంద్రాలు వద్దు!

- 'తెలంగాణ ఫిషరీస్ సొసైటీ' అభ్యంతరం

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : రాష్ట్రంలోని జలాశయాలన్నింటిలో సౌరశక్తి ఆధారంగా నీటిపై తెలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనలను బెషరతుగా విరమించుకో వాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రతిపాదనల వల్ల రాష్ట్రంలో లక్షలాదిమంది మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని "తెలంగాణ ఫిషరీస్ సొసైటీ" వ్యవస్థాపక అధ్యక్షులు, "తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్" మాజీ చైర్మన్ శ్రీ పిట్టల రవీందర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గురువారంనాడు "పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ" (రెడ్ కో) కార్యకలాపాలపై నిర్వహించిన సమీక్ష సమావేశం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జలాశయాలలో నీటిపై తేలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడాన్ని "తెలంగాణ ఫిషరీస్ సొసైటీ" తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఒక ప్రకటనలో ఆక్షేపించారు. గతంలో కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఎంపిక చేసిన జలాశయాలలో నీటిపై తేలియాడే సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాలని ప్రతిపాదించిందని అయితే అందువల్ల ఉత్పన్నమయ్యే సామాజిక మరియు పర్యావరణ సంబంధమైన సమస్యలపై తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యక్తం చేసిన అభిప్రాయాలను మన్నించిన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సదరు ప్రతిపాదనలను పక్కకు పెట్టిందని పిట్టల రవీందర్ ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. ప్రకృతిలో అందుబాటులో ఉన్న పునరుత్పాదక ఇంధన వనరులను మానవ సంక్షేమానికి వినియోగించుకునే విషయంలో తెలంగాణ ఫిషరీస్ సొసైటీ కి ఎలాంటి అభ్యంతరాలు లేనప్పటికీ రిజర్వాయర్లలో సౌర విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల మత్స్యకారుల జీవనోపాధికి తీవ్రమైన ఆటంకాలు తలెత్తే ప్రమాదాన్ని నిలువరించడం కోసం మాత్రమే తాము ఈ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నట్లు శ్రీ పిట్టల రవీందర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సుమారు 130 రిజర్వాయర్లలో సుమారు రెండు లక్షల మంది మత్స్యకారులు తమ జీవనోపాధిని పొందుతున్నారని ఈ రిజర్వాయర్లలో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల ఈ మత్స్యకారుల చేపల వేటకు తీవ్రమైన ఆటంకాలు తలెత్తుతాయని, రిజర్వాయర్లలో సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు ఉపయోగించే సోలార్ ప్లేట్లు జలాశయం లోని అతి ముఖ్యమైన ప్రాంతాలలో ఆవరించి ఉండటం వల్ల ఆయా ప్రదేశాలలో చేపల వేటను నిషేధిస్తారని, ఈ పరిణామాలు మత్స్యకారుల జీవన స్థితిగతుల పైన ఆదాయ వనరుల పైన సామాజిక భద్రత పైన ప్రతికూల ప్రభావాలను తీవ్రస్థాయిలో చూపిస్తాయని ఆయన తన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామిక పరిపాలన మరియు ప్రజా పాలనను అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము, ఆ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అత్యధిక జనాభా సంఖ్యను కలిగి ఉన్న మత్స్యకార సామాజిక వర్గాలకు ఇబ్బంది కలిగించే ఇట్లాంటి ఆలోచనలు ముందుకు తీసుకు రావడం తీవ్ర అభ్యంతరకరమని శ్రీ పిట్టల రవీందర్ ఆక్షేపించారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో చేపల పెంపకం మీద ఆధారపడిన లక్షలాదిమంది మత్స్యకారుల జీవనోపాధికి విఘాతం కలిగించే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన ఈ ప్రకటనలో డిమాండ్ చేశారు.

హైకోర్టుకు వర్సిటీ భూములను కేటాయించవద్దు

- జీవో నెం.55 ను రద్దు చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్
- అంగుళం భూమిని కూడా పోనివ్వద్దని విద్యార్థులకు పిలుపు

హైదరాబాద్, జనవరి 20 (జనంసాక్షి) : వ్యవసాయ,ఉద్యానవన వర్సిటీలకు చెందిన 100 ఎకరాల భూమిని కొత్త హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తూ ఇచ్చిన జీవో నం.55ను ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ఎదుట 12 రోజులుగా శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రపంచానికి అన్నం పెట్టే రైతాంగానికి నూతన వంగడాలను సృష్టించి, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వ్యవసాయ శాస్త్రవేత్తలను అందించిన వర్సిటీ భూముల్లో హైకోర్టు నిర్మాణం చేపడితే వర్సిటీ బయోడైవర్సిటీ దెబ్బతిని,అరుదైన పక్షులు, జంతువులు, వృక్ష జాతులు ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రభుత్వం వర్సిటీ భూములను బలవంతంగా గుంజుకోని, హైకోర్టు కేటాయించడమంటే వ్యవసాయరంగాన్ని తుంగలో తొక్కి, గ్రామీణ ప్రాంత యువతను విద్యకు దూరం చేయడానికి ప్రభుత్వం పన్నిన కుట్రగా విమర్శించారు. ప్రభుత్వం జీవో నెం.55 ను రద్దు చేసి, ఇతర ప్రభుత్వ భూముల్లో హైకోర్టును నిర్మించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి వర్సిటీ భూములను వెనక్కి ఇచ్చేయాలని, లేదంటే విద్యార్థులకు సంఘీభావంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం భూముల కేటాయింపును నిరసిస్తూ ఆగ్రో బయోడైవర్సిటీలో విద్యార్థులతో కలిసి మొక్క నాటారు.

కాళోజీ కళాక్షేత్రం పనులు వేగవంతం చేయాలి

- రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వరంగల్ బ్యూరో, జనవరి 20 (జనం సాక్షి) : కాళోజి కళాక్షేత్రం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజి కళాక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు శనివారం సాయంత్రం పరిశీలించారు. కళా క్షేత్రంలో నిర్మిస్తున్న ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం ను మంత్రులు పరిశీలించారు. నిర్మాణ పనులను గురించి కుడా, ఇతర అధికారులు మంత్రులకు వివరించారు. కాలేజీ కళాక్షత్రానికి సంబంధించిన మ్యాపును మంత్రులు పరిశీలించారు.కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రుల వెంట ప్రభుత్వ విప్‌రామ్ చంద్రనాయక్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా

పట్నాయక్, వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, కుడా అధికారులు అజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంతకు ముందు ఉదయం

హనుమకొండ జిల్లా పరిధిలోని రాంపూర్ శివారులో ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సర్కిల్ వద్ద హైదరాబాద్ భూపాలపట్నం జాతీయ రహదారి లో వరంగల్ కు వచ్చే రోడ్డు మార్గం రూట్ సరిగా లేదనే ప్రజల అభిప్రాయం మేరకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ అధికారులతో కలిసి శనివారం ఉదయం పరిశీలించారు. వరంగల్ రోడ్డు మార్గం తెలియక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారనే ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తుండడంతో మంత్రులు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలోని జాతీయ రహదారి ప్రాంతాన్ని పరిశీలించారు. వాటికి సంబంధించిన మ్యాపును పరిశీలించారు. వరంగల్ కు వచ్చే రోడ్డు మార్గం సరిగ్గా లేకపోవడంతో లోపాలను సవరించేందుకు సమగ్ర వివరాలతో నివేదికను సిద్ధం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేషనల్ హైవే అథారిటీ అధికారులకు, కుడా అధికారులను ఆదేశించారు. సరైన విధంగా ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాన్ని అధికారులు చూడాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర రావు , నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వరంగల్ విభాగం ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి, కుడా పిఓ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగస్తులతో పరిహాసమా!

- గతంలో సొసైటీ అక్రమాలను కప్పిపుచ్చుకోవడం కోసమేనా?
- అవినీతికి పాల్పడినట్లు గతంలో అధికారులు ఇచ్చిన రిపోర్టులు పదిలం
- వీధిన పడ్డ ఉద్యోగులు
- మహిళ ఉద్యోగినులకు అవమానాలు
- అధికారం కోసం తహ-తహ
- అందరూ ఆ తాను ముక్కలే
- ఇప్పుడు ఒకరిపై మరొకరు తిరుగుబాటు

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనం సాక్షి): ఖమ్మంలో ఉద్యోగస్తుల తీరు చూసి సామాన్య జనం ముక్కున వేలేసుకుంటున్నారు. ఉద్యోగస్తులా... వీధి రౌడీలా... అన్న చందాన రోడ్డెక్కి , కర్రలతో దాడులకు తెగబడ్డారు. చెప్పే వారు లేక చెయ్యి దాటి వ్యవహరిస్తున్నారు. వచ్చింది తమ రాజ్యం అంటే తమ రాజ్యమని భుజాలు తడుముకుంటున్నారు. ప్రతి సంధర్భంలో ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ప్రభుత్వాలతో స్నేహపూర్వకంగానే వ్యవహరిస్తాయి. ప్రభుత్వం ద్వారా వచ్చే ఫలాలను రాబట్టుకుంటారు. ప్రభుత్వానికి తలలో నాలుకల వ్యవహరిస్తారు. ఖమ్మం టిఎన్జీఓ నాయకుల పై వరుసగా భౌతిక , మానసిక దాడి జరుగుతుంది. ప్రెస్ మీట్ లు నిర్వహించి యూనియన్ ని బ్రోతల్ హౌస్ గా మార్చారని ఆరోపించడం పట్ల మహిళ ఉద్యోగస్తుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతుంది. సహేతుకమైన పదజాలం వాడాల్సిన నాయకులు , సద్విమర్షలకు పోకుండా , దుర్భాషలాడటం పట్ల వారికున్న అధికార కాంక్ష , వ్యామోహం స్పష్టమవుతున్నాయి.

రెండేళ్ల మౌనం తర్వాత..

గత 2 సంవత్సరాలుగా మౌనంగా ఉన్న కొందరు టిఎన్జీఓ సంఘం పై ఎదురుదాడి మొదలు పెట్టారు. కోర్ట్ లు, చట్టాలు ఉండగా వాటిని చేతుల్లోకి తీసుకునే సాహసం చేస్తున్నారు. పాత కమిటీ అధ్యక్షుడు రాజీనామా చేసిన తర్వాత కొత్త కమిటీ నియామకం జరిగింది. ఇప్పుడు టీఎన్జీవో సంఘం పై విమర్శలు చేసే వారు గత రాష్ట్ర కార్యవర్గసభ్యులు గా ఉన్నారు. అలాగే ఖమ్మం జిల్లా , అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించి కొత్త అడహక్ కమిటీని నియమించే పూర్తి అధికారం కేంద్ర సంఘ నిర్ణయానికి వదిలేస్తూ తీర్మానం చేసారు. ఏదైతే టిఎన్జీఓ కార్యవర్గం నియాయమించ బడిందో ఆ సభకు ఇప్పుడు ప్రెస్ మీట్ నిర్వహించిన వారే అధ్యక్షత వహించారు. గత అధ్యక్షుడు రాజీనామా చేసిన తర్వాతనే కొత్త కమిటీ ఏర్పాటు జరిగింది. రాష్ట్ర నాయకత్వ నియమించిన అడహక్ కమిటీలో టీఎన్జీవో నాయకుడితో పాటు పాత కార్యవర్గ జిల్లా కార్యదర్శి గా ఉన్నటువంటి గంగవరపు బాలకృష్ణ, జిల్లా మాజీ అసోసియేషన్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మరో జిల్లా కార్యవర్గ సభ్యులు అయిన వళ్ళోజి శ్రీనివాస్ ఆదే అడహాక్ కమిటీ లో సభ్యులుగా ఉన్నారు. అడహాక్ కమిటీ నియమించిన తరువాత జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర నాయకత్వం ఇచ్చినటువంటి రసీదు బుక్కులతో 2400 మంది ప్రభుత్వ ఉద్యోగులను సభ్యత్వం చేర్పించి అట్టి పైకం మొత్తం కేంద్ర సంఘానికి చెల్లించి రిసిప్ట్ తీసుకున్నారు. ఆ సభ్యత్వానికి సంబంధించిన 100 రూపాయల తప్ప గడిచిన 2 సంవత్సరాలలో ఏ ఒక్క ప్రాథమిక సభ్యుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా సంఘ కార్యక్రమలు నిర్వహించిన సంగతి జిల్లా లోని ప్రతి ఒక్క ప్రాథమిక సభ్యులకు తెలిసిందేనని ఖమ్మం టీఎన్జీవో సవాల్ చేస్తుంది. జిల్లా లో ఉన్న 8 తాలూకా యూనిట్ లో సగానికి పైగా గత యూనియన్ నాయకులు నియమించిన అధ్యక్ష కార్యదర్శులే ఇప్పటికీ కొనసాగుతున్నారు అలాగే (32) ఫోరంల లో కూడా ఏ ఒక్క కార్యవర్గాన్ని కూడా మార్పు చేయడం జరగలేదు. అలాగే 8 తాలూకా యూనిట్ ల అధ్యక్ష కార్యదర్శులు ,32 ఫోరమ్ ల అధ్యక్ష కార్యదర్శులు గత ప్రభుత్వ హయంలో నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు లేకుండా కొనసాగుతూనే ఉన్నారు. గతంలో హౌసింగ్ సొసైటీ భూమి లేకపోయినా పక్కనే ఉన్నటువంటి అసైన్మెంట్ , సీలింగ్, ఎన్ఎస్పి , గ్రీన్ బెల్ట్ భూములను ఆక్రమించి ప్రభుత్వం సొసైటీ కి ఎకరానికి 40 వేల కు ఇస్తే సుమారు 300నుంచి 500 మంది ప్రాథమిక సభ్యుల నుంచి 175గజలా ప్లాట్ల కి 3 లక్షలు వసూలు చేసి ఇంకా వారిని ప్లాట్ ల పేరుతో మోసగిస్తున్నారనే ఆరోపణలు ఉద్యోగస్తుల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. ఆ ఆరోపణలన్నీ గత యూనియన్ ఆధ్వర్యంలో నడిచిన సొసైటీలో అనేది అధికారులు నిగ్గు తేల్చారు. అన్ని ప్రభుత్వ సంస్థల విచారణలో అక్రమాలు జరిగిన అంశం వాస్తవమే అని నిరూపణ అయ్యింది. కోట్ల రూపాయల రికవరీ తప్పించుకోవడానికి మళ్లీ యూనియన్ పగ్గాల కోసం పాట్లు పడుతున్నారనే విమర్శ ఉంది. కొత్త హౌసింగ్ సొసైటీ ఇప్పటి వరకు సొసైటీ లో సభ్యత్వం లేనివారు మాత్రమే సభ్యులుగా చేర్పించారు. కోపరేటివ్ శాఖ కి కట్టివలసిన 330 రూపాయలు కంటే ఒక్క రూపాయి కూడా తీసుకున్నట్లు ఆరోపణ కూడా లేదు. సుమరు 1500 మంది సభ్యత్వం చేరిన వారిలో ఏ ఒక్కరు ఆరోపించడం లేదు. సదరు సొసైటీ లో టీఎన్జీవో సంఘ బాధ్యులకు ఏ ఒక్కరికి సభ్యత్వం, ప్రమేయము లేదు. కొత్తగా వేసిన కమిటీలో పాత సొసైటీ కి సంబంధం లేని వ్యక్తులకు ఇప్పటివరకు ఏ సొసైటీ లో సభ్యత్వం లేని వారికీ మాత్రమే అడ్ హాక్ కమిటీ వేసి నియామకం జరిపారు. ఒకవేళ అభ్యంతరం ఉంటే ఎంక్వయిరీ వేసి వాస్తవాలు బయటకు తీసే హక్కును ఎందుకు వినియోగించుకోలేక పోతున్నారనేది ప్రశ్నగా మారింది. 15 యేళ్ల క్రితం సొసైటీ పేరుతో చేసిన దందాలను ప్రశ్నించినందుకే యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు గా ఉన్న టీఎన్జీవో నాయకుడిని టీజీఓ నాయకుడు కుట్ర పూరితంగానే బయటకు పంపాడనే ఆరోపణ ఉంది.

20, అక్టోబర్ 2016 న టీ ఎన్ జీ ఓ ఫంక్షన్ హాల్ ఖమ్మం లో జరిగిన సర్వ సభ్య సమావేశంలో అప్పటి టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు కారం రవీందర్ రెడ్డి ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాజేందర్ అప్పటి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కురపాటి రంగరాజు ఆహ్వానం మేరకు టీఎన్జీవో యూనియన్ లో తిరిగి చేరి టీ ఎన్ జీ ఓ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ జిల్లా యూనిట్ కి 3 సంవత్సరాలు జిల్లా కార్యదర్శి గా పని చేసి అనుభవం నేడు ఉన్న టిఎన్జీఓ నాయకుడికి ఉంది. హైదరాబాద్ హౌసింగ్ సొసైటీ లో ఇప్పుడు కొత్త వారి వెనక ఉండి నడిపిస్తున్న నాయకుడి పై అనేక ప్లాట్లు కబ్జా చేసాడనే ఆరోపణలున్నాయి. ఎన్నికలకు నెల ముందు వరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ అండదండలతో జిల్లా అధికారి పోస్ట్ నిర్వహించారు. దళిత బంధు స్కీంలో ట్రాక్టర్ లు, కార్లు, గొర్రెలు, బర్రెల కేటాయింపు లో 10శాతం కమిషన్ షోరూం ల నుంచి, దళారుల నుంచి తీసుకోవడంతో కోట్ల రూపాయల అవినీతి జరిగిందనే బహిరంగ ఆరోపణలున్నాయి. భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీలో గత ప్రభుత్వ అనుమతి తో కేంద్ర సంఘ కార్యవర్గ తీర్మానం ప్రకారం 33 జిల్లాల లోని కొంత మంది జిల్లా భాద్యులకు సభ్యత్వం ఇవ్వటం జరిగింది. అక్కడ ఎవరు లక్షలు వసూలు చేసిన ఆరోపణలు లేవు. సంఘానికి సంబంధం లేకుండా రాష్ట్ర కమిటీ ఆదేశాల పేరుతో సంఘంలో కనీసం ప్రాథమిక సభ్యత్వం లేనివారు కూడా కార్యాలయలు తిరుగుతూ ప్రెస్ మీట్ లు నిర్వహిస్తూ టిఎన్జీఓ జిల్లా నాయకుల పేరు ను రాష్ట్ర కమిటీ పేరును బద్నాం చేస్తున్నారనే విమర్శ ఉంది. జిల్లాలో ఎవరు కొనసాగాలి అనే దాని గురించి ఉద్యోగ సంఘాల కేంద్ర నాయకత్వం నిర్ణయించటం జరుగుతుంది .. నిజమైన అవినీతి పరులు ఎవరు? నిజమైన సంఘ నాయకులు ఎవరు? అనేది తెలుసుకొని జిల్లాలోని ముగ్గురు మంత్రులు జిల్లా పరువు , మర్యాదలను కాపాడాలని జిల్లా ప్రజానీకం కోరుతుంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105